# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 20 నవంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 57 | వెల: రూ.6 | పేజీలు: 12+24

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## పెరుగుతున్న చలితీవ్రత

### ఏజెన్సీలో మరింత పడిపోతున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్, నవంబర్ 19 (నినాదం):** రాష్ట్రంలో చలిగాలుల తీవ్ర పెరుగుతోంది. దీనికితోడు రాత్రపూట చలి పెరిగింది. ఏజెన్సీ జిల్లాల్లో చలి పంజావిసురుతోంది. కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణశాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్‌లో ఎల్లో అలర్ట్ ..మిగతా 2లో

# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

## ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు



### ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి..

### సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ

**పుట్టపర్తి, నవంబర్ 19 (నినాదం):** సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి ..మిగతా 2లో



## వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం

### గాడిన పెట్టి ముందుకెళ్తున్నాం

### సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లతో సాగుతున్నాం

### రైతులు సేంద్రియ వ్యవసాయంతో సాగాలి

### పంటలను విదేశాలకు ఎగుమతి చేసే దశ రావాలి

### అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**కడప,నవంబర్ 19 (నినాదం):** వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు పునరుద్ఘాటించారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుతున్నామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ముందుకు తీసుకుని వెళుతున్నామని అన్నారు. కడప జిల్లాలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. తాను కూడా రైతు బిడ్డనే అని చెప్పిన చంద్రబాబు, తనకు రైతుల సమస్యలు బాగా తెలుసని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. కడపజిల్లా పెండ్లిమర్రిలో ఈ సాయంత్రం నిర్వహించిన ..మిగతా 2లో



### ఐ బొమ్మ రవికి

## పోలీస్ కస్టడీ

### ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి

**హైదరాబాద్,నవంబర్ 19 (నినాదం):** పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు ..మిగతా 2లో

## మారేడుమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

### ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతం

### టెక్ శంకర్, నంబాల తదితరులు ఉన్నట్లు సమాచారం




**విశాఖపట్టణం, నవంబర్ 19 (నినాదం):** మారేడిమిల్లిలో బుధవారం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. వీరంతా హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న వారేనని పోలీసులు అనుమానిస్తున్నారు. సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు, ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ ఇన్చార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు ప్రొటెక్షన్ టీం కమాండర్, డివిజనల్ కమిటీ సభ్యురాలు ..మిగతా 2లో



## పీఎం కిసాన్ నిధులు విడుదల

**చెన్నై, నవంబర్ 19 (నినాదం):** రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం కింద 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైంది. పీఎం ..మిగతా 2లో

## ప్రశ్నిస్తేనే అరెస్ట్ చేస్తారా?


### రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన లేదు

### విశాఖ స్టీల్‌పై చంద్రబాబుకు అసహనం ఎందుకో

### మీడియా సమావేశంలో మండిపడ్డ వైకాపా నేత బొత్స



**విజయనగరం, నవంబర్ 19 (నినాదం):** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని మండలి ప్రతిపక్ష నేత, వైసీపీ నాయకులు బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ..అన్నారు.. స్టీల్ ప్లాంట్‌పై మీ వైఖరేంటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. అంత అసహనం దేనికి అన్నారు. ఇంతకీ, రాష్ట్రంలో ప్రభుత్వం రాజ్యాంగ బద్దంగా పని చేస్తుందా అనే అనుమానం వస్తుంది.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా పాలన సాగిస్తున్నారు.. ఈ ప్రభుత్వ పాలనలో చట్టానికి గౌరవం లేదు.. వెంకటరెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి రోజంతా తిప్పి కోర్టులో పెట్టారు.. జడ్జి చీవాట్లు ..మిగతా 2లో



### నేడు బీహార్ సీఎంగా

## మరోమారు నితీశ్ ప్రమాణం

### పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్

### ఎన్‌డిఎ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..గవర్నర్‌కు రాజీనామా

### నేటి ప్రమాణోత్సవానికి మోడీ, అమిత్ షా తదితరుల హాజరు

2

### సింగరేణి భవన్ వద్ద

## కవిత ఆందోళన

### అదుపులోకి తీసుకున్న పోలీసులు



**హైదరాబాద్,నవంబర్ 19 (నినాదం):** నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు ..మిగతా 2లో

## పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

### ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం

### ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సీఎం రేవంత్

### జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ



**హైదరాబాద్, నవంబర్ 19 (నినాదం):** పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో ..మిగతా 2లో



# వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం

మొదటి పేజీ తరువాయి...

రచ్చబండలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలు వెల్లడించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అమలు చేశామని చంద్రబాబు అన్నారు. సూపర్‌సిక్స్ సాధ్యమేనా అని ప్రశ్నించారు.. సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం అన్నారు. రెండో విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశాం అన్నారు. రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు చొప్పున జమ చేశామని అన్నారు. 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను.. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు.కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు.మహానాడు ద్వారా కడప గడ్డపై టీడీపీ సత్తా ఏంటో నిరూపించాం. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని అన్నారు. అయితే రైతులు ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టి లాభాలు పెంచుకోవాలని సూచించారు. మనం పండించిన పంటలను ఇతర దేశాలకు ఎగుమతి చేయాలి,ఇతర దేశాలకు ఎగుమతి చేస్తేనే రైతులకు ఆదాయం వస్తుంది,పాత పద్ధతిలోనే వ్యవసాయం చేస్తామంటే.. రైతులకు ఇబ్బందులు వస్తాయన్నారు. రైతుల అభివృద్ధి కోసం పంచ సూత్రాలు తీసుకొచ్చాం..పంచ సూత్రాలను రైతులు అమలు చేస్తే.. సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రంలో ఎప్పుడూ లేని అభివృద్ధి చేస్తున్నాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం జనసేన, బీజేపీతో కలిసి పనిచేస్తున్నాం అని అన్నారు. నేను రైతుబిడ్డనే.. మా నాన్నకు వ్యవసాయంలో సహాయం చేసేవాడిని. ఎన్ని ఇబ్బందులొచ్చినా.. నదుల అనుసంధానం పూర్తి చేస్తా..నదుల అనుసంధానం ధ్యానం పూర్తి చేసి.. అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇస్తాం,రైతులకు రూ.10 వేల కోట్ల విలువైన విద్యుత్‌ను ఉచితంగా ఇస్తున్నాం. రాయలసీమలో పుట్టాను.. రాయలసీమ ప్రజల కష్టాలు తెలుసు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు విస్మరిస్తే రాయలసీమ ఎడారి అవుతుందన్నారు, రాయలసీమ ప్రజల్లో ఆశలు చిగురింపచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

# ప్రశ్నిస్తేనే అరెస్ట్ చేస్తారా?

మొదటి పేజీ తరువాయి...

పెట్టి బెయిల్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, సీఐ సతీష్ కుమార్ పై తీవ్ర ఒత్తిడి తెచ్చారు అందుకే ఆత్మ హత్య చేసుకున్నాడు అని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇది ప్రభుత్వ హత్యే అని నేను అంటున్నాను, వచ్చి నన్ను అరెస్టు చెయ్యండి అని సవాల్ విసిరారు. అధికారం ఉంటే మీ ఇష్టం వచ్చినట్టు చేస్తారా.. అన్ని రోజులు ఒకలానే ఉండవు అని చెప్పుకొచ్చారు. మా అభిప్రాయాలని నిర్మోహమాటంగా చెప్తాం, చెప్తూనే ఉంటాం.. ఇక, స్టీల్ పాంట్‌పై చంద్రబాబు వ్యాఖ్యలు బాధ్యతగా లేవు.. అంత అసహనం ఎందుకు..? అని ప్రశ్నించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శాసన మండలిలో తీర్మానం చెయ్యమంటే ప్రభుత్వం ఎందుకు ముందుకు రాలేదు..? అని అడిగారు. మా హయాంలో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం, మీరెందుకు అలా చెయ్యడం లేదన్నారు. అయితే, విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయి, అందుకే అడుగుతున్నాం, ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అడిగారు. మీరు చేసేది రాజ్యాంగ బద్ధమైన పాలన అనుకుంటున్నారా?.. తాలిబన్ల పాలన అనుకుంటున్నారా..?.. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే బాధేస్తుంది.. తప్పు చేస్తే శిక్షించండి.. అక్రమ కేసులు పెట్టి వేధించడం సరికాదు అని ఆయన పేర్కొన్నారు.

# నేడు బీహార్ సీఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

**పాట్నా,నవంబర్ 19 (నినాదం):** బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్‌ఎల్‌ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెసిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి సహా ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు. దీంతో నితీశ్ 10వ సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానంతరం నితీశ్ సారథ్యంలోని పలువురు నేతలు గవర్నర్‌ను కలుసుకున్నారు. మరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. దీంతో బిహార్‌లో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. తదుపరి ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ ఖరారయ్యారు. ఈ మేరకు ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు.. తమ కూటమి నేతగా నీతీశ్‌ను ఎన్నుకున్నారు. జేడీయూ సుప్రీం నితీశ్ కుమార్ ఎన్డీయే (ఔఆం) నేతగా బుధవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన బిహర్ ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమమైంది.కొత్త మంత్రివర్గంలో బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా తిరిగి ఉప ముఖ్యమంత్రులుగా కొనసాగనున్నారు. ఈ మేరకు బీజేపీ ఎల్పీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే 243 స్థానాల్లో 202 స్థానాలు గెలుచుకుని అఖండ విజయం సొంతం చేసుకుంది. ఎన్డీయే ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 89 సీట్లు గెలుచుకుని బిహార్‌లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో 85 సీట్లతో ఆర్జేడీ నిలిచింది. ఎన్డీయే కూటమిలోని ఎల్‌జేపీఆర్‌వీ 19 సీట్లు, హెచ్ఏఎం 5, ఆర్‌ఎల్‌ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి.

# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

మొదటి పేజీ తరువాయి...



జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుదైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.

# సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

**భూమిపై మనం చూసిన దేవుడు ఆయనే**

**శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు**



**పుట్టపర్తి, నవంబర్ 19 (నినాదం):** విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన.. మనం చూసిన దైవస్వరూపం సత్యసాయిబాబా అని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు మాట్లాడారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, పలువురుమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. ప్రపంచమంతా ప్రేమను పంచారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. ట్రస్ట్‌కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. సత్యసాయి సిద్ధాంతాన్ని అందరూ అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన సేవా సిద్ధాంతాలను విశేషంగా అభినందించారు. ప్రపంచం చూసిన ప్రత్యక్ష దైవం, ప్రేమ, సేవలకు ప్రతిరూపం శ్రీ సత్యసాయి బాబా. సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి బాబా వ్యక్తిత్వంలో ఒక అసాధారణ ఆకర్షణ ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. నాస్తికులని కూడా ఆధ్యాత్మికత వైపు మళ్లించే శక్తి ఆయనలో ఉందని అన్నారు చంద్రబాబు.. 'మానవ సేవే మాధవ సేవ' అనే బాబా సిద్ధాంతమే ప్రపంచానికి నిజమైన సందేశమని సీఎం అన్నారు. సత్యసాయి బాబా ఒకటో తరగతి నుండి పీహెచ్‌డీ వరకు పూర్తిగా ఉచితంగా విద్య అందించి లక్షల్లో విద్యార్థుల భవిష్యత్తును మలిచారని చంద్రబాబు గుర్తుచేశారు. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, ఆస్పత్రులు, నీటి ప్రాజెక్టులు, సేవా సంస్థలు ద్వారా వేలాది మందికి ప్రాణాధారం అయ్యారని తెలిపారు. భక్తులపై అపారమైన ప్రేమ చూపిన సత్యసాయి బాబా, వారిని ఎల్లప్పుడూ 'బంగారూ' అని పిలిచేవారని సీఎం గుర్తుచేశారు. అది ఆయన హృదయపూర్వక ప్రేమకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. 'సత్యసాయి సిద్ధాంతం అందరూ అర్థం చేసుకోవాలి' సూచించారు.. ప్రపంచమంతా ప్రేమను పంచారు.. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెబుతారని తెలిపారు..

# శతజయంతికి ఆహ్వానం అదృష్టం

**బాబా సేవలు చిరస్మరణీయం: ఐశ్వర్యా రాయ్**

**పుట్టపర్తి, నవంబర్ 19 (నినాదం):** సత్యసాయి శతజయంతికి తనను ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నానని నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ పేర్కొన్నారు.. సత్యసాయి బోధనలు ప్రపంచానికి మార్గదర్శనం చేశాయన్నారు.. సత్యసాయి ట్రస్ట్ ఎన్నో విద్యా సంస్థలు పెట్టి పేదలకు ఉచిత విద్య అందిస్తోందని కొనియాడారు. తాజాగా సత్యసాయి శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో ఐశ్వర్యరాయ్ ప్రసంగించారు. ప్రజలకు సత్యసాయి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సత్యసాయి జన్మించి వందేళ్లు గడిచింది. ఆయన భౌతికంగా మనతో లేకపోయినా.. లక్షలాది మంది గుండెల్లో ఎప్పుడూ కొలువై ఉంటారు. బాబా నేర్పిన పాఠాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. సత్యసాయి బాబా ఆచరించిన విధానాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయన్నారు. ఆయన ఎప్పుడూ ఒక మాట చెప్పేవారు. 'నిజమైన నాయకత్వం అంటే భగవంతుడికి, ప్రజలకు సేవ చేయడం' అని వివరించేవారని గుర్తు చేసుకున్నారు. సత్యసాయి ఛారిటీ చేస్తున్న సేవలను కొనియాడుతూ.. ఈ ఛారిటీ ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందుతోందని తెలిపారు. సత్యసాయి ట్రస్ట్ ద్వారా నెలకొన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు.

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

మొదటి పేజీ తరువాయి...

పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ పక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.

# పెరుగుతున్న చలితీవ్రత

మొదటి పేజీ తరువాయి...

జారీ చేసినట్టు పేర్కొన్నది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాలతోపాటు మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-యూలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరించారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉన్నదని ప్రకటించింది. దీని ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 24 నుంచి 27వరకు తెలంగాణ, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. చలికి వర్షాలు తోడైతే ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలుంటాయని.. చిన్నారులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

# ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

మొదటి పేజీ తరువాయి...

రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు. పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐబొమ్మ కీలక సూత్రధారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం కూకట్‌పల్లిలో అరెస్టు చేశారు. ఓటీటీ వేదికల్లోని కంటెంట్ సహా కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించాడు. గత ఏడేళ్లుగా ఐ బొమ్మ, బప్పం, ఐవిన్, ఐరాధ టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు నిర్వహించాడు.

# మారేడుమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి...

జ్యోతి కూడా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు పార్టీ కమ్యూనికేషన్ టీం ఛీఫ్, సౌత్ జోనల్ కమిటీ మెంబర్ సురేష్ అలియాస్ రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జాగరగొండ ఏరియా మిలిషియా కమాండర్ లోకేష్ అలియాస్ గణెలిష్ కూడా హతమయ్యారు. వీరితో పాటు జాగరగొండ డిప్యూటీ కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడు శ్రీను అలియాస్ వాసు.. జాగరగొండ డివిజినల్ కమిటీ, ఏరియా కమిటీ సభ్యురాలు అనిత, ఇదే కమిటీలో సభ్యురాలు షమ్మి ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మొత్తం ఏడుగురు మావోయిస్టులు మరణించినట్టు అధికారులు ధృవీకరించారు. వీరి తలలపై లక్షల రివార్డు ఉందని స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో చెబుతోంది. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలోని ఐదు జిల్లాల్లో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలో ఐదు జిల్లాలో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. అంతేకాకుండా ఈరోజు కూడా ఏజెన్సీలో నక్సల్స్, పోలీసులకు మధ్య కాల్పులు జరిగినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో ఏజెన్సీలో కాల్పులు జరిగాయని.. ఏడుగురు నక్సలైట్స్ చనిపోయారని తెలిపారు. వీరిలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారన్నారు. వారిని పూర్తిగా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మారేడుమిల్లిలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈఎన్‌కౌంటర్ జరిగినట్లు వెల్లడించారు. చనిపోయిన వారిలో జ్యోగారావు అలియాస్ టేక్ శంకర్ ఒక్కరినే గుర్తించామని తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన జ్యోగారావు పదేళ్లుగా మావోగా ఉన్నారని.. ఇతర సమాచారాన్ని త్వరలోనే వెల్లడిస్తామని ఏడీజీ తెలిపారు. డీజీ ఇంకా మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీకి రావాలని మావోయిస్టులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిఘా వర్గాలు వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. నవంబరు 17న కీలకమైన ఆపరేషన్ చేపట్టామని.. నిన్న మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మరో ఐదుగురు ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లు చెప్పారు. వాళ్ల నుంచి సేకరించిన సమాచారంతో ఎక్కడెక్కడ మావోయిస్టులు ఉన్నారని దృష్టి పెట్టామని అడిషనల్ డీజీ వెల్లడించారు. ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి యాభై మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎవరికీ ప్రమాదం జరగకుండా ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇంతమంది కీలక వ్యక్తులను పట్టుకోవడం ఇదే ప్రథమమన్నారు. కేంద్ర, రాష్ట్ర, ఏరియా, కమిటీ సభ్యులు, ప్లాటూన్ టీంలను పట్టుకున్నట్లు తెలిపారు. వారిని నుంచి వెపన్స్ 45, 272 రౌండ్స్, రెండు మ్యాగజైన్, 750 గ్రాముల వైర్, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. తమ ఫీల్డ్ సిబ్బంది ప్రణాళిక ప్రకారం ఆపరేషన్ పూర్తి చేశారన్నారని.. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఇంటిలిజెన్స్ విభాగం ఈ విషయంలో బాగా పని చేసిందని కొనియాడారు. ముందే సమాచారం వచ్చినప్పటికీ వారిపై నిఘా పెట్టామని.. వారి ఆలోచనలు, కార్యకలాపాలను గమనించినట్లు వివరించారు. అన్నీ సెట్ చేసుకున్నాక ఒకేసారి వారందరినీ పట్టుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది ఇటీవల సరెండర్ అయ్యారని.. వాళ్ల ద్వారా సమాచారం వెళితే ఇబ్బందులు ఉంటాయని మావోలు భావించారన్నారు. అందుకే కొన్ని రోజులు షెల్టర్ తీసుకునేందుకు ఏపీలో పలు ప్రాంతాలను ఎంచుకున్నారనట్లు చెప్పుకొచ్చారు.



# సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

మొదటి పేజీ తరువాయి...

చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. పోలీసుల కళ్లుగప్పి ఆమె ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకుని ముట్టడికి ప్రయత్నించారు.

# పిఎం కిసాన్ నిధులు విడుదల

మొదటి పేజీ తరువాయి...

కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

**PUBLIC NOTICE**

The general public hereby informed that to **BANDI VIKRAM GOUD S/O. BANDI SRIRAMULU GOUD** Aged about 25 years, Occu: Business, R/o. H.No. 8-12, Babaguda Village, Shamirpet Mandal, Medchal - Malkajgiri District., has approached the Shriram Financ Ltd., Kukatpally Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **BANDI VIKRAM GOUD S/O. BANDI SRIRAMULU GOUD,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Part and Parcel of the Plot No. 10, admeasuring 241.6 Sq.Yds., in Sy. No. 712, (as per the Pass Book Sy. No.712/V), Situated at Dabeerpur Village, Medichal Mandal, Medichal- Malkajgiri District., and bounded by: **BOUNDARIES FOR PLOT NO.10 : NORTH :** Plot No.9, **SOUTH,**PlotNo11,**EAST**:20' Wide Road, **WEST**: Plot No.2.

**R. VENKATESHWAR RAO,** B.A., L.L.B.,
Advocate & Panal Advocate of
SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramalayam Temple,
Kukatpally, Hyderabad - 72.
Cell: 9391093566/8519985749.


## ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక



**కరీంనగర్, నవంబర్ 19(నినాదం) :** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఎనమిదవ తరగతి చదువుతున్న కె. విశిష్ఠ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల చొప్పదండి మండలంలో ఉమ్మడి జిల్లా ఎస్.జి.ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్ చాంపియన్నిప్ పోటీలలో పారమిత పాఠశాలలో ఎనమిదవ తరగతి చదువుతున్న కె. విశిష్ఠ అండర్ 17 బాలికల ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఈ నెల 21 నుండి 23 వరకు నల్గొండ జిల్లాలోని అనుముల మండలంలో పాఠశాలల క్రీడా సమాఖ్య వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 69వ అండర్ 17 బాల బాలికల రాష్ట్ర స్థాయి ఎస్. జి. ఎఫ్ నెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటుంది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి నెట్ బాల్ చాంపియన్సిప్ పోటీలలో పాల్గొనే విద్యార్థి కె. విశిష్ఠ ను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వియు ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్, నెట్ బాల్ పి.ఇ.టి పి. తిరుపతి లు అభినందించారు.

## వ్యాపారాభివృద్ధిపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం



**కరీంనగర్, నవంబర్ 19(నినాదం) :** కరీంనగర్ జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు సామర్థ్యవృద్ధి, డిజిటల్ ఆధునికీకరణ వ్యాపారాభివృద్ధిపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో ప్రధాన శిక్షకులుగా శ్రీనివాస్ భూసారపు, గ్లాన్సా సొల్యూషన్స్ సీఈఓ నరేష్, టెక్నాలజీ నిపుణులు కిరణ్ కుమార్ పాల్గొని ఎఫ్పిఓ రిజిస్ట్రేషన్, ఫార్మ్-ఆన్‌లైన్ వినియోగం, మార్కెట్ లింకేజ్, వ్యాపార అవకాశాల రూపకల్పన పిఏసిఎస్ ప్రాంతీయ వ్యాపార విస్తరణ అవకాశాలపై చాలా విపులంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహకార అధికారి రామానుజార్యులు అధ్యక్షత వహించారు. శిక్షణలో తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్, ఎన్సీడీసీ, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ జయప్రకాశ్, జిల్లా సహకార శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎఫ్పిఓ ల కోసం. డిజిటల్ డాక్యుమెంటేషన్, సభ్యుల వ్యవస్థీకరణ, ఫైనాన్షియల్ మానిటరింగ్, వర్క్‌ఫ్లో ఆటోమేషన్ వంటి అంశాలను ఈ సందర్భంగా నిపుణులు వివరించారు. ముఖ్యంగా సిబిబిఓ అధికారి వెంకటేశ్వర్లు ఎఫ్పిఓ ల నిర్వహణ, నిధుల వినియోగం, ప్రభుత్వ పథకాల అమలు మరియు మార్కెట్ అనుసంధానం వంటి కీలక అంశాలపై మార్గదర్శకాలు అందించారు.కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, జిల్లాలోని పిఏసిఎస్ ను డిజిటల్ రూపాంతరం దిశగా ముందుకు తీసుకెళ్లడం లక్ష్యమని తెలిపారు. కేడీసీసీ బ్యాంకు నేతృత్వంలో, నాబార్డ్, ఎన్సీడీసీ, తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ వంటి సంస్థల మద్దతుతో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత శక్తివంతం చేయడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు


**FORM NO.14 [See Regulation 33(2)]**
**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1)**
**3rd Floor, Triveni Complex Abids, Hyderabad 500001**

**DEMAND NOTICE**

**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

**RC/86/2023** **15-07-2025**

**CANARA BANK**
**Versus**
**M/S SEETHARAM DAIRY FARM M**

To
**(CD 1) M/s Seetharam Dairy Farm M M Jumlal Mlalya** (Borrower) Proprietor M Jumlal M Lalya Hno 3-7/AA, Bank Colony, Gopalpuram, Hanamkonda Warangal, District-506170 Warangal (Urban), Telangana-
**(CD 2) M Jumlal S/o M Lalya Prop M/s Seetharam Dairy Farm** H.no 3-7/ AA Bank Colony, Gopalpuram Hanamkonda, Warangal 506170
**(CD 3) B Ravinder** S/o Seetaram Aged 39 Years. Occ Business Hno 35-2-110, Bank Colony Gopalpuram, Hanamkonda, Warangal 506170
**(CD 4) B Saraiah S/o Anthaiya** (Guarantor) Aged 34 Years Occ Govt Employee Hno 4-2-185 Kothur, Hanamkonda, Warangal 506170

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1) in **OA/300/2021** an amount of **Rs 2782175.65 (Rupees Twenty Seven Lakhs Eighty Two Thousands One Hundred Seventy Five And Paise Sixty Five Only)** along with pendentellite and future interest @10.25% Simple Interest Yearly w.e.f. **23/11/2021** till realization and costs of **Rs 60000 (Rupees Sixty Thousands Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **09-12-2025** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date **15-07-2025**

**Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT1)**


# శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం

**మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. ప్రభుత్వ చీఫ్ విప్, పట్నం మహేందర్ రెడ్డి**
**స్వామి నారాయన్ గురుకుల పాఠశాలలో ఒలంపిక్స్ ఆట పోటీలు ప్రారంభం**





**చేవెళ్ళ, నవంబర్ 19( నినాదం):** సంస్కృతి సాంప్రదాయాలతో నైతిక విలువలతో కూడిన విద్యను స్వామి నారాయన్ గురుకుల ఇంటర్నేషనల్ పాఠశాల సేవలందిస్తుందని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ళ నియోజకవర్గం,మొయినాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల శ్రీ స్వామి నారాయన్ గురుకుల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో 2025 గురుకుల్ ఒలంపిక్స్ ఆటల పోటీలను, స్వామి నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మహేందర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్య మాజీ మంత్రి వేణుగోపాల చారి లతో కలిసి ప్రారంభించారు. ఈ పద్యంలో వారు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలు విలువలతో కూడిన నైతిక విద్యను అందించడంలో స్వామినారాయణ ఇంటర్నేషనల్ పాఠశాల పాత్ర కీలకమని అన్నారు. ఈ క్రీడా మహోత్సవంలో దాదాపు 153 పాఠశాలలు, 14,162 మందికి పైగా విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ గురుకుల ట్రస్ట్ గత 77 సంవత్సరాలుగా దేశపు వారసత్వం, సంస్కృతి, విలువలను కాపాడుతూ సేవలందిస్తున్న గౌరవనీయ లాభాపేక్షలేని సంస్థ. దేశవ్యాప్తంగా విదేశాల్లో 65ం క్యాంపస లలో, 1,25,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులను విద్య నైతిక విలువలతో తీర్చిదిద్దుతోంది. భారతదేశంలో హైదరాబాద్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, విజయవాడ, విశాఖపట్నం, నాగ్‌పూర్, రాయ్‌పూర్, అహ్మదా బాద్,సూరత్ తో పాటు యూఎస్ఏ యూకే, కెనడా, ఆస్ట్రేలి యాలలో కూడా గురుకుల్ శాఖలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాలుయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కల్వకుర్తి, నవంబర్ 19 (నినాదం) :** పేదింటి ఆడపడుచు లకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబా రక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి మండలం 58, చారగొండ మండలం 8 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపడుచుల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, పేదవారికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల ఆకలిని తీర్చేందుకు అర్హులైన లబ్దిదారులందరికి రేషన్ కార్డులను మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించి నిజమైన వారికి అందే విధంగా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్టీలతో పనిలేదని ఏ పార్టీ వారైనా అర్హులుంటే సంక్షేమ పథకాలు అందజేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గృహ జ్యోతి కింద 200 యూనిట్ ఉచిత కరెంటు కోసం వెయ్యి కోట్లు ప్రతినెల చెల్లించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ లబ్దిదారులకు పక్క గృహాలు నిర్మించేందుకు కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల కోసం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాడం జరిగిందని ప్రతినెల ప్రభుత్వం వాటికి రూ.330 కోట్లు చెల్లించడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పని చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని సూచించారు. అర్హులైన లబ్దిదారులకు పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జనార్ధన్ రెడ్డి, ఎమ్మార్వో ఇబ్రహీం ,మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్, కొండల్, సర్పంచులు దామోదర్ గౌడ్, లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేదీ: 07.02.2025 | డిమాండ్ నోటీసు తేది: 21.10.2025 |
|---|---|---|
| **(1) గుండేటి నరేష్ గౌడ్ తండ్రి జి. బాల స్వామి,** వయస్సు 33 సంవత్సరాలు, వృత్తి: సివిల్ కాంట్రాక్ట్ వర్క్ వ్యాపారం, నివాసం: ఇంటి నెం: 18-209/4/పి/2/ఎ/1, అయ్యప్ప కాలనీ, షాద్ నగర్, మహబూబ్ నగర్ జిల్లా, పిన్: 509301, ఫోన్: 8074813887. **(2) కె. సంధ్య భర్త జి. నరేష్,** వయస్సు 26 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం: 18-209/4/పి/2/ఎ/1, అయ్యప్ప కాలనీ, షాద్ నగర్, మహబూబ్ నగర్ జిల్లా, పిన్: 509301, ఫోన్: 7997591063. **(3) పోల్కంపల్లి యాదయ్య తండ్రి పి. అంజయ్య,** వయస్సు 45 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం: 4-53, సర్పప్పగూడ, కొత్తూర్, నందిగామ (మం॥), మహబూబ్‌నగర్ జిల్లా, పిన్: 509301, ఫోన్: 7893337949. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 22,51,346/- | రుణము మొత్తం రూ. 20,00,000/- |

**KUTPLTF2303290007 - స్థిరాస్తి యొక్క వివరణ:** రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మం॥, షాద్‌నగర్ మున్సిపాలిటీ, న్యూ సూర్యా కాలనీ వద్ద సర్వే నెం. 217లో 116.66 చ॥గ॥లు లేదా 1049.8 చ॥అ॥ల ఏరియా విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 9/డి, ప్రస్తుత ఇంటి నెం. 18-209/4/పి/2/ఎ/1 (అసెస్‌మెంట్ నెం. 1187013827) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 30 రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 9/బి, **తూర్పు:** ప్లాట్ నెం. 9/సి, **పడమర:** ప్లాట్ నెం. 9/ఇ.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

**తేది: 21.10.2025** అధీకృత అధికారి
**ప్రదేశం: నందిగామ (మం॥), మహబూబ్‌నగర్ (జిల్లా)** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేదీ: 07.11.2024 | డిమాండ్ నోటీసు తేది: 21.10.2025 |
|---|---|---|
| **(1) సెంగపల్లి కన్యప్ప తండ్రి బంగారు స్వామి,** వయస్సు 39 సంవత్సరాలు, వృత్తి: మినీ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 1-17, గుట్టల బేగంపేట్, మాదాపూర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్ జిల్లా, పిన్: 500081, ఫోన్: 7075902239. **(2) ఆర్.గౌరి భర్త బంగారు స్వామి,** వయస్సు 62 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 1-17, గుట్టల బేగంపేట్, మాదాపూర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్ జిల్లా, పిన్: 500081, ఫోన్: 9391437453. **(3) ఆర్. రాస తండ్రి బంగారు స్వామి,** వయస్సు 39 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 1-17, గుట్టల బేగంపేట్, మాదాపూర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్ జిల్లా, పిన్: 500081, ఫోన్: 9700162163. **(4) ఎస్. కుమార్ తండ్రి బంగారు స్వామి,** వయస్సు 35 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 1-17, గుట్టల బేగంపేట్, మాదాపూర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్ జిల్లా, పిన్: 500081, ఫోన్: 9032699747. **(5) ఎస్. దినేష్ తండ్రి బంగారు స్వామి,** వయస్సు 33 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 1-17, గుట్టల బేగంపేట్, మాదాపూర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్ జిల్లా, పిన్: 500081, ఫోన్: 8977448409. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 20,47,694/- | రుణము మొత్తం రూ. 35,00,000/- |

**MIYPRTF2103220003 - స్థిరాస్తి యొక్క వివరణ:** రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ మరియు మున్సిపాలిటీ, గుట్టల బేగంపేట్ పాత గ్రా॥ వద్ద 240 చ॥గ॥లలో 133 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 1-17 (పిటిఐఎన్ నెం. 1129919254) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 4 అడుగుల కామన్ లేన్, **దక్షిణం:** రాజు యొక్క ఖాళీ ప్లాటు, **తూర్పు:** 30" వెడల్పు రోడ్డు, **పడమర:** రేణుక యొక్క ఇల్లు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

**తేది: 21.10.2025** అధీకృత అధికారి
**ప్రదేశం: శేరిలింగంపల్లి, హైదరాబాద్** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# వయోవృద్ధుల సంక్షేమంమే ప్రభుత్వ ప్రాధాన్యం : కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్19 (నినాదం):** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కటింగ్ చేసి వేడుకలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో కుటుంబాలు వయోవృద్ధులను నిర్లక్ష్యం చేసే పరిస్థితులు పెరిగిపోతున్నాయని, ఒంటరితనం, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు వంటి అంశాలు వృద్ధులను బాధిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని తెలిపారు. పోషణ భృతి పొందాల్సిన వృద్ధులకు చట్ట ప్రకారం భృతి అందుకునేలా జిల్లా సంక్షేమ శాఖ, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లతో సమన్వయం చేసి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల్లోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నామని, వృద్ధులందరికీ ఆరోగ్య మరియు జీవన భీమా పథకాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక క్యాంపులును నిర్వహిస్తామని తెలిపారు. అలాగే కొత్తగూడెం ప్రభుత్వ దవాఖానలో వృద్ధుల కోసం ప్రత్యేక క్యూ లైన్, జిరియాట్రిక్ వార్డ్‌ను ఏర్పాటు చేయించి మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నామని, స్పెషలిస్ట్ డాక్టర్లతో వెల్‌నెస్ సెషన్లు నిర్వహించేందుకు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. వృద్ధులను ప్రధానంగా లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న సైబర్ మోసాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్‌లను అరికట్టేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్‌కు సంబంధించిన పెండింగ్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ.. వృద్ధుల కోసం ప్రభుత్వం అందిస్తున్న 2016 రూపాయల చేయూత పెన్షన్‌ను క్రమంగా అందజేస్తున్నామని, కొత్త దరఖాస్తుల కోసం ఆన్‌లైన్ వెబ్సైట్ అందుబాటులోకి వచ్చిన వెంటనే ప్రచారం చేసి అర్హులందరికీ దరఖాస్తు చేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. 60 ఏళ్లు నిండిన మహిళలు పదిమంది గ్రూపులుగా ఉన్నట్లయితే వారికి బ్యాంకుల ద్వారా రివాల్యూషన్ ఫండ్స్ అందించే సదుపాయం కల్పించే ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వృద్ధులందరూ తప్పనిసరిగా ఆరోగ్య భీమా పొందేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అనంతరం వృద్ధాశ్రమాల నిర్వాహకులు, వయోవృద్ధుల అసోసియేషన్ సభ్యులు, వృద్ధుల సంక్షేమానికి సేవలందిస్తున్న వ్యక్తులను సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు తమ సమస్యలు, అభ్యర్థనలు జిల్లా కలెక్టర్ గారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు సురేష్, సందీప్, కృష్ణయ్య, శివప్రసాద్, యూసఫ్, శివరామ్, భూషణ్ రావు, వెంకటేశ్వర్లు, సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న, పద్మశ్రీ, వరప్రసాద్, నరేష్, ప్రవీణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# నక్సలైట్లు అడవుల్లో చస్తుంటే అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారు

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**




**జమ్మికుంట, నవంబర్19(నినాదం) :** నక్సలైట్లు అడవుల్లో చస్తుంటే అర్బన్ నక్సల్స్ నక్సలైట్లు మాత్రం ఆస్తులు కూడగట్టుకుని ప్రభుత్వ నామినేటెడ్, కమిషన్ పదవుల్లో కొనసాగుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దళిత, గిరిజన, ఆదివాసీ అమాయకులను రెచ్చగొట్టి నక్సలైట్లుగా మార్చిన అర్బన్ నక్సలైట్లే వారి చావులకు కూడా బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే తమ సిద్ధాంతమని పదేపదే చెప్పుకునే అర్బన్ నక్సలైట్లు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు పదవుల్లో కొనసాగుతున్నారని ప్రశ్నించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యదర్శులు ఆపై స్థాయి నాయకుల సమావేశంలో పాల్గొనేందుకు హుజురాబాద్కు వచ్చిన బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు...

**అదే నిజమైంది:**

అధికారంలో ఉన్నా లేకున్నా మావోయిజానికి బీజేపీ వ్యతిరేకం అని బండి సంజయ్ అన్నారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం అసాధ్యమని ఈ విధానాన్ని ప్రజలు హర్షించబోరని తాము చెబుతూ వచ్చామని ఈ రోజు అదే నిజమైందన్నారు. కానీ మావోయిస్టుల పేరుతో అమాయకులను బలి తీసుకున్నారని అమాయక పిల్లలను రెచ్చగొట్టి వాళ్ల ప్రాణాలను బలిగొనడానికి ప్రధాన కారణం అర్బన్ నక్సల్స్ అని ఆరోపించారు. చనిపోయిన కుటుంబాలకు ఏం జవాబు చెబుతారు పిల్లలు చనిపోతే తల్లిదండ్రుల గుండె ఎంతగా శోకిస్తుం దో, భర్త చనిపోతే భార్య, భార్య చనిపోతే భర్త ఎంత దు:ఖానికి గురవుతారో ఈ అర్బన్ నక్సల్స్ కు తెలియదా? అని ప్రశ్నించారు.

**నా మాటకు ఇప్పటికీ నేను కట్టుబడి ఉన్నా:**

అర్బన్ నక్సలైట్లు, పౌర హక్కుల సంఘం నాయకులను అడుగుతున్నా... వ్యతిరేక పాలకులు ప్రజా కార్యక్రమాలు చేపడితే ఉద్యమాలు చేయాలనే సిద్ధాంతం మీది కదా? మరి అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో, కమిషన్ పోస్టుల్లో ఎట్లా భాగస్వాములు అయ్యారు? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు నెలకు రూ.2500లు ఇస్తామని హామీ ఇచ్చింది. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు అనేక హామీలిచ్చారు. వాటిని అమలు చేశారా? అలాంటప్పుడు మీరు చేస్తున్నదేమిటి? అందుకే అర్బన్ నక్సల్స్ పైరవీలు చేస్తూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆస్తులు కూడగట్టుకుంటున్నారని చెప్పానని ఇప్పటికీ తాను ఈ మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. మోడీ నాయక త్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆర్థిక ప్రగతిలో భారత్ను 4వ స్థానానికి చేర్చిందని బండి సంజయ్ చెప్పారు.

**మావోయిస్టుల్లో చేరండి అంటే ఊరుకుంటామా?:**

అడవులో ఉన్న మావోయిస్టులకు విజ్ఞప్తి చేస్తున్నా.... అర్బన్ నక్సల్స్ మిమ్ముల్ని రెచ్చగొడుతున్నారు. వాళ్లు ఆస్తులు కూడగడుతూ పదవులు అనుభవిస్తున్నారు. వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. అమిత్ షా ఒక్క మాట ఇస్తే తప్పరని, వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని పూర్తిగా అంతం చేస్తామన్నారు. దయచేసి మావోయిస్టులంతా లొంగిపోవాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సహాయం అందిస్తున్నాయని, ప్రజల మధ్యలో సంతోషంగా జీవించవచ్చన్నారు. నక్సలిజాన్ని సమర్థించిన వాళ్లు కూడా నేరస్తులేనని. మావోయిస్టులే తుపాకులు వదిలి జన జీవన స్రవంతిలో కలుస్తుంటే అందుకు భిన్నంగా అర్బన్ నక్సల్స్ తుపాకులు పట్టండి, మావోయిస్టుల్లో చేరండి అంటే ఊరుకుంటామా? అది సమర్థనీయమా? వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు.

## శివమార్కండేయ కోటినవదుర్గ అమ్మవారి ఆలయంలో అంగరంగ వైభవంగా అభిషేకాలు





**కోరుట్ల, నవంబర్19(నినాదం):**కోరుట్ల పట్టణంలోని శివమార్కండేయ కోటినవదుర్గ ఆలయంలో పరమేశ్వరునికి ప్రీతిపాత్రమైన మాసశివరాత్రి సందర్భంగా స్ఫటిక లింగానికి భక్తులచే అభిషేకాలు అర్చకులు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం ఆలయంలో అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం కార్తీకమాస సామూహిక సహస్ర దీపోత్సవం మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, సహాయ కార్యదర్శి గోసికొండ కుమార స్వామి, ఆలయ కార్యవర్గ సభ్యులు అందె రాజేంద్ర ప్రసాద్, ఆడెపు నరేష్ కుమార్, కట్కం రవికుమార్, అందె సురేష్, రుద్ర సురేష్, యువత ఉపాధ్యక్షులు బండి సురేష్, సంఘ నాయకులు గడ్డం మధు, చెన్న విశ్వనాథం, ఎక్కలదేవి గంగాధర్, రుద్ర సుధాకర్ , మాసం శంకర్, గోనె ఉమాపతి, అరిసెల్ల నరేష్ , మచ్చ కవిత, భీమనాతి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అల్లెగణేష్ ఆధ్వర్యంలో భజన చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్కలదేవి ఆనంద్ , వేముల రవి,శ్రీనివాస్ రాజ్ (పులి స్వామి), జమున, శ్రీధర్, గంగాధర్, కైరంకొండ కిషన్, తుమ్మనపల్లి మహేష్ పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు...

**ఆసుపత్రులకు అవసరమైన పరికరాలపై ప్రతిపాదనలు అందించాలి**
**జిల్లా వైద్య అధికారులతో సాధారణ ప్రసవాల పెంపు, ఆసుపత్రుల పనితీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం):** మెరుగైన సేవలతో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు సాధా రణ ప్రసవాల పెంపు, ఆసుపత్రుల పనితీరుపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆసుప త్రుల పనితీరు మెరుగుతోనే ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలుగు తుందన్నారు. తిరుమలాయపాలెం, నేలకొం డపల్లి ఆసుపత్రులలోసాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుం టూ గర్భిణీలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రస వాల సంఖ్య పెంచాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి పరిధిలో పి.హెచ్.సి. వైద్యాధికారులతో వెంటనే సమావేశం నిర్వహిం చాలని, ప్రతి ఏరియాలో ఆ నెల ఎన్ని ప్రసవాలు జరిగే అవకా శం ఉంటుందో వివరాలు మన దగ్గర అందుబాటులో ఉండా లని అన్నారు. ప్రజలు మన ఆసుపత్రి వైద్యం కోసం రావాలంటే మన పట్ల ఉన్న నమ్మకంతోనే మన పని తీరు తెలు స్తుంద న్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కువ ప్రసవాలు జరగాలని, ఆ దిశగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గైనకాలజిస్ట్ ల అవసరం మేరకు అవుట్ సోర్సింగ్ పద్ధతిని ఇంట ర్వ్యూ నిర్వహించి స్టాఫ్ ను నియమించుకో వాలని తెలిపారు. సాధారణ కాన్పులు, ప్రసూతి తర్వాత పుట్టిన పిల్లలకు వచ్చే సమస్యల పరిష్కారం కోసం అవసరమైన ఇతర పరికరాల స్థితిగతులపై నివేదిక సమర్పిం చాలని అన్నారు. ఆసుపత్రి నుంచి చేసిన రిఫరెన్స్ ఫాలో అప్ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల నుండి ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుప త్రులకు రిఫర్ చేయడానికి వీలులేదని అన్నారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పూర్తి చేసి, కావల సిన వైద్యపరికరాలు, మౌళిక సదుపాయాలు ఏర్పర చుకొని ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు,డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పంటను వెంటనే కొనుగోలు చేయాలి
## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మంప్రతినిధి,నవంబర్19 (నినాదం):** ధాన్యం, పత్తి పంటల కొను గోలుపై జిల్లా అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యత పరిశీలన పూర్తయిన వెంటనే పంటను కొను గోలు చేసి, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలకు తావులేకుండా చూడాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు, టార్పా లిన్ షీట్లు సరిపడా నిల్వలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం తేమ శాతం సమానంగా వచ్చిన వెంటనే పంట కొనుగోలు చేసి మిల్లులకు తరలిం చాలన్నారు.రైతుకు న్యాయమైన ధర అందేలా పత్తి కొనుగోలులో కూడా ధాన్యం కొనుగోలు విధానా న్నే అనుసరించాలన్నారు కౌలు రైతుల నుంచి కూడా పత్తి పంటను మద్దతు ధరకు తప్పనిసరిగా కొను గోలు చేయాలని, పత్తిలో తేమ శాతం గ్రామస్థాయిలోనే పరిక్షించే సౌకర్యాలు కల్పించాలని సూచిం చారు.సమీక్ష సమావేశంలో అద నపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లాఅధ్యక్ష వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, డీఎస్ఓ చందన్ కుమార్, డిసిఓ గంగాధర్, సివిల్ సప్లైస్ డీఎం శ్రీలతతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గచ్చుబావి అభివృద్ధికై మాజీ కౌన్సిలర్ రూ.50 వేలు వితరణ



**కల్వకుర్తి, నవంబర్ 19 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని ఎంతో పురాతనమైన గచ్చుబావి శిథిలావస్థలో ఉన్నది. కల్వకుర్తి పట్టణ యువకులు పెద్ద ఎత్తన తరలి వచ్చి గతవారం రోజులుగా నిత్యం కొంత సమయం కేటాయించి గచ్చిబౌవి అభివృద్ధి కోసం శ్రమదానం చేస్తున్నారు. కల్వకుర్తి పట్టణ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజులమధు దంపతులు బుధవారం గచ్చుబావి అభివృద్ధి కోసం రూ.50 వేలు గచ్చుబావి అభివృద్ధి కమిటీకి అందజేశారు.ఈసందర్భంగా గచ్చుబావి అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ అభివృద్ధి పని చాలా వేగవంతంగా జరుగుతుంది పెద్దఎత్తున యువతీ యువకులు ప్రతిరోజు తరలి వస్తున్నారు. గచ్చిబావి, శివాలయం అభివృద్ధిలో కల్వకుర్తి ప్రాంత ప్రజలు పాలుపంచుకోవాలన్నారు.ఈ ప్రాంతంలోనే గచ్చు బావిని గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుకుందామని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో నిత్యం శ్రమదానం చేస్తున్న యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్త్రీ శక్తి దివస్

**ఝాన్సీ రాణి నేటి తరానికి శాశ్వత ప్రేరణ : నగర కార్యదర్శి వంశీ గౌడ్**



**కల్వకుర్తి, నవంబర్ 19 (నినాదం) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో వీర వనిత ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి వేడుకలను పట్టణంలోని న్యూ ఎరా జూనియర్ కళాశాలలోని బాలికల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ హాజరై ఝాన్సీ లక్ష్మి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ధైర్యం, దేశభక్తి,త్యాగం అనేవిలువలను అత్యున్నత స్థాయికి తీసు కెళ్లిన మహానుభావులలో ఝాన్సీ లక్ష్మీబాయి స్థానం అగ్రగా మిగా నిలుస్తుందన్నారు. నేటితరం యువతీ యువకులు ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల న్నారు. ఆమె జీవితం ఏ విధంగా తన దేశం కోసం పోరాడ గలిగిందో చెప్పే మహోన్నతమైన సందేశం అన్నారు. ఝాన్సీ రాణి కేవలం చారిత్రక వ్యక్తి మాత్రమే కాదు ఆమె ఒక ఆత్మవిశ్వాసానికి, నిబద్ధతకు, నిస్వార్థ సేవకు ప్రతీకగా నిలుస్తుందన్నారు.1828 నవంబర్ 19న జన్మించిన మణి కర్ణికా చిన్న వయసులోనే గుర్రపు స్వారీ, విలువిద్య, ఖడ్గ విద్య, కుస్తీ వంటి సైనిక శిక్షణ పొందింది. అప్పుడు మహి ళలు ఇలాంటి శిక్షణలు తక్కువగా తీసుకునే కాలం. కానీ ఆమె ధైర్య స్వభావం బాల్యంలోనే బయటపడింది. సరికొత్త ఆలోచనలు, దృఢసంకల్పం ఆమెను ఇతరుల కంటే ప్రత్యేకు రాలిగా నిలబెట్టాయి.రాజ్యపాలనలో ప్రజల పట్ల మమకా రం, న్యాయాన్ని కాపాడే ధోరణి ఆమెను ఒక ఆదర్శ రాణిగా తీర్చిదిద్దాయి. రాజకుమారుడు మరణించడంతో దత్తపుత్రు డిని వారసుడిగా నిర్ణయించినా, బ్రిటిష్ వారు రాజ్యసం క్రమణ సిద్ధాంతం పేరుతో ఝాన్సీ రాజ్యాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తే ఝాన్సీ బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిందన్నారు. ఆమె బ్రిటిష్ ప్రభుత్వం పై పోరాడడానికి స్త్రీలను ఏకం చేసి ప్రత్యేక సైన్యాన్ని సిద్ధం చేసిందన్నారు. 1857లో మొదలైన భారత తొలి స్వాతంత్ర్య సమరంలో ఝాన్సీ రాణి ప్రధాన పాత్ర పోషించింది. యుద్ధరంగంలో ఆమె శత్రువులతో వీరోచితంగా పోరాడి 1858 జూన్ 18న వీరమరణం పొందారు.ఆధునిక ప్రపంచంలో ఆత్మవిశ్వాసమే విజయా నికి మార్గమన్నారు. స్త్రీ సాధికారతకు ప్రతీక, పురుషాధిక్య సమాజంలో కూడా స్త్రీలు ఏ రంగంలోనైనా ముందుకు రావచ్చని ఆమె నిరూపించింది. నేటి అమ్మాయిలకు ఇది గొప్ప ప్రేరణ. రాణి లక్ష్మీబాయి ఒక వ్యక్తి కాదు, ఒక యుగం. ధైర్యం, నిబద్ధత, దేశభక్తి, న్యాయం ఈ విలువలు ఉన్నంతకాలం ఆమె పేరు చిరస్థాయిగా నిలుస్తుంది. తరం మారినా, కాలం మారినా,ఝాన్సీ రాణి ఇచ్చే ప్రేరణ ఎప్పు టికీ మారదు.ఆమె గాథ ప్రతి భారతీయుల హృదయాలలో జ్వాలలు రగిలించే అజరామరమైన శక్తి. నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకుంటే, దేశం భవిష్యత్తు మరింత మెరుగ్గా మారడం ఖాయం అన్ని అన్నారు ఈ కార్య క్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ యాదవ్ , కళాశాల యాజమాన్యం, కార్యకర్తలు విద్యార్థినీలు పాల్గొన్నారు.


# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**కల్వకుర్తి, నవంబర్ 19 ( నినాదం) :** కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహబుబ్ నగర్ లయన్స్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, ఆమనగల్ వారి సౌజన్యంతో బుధవారం నిర్వహించిన ఉచితకంటి వైద్య శిబిరం విజయవం తమైంది. కంటి శుక్లాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని రాంరెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు వైద్యులు తెలిపారు. ఈసందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు శ్రీధర్ మాట్లా డుతూ లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం అందులో భాగంగా కొన్ని లక్షల మం దికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, కంటి ఆపరేషన్ చేసి పేదవారికి కంటిచూపును అందించామ న్నారు. లయన్స్ క్లబ్ సమాజంలో ఎప్పుడు ముందుండి ప్రజలకు సేవలు అందిస్తుదన్నారు. ముమ్ముందు లయన్స్ క్లబ్ ద్వారా మరెన్నో వైద్య శిబిరాలను నిర్వహించి పేదవారికి వైద్యాన్ని చేరువ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో లయన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల గోపాల్, జిల్లా ఆప్తామిక్ ఆఫీసర్స్ బావండ్ల వెంకటేష్, వీరమల్లా వెంకటస్వామి, లయన్ క్లబ్ సభ్యులు కిషన్, మేకల శ్రీనివాసులు, దారమోని గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలింపు.. మూడు లారీలు పట్టివేత..

**పాలేరు, నవంబర్ 19 ( నినాదం):** ఆంధ్రప్రదేశ్ సరిహద్దు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు నేలకొండపల్లి ఎస్సై సంతోష్ తన సిబ్బందితో కలిసి చెరువు మాదారం క్రాస్ రోడ్డు వద్ద తని ఖీలు నిర్వహించారు. తనిఖీలలో ఎటువంటి అనుమతులు లేని మూడు ఇసుక లారీలను పోలీసులు పట్టుకున్నారు.ఆ లారీలను సీజ్ చేసి,పోలీస్ స్టేషన్ కు తరలించి,వాటిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంతోష్ తెలిపారు.

# కేంద్రం ప్రభుత్వ పథకాలు శిశుమరణాల రేటును తగ్గిస్తున్నాయి
## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 19 (నినాదం)** : కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు శిశుమరణల రేటును తగ్గిస్తున్నాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నేషనల్ నియోనేటలిజి ఫోరం తెలంగాణ , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్, భారతీయ పిల్లల వైద్యుల సంఘం, నిజామాబాద్ అబ్ స్టెట్రిక్ అండ్ గైనకాలజీ అసోసియేషన్ సంయుక్తంగా వీరి ఆధ్వర్యంలో నిర్వహించిన "పుట్టిన వెంటనే నవజాత శిశు భద్రత – అవగాహనా సదస్సు కార్యక్రమం" బుధవారం నిర్వహిం చారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామా బాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే "నవజాత శిశు సంరక్షణ వారోత్సవాల" పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు.. ఐఎంఏ నిజామాబాద్, ఐఏపీ, ఎన్ఎన్ఎఫ్ టీఎస్ సంస్థలు ప్రజారోగ్య రంగంలో చేస్తున్న సేవలు అభినందనీ యమైనవనిఅన్నారు.సమాజంలో శిశు ఆరో గ్యంపై అవగాహన పెంపు ప్రతికుటుంబాన్ని రక్షించే బాధ్యత" అని పేర్కొన్నారు. నేషనల్ నియోనేటలిజి ఫోరం తెలంగాణ అధ్యక్షులు డా. కె.శ్రీశైలం మాట్లాడుతూ.. నవజాత శిశు మరణా లను తగ్గించడానికి ప్రసవ సమయం నుండి పాటించాల్సిన ముఖ్యమైన శిశు సంరక్షణ పద్ధతు లను వివరించారు. పుట్టిన తొలి గంటలో శిశు వుకు అవసరమైన ఆరు కీలక అంశాలు వివరిం చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మి నారాయణ, మఠం పవన్, ఎన్ఎన్ఎఫ్ టీఎస్ అధ్యక్షులు డా. కె. శ్రీశైలం, ఎన్ఎన్ఎఫ్ టీఎస్ ఈసీ మెంబర్ డా. లింగారెడ్డి, ఐఎంఏ అధ్యక్షులు డా. విశాల్ ఆకుల, ఐఎంఏ నేషనల్ యాక్షన్ కమిటీ చైర్మన్ డా. ఈ.రవీంద్ర రెడ్డి, ఏఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు డా. టీ. జీవన్ రావు, డా.అరవింద్ రెడ్డి, డా. ఎం.డి. రషీద్ అలీ,డా.నవీన్ మాలు, ఐఏపీ నిజామాబాద్ అధ్యక్షులు డా. సూర్యారావు, ప్రధాన కార్యదర్శి డా. సీహెచ్. శ్రీకాంత్, డా. అజ్జ శ్రీనివాస్, డా. నేతి బాలేశ్, డా. దీపక్ రాథోడ్, డా. పద్మజ, డా. సవిత రాణి, ఎన్ఓజీఏ అధ్యక్షురాలు డా. మల్లేశ్వరి, కార్యదర్శి డా. శైలజ, ఐఎంఏ వైద్యులు డా. అరవింద్ రెడ్డి, డా. వినోద్ కుమార్ గుప్త, డా. పద్మజా, డా. వెంకట్, డా. శ్రీధర్, డా. అయ్యప్ప చంద్రశేఖర్, డా. మౌనిక, డా.హిమజ, డా. చంద్రశేఖర్, డా. నవీన్ మల్లు, డా. సవితా రాణి, డా. రామ్మోహన్, డా. అరుణ్ గుప్త, ప్రైవేట్ ఆసుపత్రుల ఎన్ఐసీయూ సిబ్బంది, ప్రగతి హాస్పిటల్, "అలా సరోజినమ్మ కాలేజ్ అఫ్ నర్సింగ్" విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలను గౌరవించడం మానవత్వానికి ప్రతీక





**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 19 (నినాదం)** : పెద్దలను గౌరవించడం మానవత్వానికి ప్రతీక అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మహిళ, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం న్యూ అంబేద్కర్ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వయోవృద్ధులు మన సంస్కృతి, కుటుంబ వ్యవస్థకు మూల స్తంభా లు. వారి అనుభవం, జ్ఞానం యువతకు దారి చూపే వెలుగు అని తెలిపారు. ఇటీవల కుటుంబ నిర్మాణ మార్పులతో అనేక మంది పెద్దలు ఒంట రితనాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభు త్వం వయోజనుల కోసం అమలు చేస్తున్న ఎల్డర్ లైన్ 14567 ఆరోగ్య శిబిరాలు, సీనియర్ సిటి జన్స్ హెూమ్స్, డేకేర్ సెంటర్స్ వంటి పథకాలను అందిస్తుందని తెలిపారు.పెద్దలకు ప్రభుత్వ సేవ లతోపాటు కుటుంబ ప్రేమ అత్యంత ముఖ్యమై నదని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం, సమాజం, కుటుంబం కలిసి పనిచే యాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అంకిత్, ట్రైనీ కలెక్టర్ కెరోలిన్, డీసీపీ బస్వా రెడ్డి, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధి రామ్ మోహన్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అంజయ్య, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాజేశ్వర్, జిల్లా రక్షణ-శిశు సంక్షేమ విభాగం నుండి డా. రవి తేజ, మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ రసోలి, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి దరం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి రాజ్యం కొనసాగించేందుకు పన్నిన కుట్ర..!
## బీసీ జేఏసీ నాయకులు మ్యకల శివశంకర్ యాదవ్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి నవంబర్ 19 (నినాదం)** పార్టీ గుర్తులేని ఎన్నికల్లో 42% రిజర్వేషన్ అనడం తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ నుండి సీఎం వరకు రెడ్డి రాజ్యం కొనసాగించేందుకే పన్నిన కుట్ర అని బీసీ జేఏసీ నాయకులు మ్యకల శివశంకర్ యాదవ్ అన్నారు .బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు చట్టబద్ధత 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్ల జెండాలు నల్ల రుబ్బెనలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ గుర్తులేని ఎన్నికల్లో పార్టీపరంగా రిజర్వేషన్లు ఇవ్వడం అంటే బీసీలకు భిక్షమిచ్చినట్టే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అవమానాన్ని బీసీ సమాజం ఎప్పటికీ సహించలేదని బిసి రిజర్వేషన్ రిజర్వేషన్ చట్టసభల ఆమోదం పొందిన తర్వాతే సర్పంచ్ ఎన్నికలు జరగాలని పార్టీ గుర్తులేని ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అనడం హాస్యాస్పదమన్నారు. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే బీసీ ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుందని హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్ ద్వారా అగ్రకులాలకు ఇండిపెండెంట్గా పోటీ చేసే అవకాశం కల్పించి బీసీల ఓటు బ్యాంకు ను చీల్చే కుట్ర మరియు తెలంగాణ రాష్ట్ర మంతట బీసీల రాజకీయ ప్రాతినిత్యాన్ని బలహీనపరిచేందుకు పన్నిన వ్యూహం అన్నారు. మూడు కోట్ల మంది బీసీల ఆశలు ముఖ్యమా 3000 కోట్లు ముఖ్యమని ప్రశ్నించారు మూడు వేల కోట్లు నిలిచిపోతాయి అనే కారణాన్ని ఆయన తప్పు పట్టారు .మేఘ కృష్ణారెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి కాంట్రాక్టర్లకు ఇచ్చిన వాటిలో ఈ 3 వేల కోట్లు ఒక అవగింజ అంత కూడా కావని అవసరమైతే మూడు కోట్ల బీసీలు ఒక్కొక్క రూపాయి ఇచ్చి ఆ 3,000 కోట్లు సేకరిస్తాము కానీ మా హక్కు ఆయన 42 శాతం రిజర్వేషన్ పై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అఖిలపక్ష నేతలతో కలిసి ఢిల్లీకి వెళ్లి ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలని ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటును డిసెంబర్ మొదటి వారం నుండే స్తంభింపజేయాలని డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్లు చట్టసభలో వెంటనే ఆమోదించాలి లేనిపక్షంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పై బీసీ పోరాటం అగ్ని కేలల చెలరేగుతూనే ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దాసర్ల వెంకటస్వామి అరవింద చారి కుంభం మల్లేష్ గౌడ్ జూలాం కాసిం యాదవ్ అంతటి రాజేందర్ గౌడ్ వేముల సత్యశీల సాగర్ కర్ణాకర్ పెబ్బేటి నిరంజన్ రఘు బాబు బీఎస్పీ నాయకులు కళ్యాణ్ సిపిఐ నాయకులు శివశంకర్ సిపిఎం జిల్లా నాయకులు ఆర్సియు బీఎస్పీ నాయకులు సాయి మహారాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 19 (నినాదం) :** జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నగరంలోని కాంగ్రెస్ భవన్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కేశ వేణు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పుల్లాంగ్ వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ ప్రధానిగా దేశంలో అనేక మార్పులు తెచ్చి అభివృద్ధి వైపు వెళ్లే విధంగా చేసిందని అన్నారు. ఆమె తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్లనే ఈరోజు దేశం ప్రపంచ దేశాల స్థాయిన అగ్రగామిగా నిలుస్తుంది అని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా బ్యాంకులను జాతీయం చేయడం, హరిత విప్లవం, గరీబీ హటావో అని నినాదంతో ముందుకు వెళ్లిన నాయకురాలు అని తెలిపారు. పేదరికం నిర్మూలించాలని నెహ్రూ ఆశయం మేరకు ఇందిరాగాంధీ 20 సూత్రాల పథకం తీసుకువచ్చి పేదరికం నిర్మూలన చేసే దిశగా అడుగులు వేసిందని అన్నారు. ఇందిరా గాంధీ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా సేవదళ్ అధ్యక్షులు సంతోష్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, సకినాల శివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ ప్రమోద్, శోభన్, అవిన్, మీనా, స్వప్న, రూపేష్ ముప్పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వనమా రాఘవ జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం,నవంబర్ 19 (నినాదం):** బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేంద్రరావు పుట్టిన రోజు వేడుకలు మాజీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. పాత పాల్వం చలోని స్వగృహంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు పుట్టినరోజు పురస్కరించుకొని తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు రుక్మాంగాధర్ బండారి, అంబుల వేణు, వేముల ప్రసాదు, మాజీ కౌన్సిలర్ తాండ్ర శ్రీనివాసరావు టిఆర్ఎస్ పార్టీ నాయకులు దూడల కిరణ్ తదితరులు పూల బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు.

# మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 19 (నినాదం) :** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ డీఎస్పీ శేఖర్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. ఇటీవల కార్పొరేషన్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులపై అనేక ఆరోపణలు రావడంతో బుధవారం ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టడం కలకలం రేపాయి. కొంత మంది నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు మామూళ్ళు తీసుకుని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. భవన నిర్మాణ సమయంలో సైతం భారీ ఎత్తున డబ్బులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వ్యక్తం కావడంతో ఏసీబీ అధికారులు టౌన్ ప్లానింగ్ విభాగంలో సోదాలు జరుపడం కలకలం రేపింది.

# అధికారులు.. యూనియన్స్ సహకరిస్తేనే ఓసి సాధ్యం

**టెండర్లను సిద్ధం చేయాలనిజిఎంకు ఆదేశం**
**పనులు త్వరగా పూర్తిచేయాలని సివిల్‌కి ఆదేశం**




**ఇల్లందు నవంబర్18 (నినాదం):** ఇల్లందుకు పూర్వ వైభవం రావాలంటే స్థానికంగా ఉన్నఅధికారులు యూనియన్ నాయ కులు ప్రజలు సహకరించాల్సిన అవసరం ఉందని ప్రాజెక్ట్ ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఇల్లం దులో పర్యటించిన ఆయన కోల్ క్వాలిటీ వారోత్సవాల్లో భాగంగా కార్మికులకు అధికారులకు బొగ్గు నాణ్యత ప్రమాణాల పైన సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని తప్పిదాలు కారణాల మూలాన గతంలో ఈఓసికి సంబంధించిన టెండర్ రద్దయిందని ఇది పునరా వృత్తం కాకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు పోవాలని స్థానిక అధికారులకు సూచించారు. ఓసికి సంబంధించిన ఫైల్ హైదరాబాద్ సింగరేణి కార్యాలయం వద్ద నుంచి మరో వారం రోజుల్లో కేంద్ర అనుమతి కోసం ఢిల్లీ కార్యాలయానికి పంపించనున్నట్లు తెలిపారు. ఈలోగా ఓసి కి సంబంధించిన సివిల్ ఇతరత్రా సౌకర్యాలు సదుపాయాల పనులు త్వరితగతన పూర్తి చేసుకోవాలని సివిల్ ఇంజనీర్లకు సూచించారు. పూసపల్లి ఓసి కి సంబంధించిన టెండర్ల ప్రక్రియను వారం రోజులలో పూర్తిచేసి టెండర్లు దాఖలు చేయాలని జిఎం కృష్ణయ్యకు తెలి పారు. రెండేళ్ల క్రితం టెండర్ జక్కించుకున్న వారికి సకాలంలో అనుకున్న స్థాయిలో పనులు పూర్తి చేయకపోవడం మూలాన వారు వెనక్కి వెళ్లిపోయారని, దీని దృష్ట్యా పనులను వేగవం తంగా అవసరమైన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇల్లందు భవిష్యత్తుకు కార్మికులు ఉద్యోగస్తుల తో పాటు యూనియన్ నాయకులు సైతం సహకరించాలని కోరారు.

సింగరేణి స్థలాలను ఆక్రమించి ఈ స్థలాలు మాది అంటు పోరాటాలు చేసే వారికి సహకరించ వద్దని, సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణ కోసం అధికారులు చేస్తున్న కృషికి సిబ్బంది ఇతర అధికారులు కార్మిక సంఘ నాయకులు మద్దతుగా నిలుస్తేనే సంస్థ సంస్థ మనుగడ సాధ్యమవుతుం దన్నారు. అందరి సమిష్టి కృషితో ఇల్లందు భవిష్యత్తు పునరా వృతం కానుందని దీనికి కనుగుణంగా పనులు వేగవంతంగా పూర్తి చేసుకుంటే ఇక్కడ నుండి బదిలీపై వెళ్లిన కార్మికులు తిరిగి ఇదే ప్రాంతానికి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇదిలా ఉండగా బొగ్గు నాణ్యత ప్రమాణాలకు సంబంధించిన ప్రతిజ్ఞను అధికా రులు సిబ్బంది కార్మికుల చేత చేయించారు. అనంతరం జిఎం కార్యాలయంలో జెకెపై ఓసి ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు సంబంధించిన ప్లానింగ్ చాట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంబంధించి అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు రగ్గులు పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 19 (నినాదం) :** అమెరికాకు చెందిన హెల్ప్ టు అదర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిజామాబాద్ నగరంలోని కోటగల్లి ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినిలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య మాట్లాడుతూ చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని హెల్ప్ టు అదర్స్ సంస్థ రగ్గులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. జిల్లాలో హెల్ప్ టు అదర్స్,లయన్స్ వంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇప్పటి వరకు 220 రగ్గులు అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థినీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చిన్నప్పటి నుంచి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాధారాణి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు,కోశాధికారి కరిపె రవీందర్, హెల్ఫ్ టు అదర్స్ తెలంగాణ కో ఆర్డినేటర్ జిల్కర్ విజయానంద్, జిల్లా కో- ఆర్డినేటర్ చింతల గంగాదాసు, రమణ స్వామి, రెడ్ క్రాస్ పీఆర్వో రామకృష్ణ పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం

**గాడిన పెట్టి ముందుకెళ్తున్నాం**
**సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లతో సాగుతున్నాం**
**రైతులు సేంద్రియ వ్యవసాయంతో ముందుకెళ్లాలి**
**పంటలను విదేశాలకు ఎగుమతి చేసే దశ రావాలి**
**అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**



**కడప, నవంబర్19(నినాదం):** వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు పునరుద్ఘాటించారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుతున్నామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ముందుకు తీసుకుని వెళుతున్నామని అన్నారు. కడప జిల్లాలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. తాను కూడా రైతు బిడ్డనే అని చెప్పిన చంద్రబాబు, తనకు రైతుల సమస్యలు బాగా తెలుసని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. కడపజిల్లా పెండ్లిమర్రిలో ఈ సాయంత్రం నిర్వహించిన రచ్చబండ లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలు వెల్లడించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అమలు చేశామని చంద్రబాబు అన్నారు. సూపర్‌సిక్స్ సాధ్యమేనా అని ప్రశ్నించారు.. సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం అన్నారు. రెండో విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశాం అన్నారు. రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు జమ చేసినట్టు వెల్లడించారు. ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు చొప్పున జమ చేశామని అన్నారు. 2024 జనవరి 19న 'రా కదలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను.. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు.కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు.మహానాడు ద్వారా కడప గడ్డపై టీడీపీ సత్తా ఏంటో నిరూపించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని అన్నారు. అయితే రైతులు ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టి లాభాలు పెంచుకోవాలని సూచించారు. మనం పండించిన పంటలను ఇతర దేశాలకు ఎగుమతి చేయాలి,ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థితిలోనే రైతులకు ఆదాయం వస్తుంది,పాత పద్ధతిలోనే వ్యవసాయం చేస్తామంటే.. రైతులకు ఇబ్బందులు తప్పవన్నారు. రైతుల అభివృద్ధి కోసం పంచ సూత్రాలు తీసుకొచ్చాం..పంచ సూత్రాలను రైతులు అమలు చేస్తే.. సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలన్నారు. డబల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రంలో ఎప్పుడూ లేని అభివృద్ధి చేస్తున్నాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం జనసేన, బీజేపీతో కలిసి పనిచేస్తున్నాం అని అన్నారు. నేను ఏం చేశానో.. మా నాన్నకు వ్యవసాయంలో సహాయం చేసేవాడిని. ఎన్ని ఇబ్బందులొచ్చినా.. నదుల అనుసంధానం పూర్తి చేస్తాం..నదుల అనుసంధానం పూర్తి చేసి.. అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇస్తాం,రైతులకు రూ.10 వేల కోట్ల విలువైన విద్యుత్‌ను ఉచితంగా ఇస్తున్నాం. రాయలసీమలో పుట్టాను.. రాయలసీమ ప్రజల కష్టాలు తెలుసు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు విస్తరిస్తే రాయలసీమ ఎడారి అవుతుందన్నారు, రాయలసీమ ప్రజల్లో ఆశలు చిగురింపచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

**ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు**
**ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి**
**సత్యసాయి శత జయంత్యోత్సవాల్లో ప్రధాని మోడీ**








**పుట్టపర్తి, నవంబర్19(నినాదం):** సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్థిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతో మందికి మార్గం చూపాయని కొనియాడారు. ప్రేమ, శాంతితో కూడిన వసుదైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారని పేర్కొన్నారు.

# సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

**భూమిపై మనం చూసిన దేవుడు ఆయనే**
**శతజయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు**





**పుట్టపర్తి, నవంబర్19(నినాదం):** విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన.. మనం చూసిన దైవస్వరూపం సత్యసాయిబాబా అని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు మాట్లాడారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, పలువురుమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. ప్రపంచమంతా ప్రేమను పంచారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. ట్రస్ట్‌కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. సత్యసాయి సిద్ధాంతాన్ని అందరూ అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన సేవా సిద్ధాంతాలను విశేషంగా అభినందించారు. ప్రపంచం చూసిన ప్రత్యక్ష దైవం, ప్రేమ, సేవలకు ప్రతిరూపం శ్రీ సత్యసాయి బాబా. సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి బాబా వ్యక్తిత్వంలో ఒక అసాధారణ ఆకర్షణ ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. నాస్తికులని కూడా ఆధ్యాత్మికత వైపు మళ్లించే శక్తి ఆయనలో ఉందని అన్నారు చంద్రబాబు.. 'మానవ సేవే మాధవ సేవ' అనే బాబా సిద్ధాంతమే ప్రపంచానికి నిజమైన సందేశమని సీఎం అన్నారు. సత్యసాయి బాబా ఒకటో తరగతి నుండి పీహెచ్‌డీ వరకు పూర్తిగా ఉచితంగా విద్య అందించి లక్షల్లో విద్యార్థుల భవిష్యత్తును మలిచారని చంద్రబాబు గుర్తుచేశారు. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, ఆస్పత్రులు, నీటి ప్రాజెక్టులు, సేవా సంస్థలు ద్వారా వేలాది మందికి ప్రాణాధారం అయ్యారని తెలిపారు. భక్తులపై అపారమైన ప్రేమ చూపిన సత్యసాయి బాబా, వారిని ఎల్లప్పుడూ 'బంగారూ' అని పిలిచేవారని సీఎం గుర్తుచేశారు. అది ఆయన హృదయపూర్వక ప్రేమకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. 'సత్యసాయి సిద్ధాంతం అందరూ అర్థం చేసుకోవాలి' సూచించారు.. ప్రపంచమంతా ప్రేమను పంచారు.. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెబుతారని తెలిపారు.. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారిన గుర్తించారు.. ఏకంగా 102 విద్యాలయాలు నెలకొల్పారు.. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారని.. ఏకంగా 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని సీఎం తెలిపారు.

## ఎందరినో ప్రభావిత చేసిన సత్యసాయిబాబా

**ఆధ్యాత్మిక వెలుగునిచ్చిన అరుదైన శక్తి బాబా**
**శతజయంతి ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**




**పుట్టపర్తి, నవంబర్19(నినాదం):** ఎంతో మందిని ప్రభావితం చేసిన వ్యక్తి శ్రీ సత్యసాయిబాబా అని ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు.. ప్రపంచానికి ఆధ్యాత్మికంగా వెలుగులిచ్చిన అరుదైన శక్తి శ్రీ సత్యసాయి బాబా అని పవన్ కళ్యాణ్ అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఆయన ప్రసంగించారు. అనంతపురం లాంటి వెనుకబడిన ప్రాంతంలో సత్యసాయి జన్మించడం ఎంతో ప్రత్యేకమైన విషయం అన్నారు పవన్ కల్యాణ్.. విదేశాల్లో కూడా సత్యసాయి ప్రభావం అపారంగా ఉంది. ఎన్నో దేశాల్లో అనేక మంది భక్తులను చూసాను. ఆయన చూపిన మానవతా మార్గం ప్రపంచ వ్యాప్తంగా మార్పును తీసుకువచ్చింది అని అన్నారు. సత్యసాయి బాబా ప్రజల ప్రాథమిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సామాన్యుడికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేశారని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.. జల్ జీవన్ మిషన్‌కు ముందుగానే ఆయనే ఆలోచించారు. నీటి కోసం ఎన్నో ఎడారులు తిరిగిన ప్రజలకు ఆశగా నిలిచారు. అలాంటి సేవా తత్పరత అరుదైనది అని పవన్ పేర్కొన్నారు.సచిన్ టెండూల్కర్, ఐఏఎస్‌లు, శాస్త్రవేత్తలు, ప్రపంచ నాయకులు సహా వేలాది మంది సత్యసాయి సేవా సిద్ధాంతం, ఆధ్యాత్మికత, మానవతా మార్గం ప్రభావంతో మారిపోయారని పవన్ చెప్పారు.సత్యసాయి బోధనలు కాలాతీతం. ప్రేమ, సేవ, దయ?ఇవి ఆయన సందేశం అని గుర్తు చేశారు పవన్ కల్యాణ్? ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తాం అని ప్రకటించారు.. ఇది కేవలం వేడుక కాదు.. ఒక మహానీయుని భావజాలాన్ని తరువాతి తరాలకు అందించే సంకల్పం' అని పవన్ కళ్యాణ్ అన్నారు. మన కంటే ఎక్కువగా శ్రీ సత్యసాయి బాబా గురించి విదేశాలకు తెలుసు అని చెప్పారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్..



# ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

**51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు లక్ష్యం**
**మచిలీపట్నంలో ధాన్యం సేకరణను పరిశీలించిన మంత్రులు**



**మచిలీపట్నం, నవంబర్19(నినాదం):** రాష్ట్రంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మచిలీపట్నంలో ధాన్యం సేకరణను నాదెండ్ల పరిశీలించారు. సుల్తానగరంలోని సీతారామాంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. ధాన్యం మిల్లింగ్, లోడింగ్ ను పరిశీలించి అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 4 వేల రైతు సహాయ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 వేల మంది సిబ్బంది ధాన్యం కొనుగోళ్లలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 30 వేల ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్‌ను వినియోగిస్తు న్నామని.. 6.50 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల్లో నమ్మకం కలిగే విధంగా 4 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామన్నారు. రైతు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# చెవిరెడ్డి ఆస్తుల జప్తునకు ఆదేశం

**అమరావతి, నవంబర్19(నినాదం):** వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ స్కామ్‌లో నిందితుల ఆస్తుల జప్తు ప్రక్రియ కొనసాగుతోంది. ఈక్రమంలో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ ఆస్తుల జప్తునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డి పేరిట ఉన్న ఆస్తుల జప్తునకు ఆదేశాలిచ్చింది. కేవీఎస్ ఇన్‌ఫ్రా ఎండీ చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న ఆస్తుల జప్తునకు ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డి కుటుంబం అక్రమంగా, కమీషన్ల ద్వారా భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ గుర్తించింది. రూ.54.87 కోట్లను నల్లధనంగా మార్చినట్లు తేల్చింది. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పలు ఆస్తుల జప్తునకు ఆదేశించింది. అధికారం అండతో మోసపూరిత భూలావాదేవీలు భారీగా చేసినట్లు సిట్ నిర్ధరించింది. అవినీతి నిరోధక, నేర చట్టాల సెక్షన్ల ప్రకారం జప్తునకు అనుమతించాలంది. సిట్ విజ్ఞప్తి మేరకు చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తునకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించింది. ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు.


HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించవడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. కుమారి సిరిస్పందన రాయపూడి (రుణగ్రహీత), 2. శ్రీ ప్రవీణ్ కుమార్ రాయపూడి (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: డి.నెం. 10-234, చింతాయపాలెం, కర్లపాలెం, అర్బన్, ఆంధ్రప్రదేశ్-52211. **రుణ ఖాతా నెం॥. AP/GNT/CHRL/A000000224.** | 16-07-2025 రూ. 6,94,458/- | 19-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** బాపట్ల జిల్లా-బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా - బాపట్ల (ఆర్.ఓ.), కర్లపాలెం మండలం, చింతాయపాలెం పంచాయతీ, కర్లపాలెం గ్రామం, డి.నెం. 996/4, ఎ. 0.03 సెంట్లు లేదా 145.2 చ॥గ॥ల స్థలం మరియు 300 చ॥అ॥ల ఆర్.సి.సి. ఇల్లు మరియు 35 చ॥అ॥ల షీట్ రూఫ్ లాట్రిన్ మరియు బాత్రూమ్ డోర్ నెం. 10-211, అసెస్‌మెంట్ నెం. 346 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాయపూడి ఏడుకొండలు స్థలం - 21.9 అడుగులు, దక్షిణం: రాయపూడి ఏడుకొండలు ఇల్లు మరియు స్థలం - 60 అడుగులు, పడమర: 3 గజాల వెడల్పు బాట - 21.6 అడుగులు, ఉత్తరం: రాయపూడి శ్రీనివాసరావు ఆస్తి - 61 అడుగులు. | | |
| 2 | **1. శ్రీమతి మౌనిక మోట (రుణగ్రహీత), 2. శ్రీ మోట ప్రభాకర్ రావు (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: రామనాగ ఈపురుపాలెం, రామనాగ, ఎపిఎస్‌ఆర్‌టిసి డిపో దగ్గర, చీరాల, ఆంధ్రప్రదేశ్-523166. **రుణ ఖాతా నెం॥. AP/GNT/CHRL/A000000185.** | 16-07-2025 రూ. 5,88,027/- | 18-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ప్రస్తుతం బాపట్ల జిల్లా, పాత ప్రకాశం జిల్లా, ఎస్‌ఆర్‌ఓ చీరాల, చీరాల మండలం, ఈపురుపాలెం గ్రామం, ఈపురుపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, అసెస్‌మెంట్ నెం. 1740, డోర్ నెం. 7-240, సర్వే నెం. 497 లో ఉన్న 159.5 చ॥గ॥లు లేదా 133.98 చ॥మీ॥లవిస్తీర్ణములోని 575 చ॥అ॥లలోని భూమి మరియు ఆర్.సి.సి. భవనము యావదాస్తి. సరిహద్దులు: మోట మహాలక్ష్మి ఇల్లు - 43.06 అడుగులు, దక్షిణం: అంబోతుల ప్రసాద్ ఇల్లు - 33 అడుగులు, పడమర: పంచాయతీ బజారు - 43.06అడుగులు, ఉత్తరం: పంచాయతీ బజారు -33.00 అడుగులు. | | |
| 3 | **1. శ్రీ సాయి వెంకట రమణ పల్లపు (రుణగ్రహీత), 2. శ్రీమతి పల్లపు ద్వారక (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: డి.నెం. 2-4/1ఎ, డి.నెం. 829/3, బేతపూడి పంచాయతీ, మురుకోనపాడు గ్రామం, ఫ్లవర్ మార్కెట్, బాపట్ల, ఆంధ్రప్రదేశ్ - 522101. **రుణ ఖాతా నెం॥. AP/GNT/CHRL/A000000380.** | 16-07-2025 రూ. 8,98,910/- | 19-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు మునిసిపాలిటీ ప్రాంతంలో, గుంటూరు నగరం, డోర్ నెం. 5-64-6/ఎ, బ్లాక్ నెం. 5, వార్డ్ నెం. 5, అసెస్‌మెంట్ నెం. 11460, టి.ఎస్. నెం. లో 46.25 చ॥గ॥ల స్థలం మరియు ఆర్‌సిసి 300 చ॥అ॥ల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బాబావలి ఆస్తి - 22 అడుగులు, పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు - 18.9 అడుగులు, ఉత్తరం: జాయింట్ గల్లి - 18.9 అడుగులు, దక్షిణం: గల్లి బజార్ - 19 అడుగులు. | | |
| 4 | **1. శ్రీ గొట్టిపాటి లక్ష్మీ నారాయణ తండ్రి చిన్న కోటేశ్వర రావు (రుణగ్రహీత), 2. శ్రీమతి గొట్టిపాటి వెంకట రమణ భర్త చిన్న కోటేశ్వర రావు (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 15-170, హస్తినాపురం, దేవాంగపురి, ప్రకాశం జిల్లా-523165. **రుణ ఖాతా నెం॥. AP/ONG/ONGL/A000000017.** | 19-08-2025 రూ. 8,52,072/- | 18-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** బాపట్ల జిల్లా, చీరాల ఎస్‌డి, చీరాల మండలం, చీరాల దేవనాగపురి పంచాయతీ, చీరాల గ్రామం, ఎస్. నెం. 550/2, ప్రస్తుత పంచాయతీ, బ్లాక్ నెం. 15, పాత డోర్ నెం. 15-170, అసిస్టెంట్ నెం. 2728, ఆర్‌సిసి ఇల్లు మరియు ఎసిసి స్థలం ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పన్నెం బాల స్థలానికి కొంత విస్తీర్ణంలో పంచాయతీ రోడ్డు, ఈ వైపు కొంత విస్తీర్ణంలో శంకరరావు, ఈ వైపు 62.05 అడుగులు, దక్షిణం: పెడెం శేషరత్నం ఆస్తి - ఈ వైపు 30 అడుగులు, పడమర: బిరుదాల నవమ్మ స్థలం - ఈ వైపు 26.05 అడుగులు ఉత్తరం: సావణం అంజి రెడ్డి ఆస్తి - ఈ వైపు 66 అడుగులు. సరిహద్దులో 109 చ॥గ॥లు లేదా 91 చ॥మీ॥ల స్థలం, ఇక్కడ 256 చ॥అ॥ల ఆర్‌సిసి భవనం మరియు 189 చ॥అ॥ల ఇనుప షీట్ సిట్ అవుట్ మరియు 37 చ॥అ॥ల ఎసిసి, 5 అడుగుల వెడల్పు సొంత ప్యాసేజ్‌తో ఇనుప షీట్ బాత్రూమ్ నార్త్ ఈస్ట్ కార్నర్‌లో తూర్పు వైపు పంచాయతీ రోడ్డుకు దారితీసే సొంత మార్గం అన్ని ఫిక్చర్‌లు మరియు సౌలభ్య హక్కులు. | | |
| 5 | **1. శ్రీ సంగ హరి ప్రసాద్ తండ్రి ఎస్. గంగయ్య (రుణగ్రహీత), 2. శ్రీ సంగ గంగయ్య తండ్రి ఎస్. వెంకయ్య, (సహ-రుణగ్రహీత), 3. శ్రీమతి సంగ రవణమ్మ భర్త ఎస్. గంగయ్య (సహ-రుణగ్రహీత),** అందరి నివాసం: డి.నెం. 2-31, కొండాపురం, కాకతూర్, నెకునాంపురం, ప్రకాశం జిల్లా, - 523113. **రుణ ఖాతా నెం॥. AP/ONG/ONGL/A000000329.** | 11-07-2025 రూ. 7,51,227/- | 17-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ప్రకాశం జిల్లా, ప్రస్తుత నెల్లూరు జిల్లా, నెల్లూరు ఆర్‌డి మరియు కందుకూరు ఎస్‌డి, వాలేటివారిపాలెం మండలం, కాకుటూరు గ్రామ పంచాయతీ, కాకుటూరు గ్రామకంఠం, ఎస్.నెం. 21, కొండాపురం గ్రామం ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: నక్క మాలకొండయ్య ఇల్లు - ఈ వైపు 66 అడుగులు, దక్షిణం: సంగ రామయ్య ఇల్లు - ఈ వైపు 66 అడుగులు, తూర్పు: శ్రీరాములు ఆలయం స్థలం - ఈ వైపు 33 అడుగులు, పడమర: గ్రామపంచాయతీ సిమెంట్ రోడ్డు - ఈ వైపు 33 అడుగులు. ఈ సరిహద్దులలో 2178 చ॥అ॥లు లేదా 242 చ॥గ॥ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. | | |
| 6 | **1. శ్రీ తన్నీరు ప్రసాద్ తండ్రి టి. లక్ష్మయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి తన్నీరు శ్రావణి భర్త తన్నీరు ప్రసాద్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: డి.నెం. 1-173, సుందర్ నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా - 523101. **రుణ ఖాతా నెం॥. AP/ONG/ONGL/A000000400.** | 11-07-2025 రూ. 11,09,613/- | 17-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ప్రకాశం జిల్లా, సింగరాయకొండ జిల్లా, సింగరాయకొండ రెవెన్యూ మండలం, సింగరాయకొండ గ్రామ పంచాయతీ, వార్డ్ నెం: 1, సుందర్ నగర్ ప్రాంతం, సోమరాజుపల్లి గ్రామం, ఎస్. నెం. 600/1, ఎ. 3.13 సెంట్లు విస్తీర్ణం, డోర్ నెం. 1-173, అసెస్‌మెంట్ నెం: 274, ఇల్లు మరియు స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ద్రోణాదుల సుభాషిణీ ఇల్లు - ఈ వైపు 36.6 అడుగులు, దక్షిణం: తన్నీరు రామలక్ష్మి ఇల్లు - ఈ వైపు 36.6 అడుగులు, తూర్పు: పంచాయతీ రోడ్డు - ఈ వైపు 52 అడుగులు, పడమర: బత్తుల సుప్రజా రెడ్డి స్థలం - ఈ వైపు 52 అడుగులు. ఈ సరిహద్దుల్లో 210 చ॥గ॥లు లేదా 176.40 చ॥మీ॥ల స్థలం ఇక్కడ 899 చ॥అ॥ల విస్తీర్ణంలో, ఆర్‌సిసి భవనం, అన్ని ఫిక్చర్లు మరియు సౌలభ్య హక్కులతో. | | |
| 7 | **1. శ్రీ మార్పుడి శ్రీనివాసరావు తండ్రి ఎం. ఆనందరావు (రుణగ్రహీత), 2. మార్పుడి మంజుల భర్త మార్పుడి శ్రీనివాసరావు (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-2-72, గద్దలగుంట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. **రుణ ఖాతా నెం॥. AP/ONG/ONGL/A000000063.** | 19-08-2025 రూ. 7,96,272/- | 15-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్‌డి, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, ఒంగోలు టౌన్, బ్లాక్ నెం. 1, వార్డ్ నెం: 20, సమీప డోర్ నెం: 1-1-38, మామిడిపాలెం, టి.ఎస్ నెం: 795 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: కొప్పోలు రవణమ్మ ఖాళీ స్థలం, దక్షిణం: పునూరు సుభాషిణి ఆస్తి, పడమర: 5 అడుగుల వెడల్పు ఇన్‌గ్రెస్ మరియు ఎగ్రెస్ మరియు కొప్పోలు లక్ష్మయ్య, ఉత్తరం: బల్లని రామదేవి ఆస్తి. ఈ సరిహద్దులలో 504 చ॥అ॥లు లేదా 56 చ॥గ॥లు లేదా 7 గాడిల స్థలం, ఇక్కడ ఆర్‌సిసి గృహము గ్రౌండ్ ఫ్లోర్ -500 చ॥అ॥లలో అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. | | |
| 8 | **1. శ్రీమతి గ్రద్దగుంట సుభాషిని భర్త జి. వెంకయ్య (రుణగ్రహీత), 2. శ్రీ గ్రద్దగుంట వెంకయ్య తండ్రి జి. గోపాల్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: నారాయణపురం, దామవరం, నెల్లూరు జిల్లా-524152. **రుణ ఖాతా నెం॥. AP/NLR/NLOR/A000001434.** | 18-08-2025 రూ. 5,38,743/- | 14-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు ఉప- రిజిస్ట్రేషన్ కార్యాలయం, దగదార్తి మండలం, దామవరం గ్రామ పంచాయతీ, దామవరం మజారా, నారాయణపురం గ్రామం, సర్వే నెం. 174, అసెస్‌మెంట్ నెం. 575, ఎల్.పి. ఎం. నెం. 441 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: యెల్లావల పాపయ్య ఇల్లు, దక్షిణం: గ్రద్దగుంట నారాయణ ఇల్లు, పడమర: గ్రద్దగుంట కృష్ణయ్య ఇల్లు, ఉత్తరం: రోడ్డు. ఈ సరిహద్దులలో 20 అంకణాలు లేదా 160 చ॥గ॥ల ఖాళీ స్థలం మరియు దానిలో 216 చ॥అ॥ల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు మరియు 144 చ॥అ॥ల ఎసిసి షీటెడ్ ఇల్లు, బాత్రూమ్, లాట్రిన్, సర్వే నెం. 174 మరియు అసెస్‌మెంట్ నెం. 575, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫీచర్‌లతో సహా, కరెంట్ సర్వీస్ మీటర్, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో కలుపుకొని. | | |
| 9 | **1. శ్రీ చోడబత్తిన అనిల్ కుమార్ తండ్రి సి. కోటేశ్వర రావు (రుణగ్రహీత), 2. శ్రీమతి చోడబత్తిన నాగ లక్ష్మి భర్త సి. అనిల్ కుమార్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 6-5, మర్లపాడు, టంగుటూరు (మం॥), ప్రకాశం జిల్లా-523272. **రుణ ఖాతా నెం॥. AP/ONG/ONGL/A000000365.** | 19-08-2025 రూ. 5,28,131/- | 14-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్‌ఆర్, టంగుటూరు మండలం, మర్లపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, మర్లపాడు గ్రామకంఠం, సర్వే నెం: 240, ఎల్.పి. నెం: 560, డోర్ నెం: 6-4, అసెస్‌మెంట్ నెం: 255, ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: దార్ల కోటయ్య ఆస్తి, పడమర: మేక జలరామయ్య ఆస్తి, ఉత్తరం: సోడాబత్తిన కోటయ్య ఆస్తి. ఈ సరిహద్దుల్లో 2178 చ॥అ॥లు లేదా 30.18 గడిలు, లేదా 242 చ॥గ॥లు లేదా 202.312 చ॥మీ॥ల స్థలం, 1089 చ॥అ॥లు, అన్ని ఫిక్చర్లు మరియు సడలింపు హక్కులు కలిగిన ఆర్‌సిసి భవనం. | | |
| 10 | **1. శ్రీ నటరి రాము తండ్రి నటరి సంజీవ రెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీమతి నటరి నాగ శ్రీ తండ్రి నటరి రాము (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 53-98, మోతుమల, కొత్తపట్నం, పదార్తి, ప్రకాశం ఇజల్లా - 523286. రుణ ఖాతా నెం॥. AP/ONG/ONGL/A000000578.** | 19-08-2025 రూ. 9,46,752/- | 15-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ప్రకాశం జిల్లా, ఒంగోలు ఉప జిల్లా, కొత్తపట్నం మండలం, మోటుమల గ్రామపంచాయతి, సర్వే నెం. 428లో 240 చ॥గ॥ల విస్తీర్ణంతో డోర్ నెం: 53-98, అసెస్‌మెంట్ నెం. 4345509001427, ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పురిణి గోపికి చెందిన ఖాళీ స్థలం, దక్షిణం: కాళహస్తి శివప్రసాద్ కి చెందిన ఇంటి స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: పురిణి శ్రీరామమూర్తికి చెందిన ఇల్లు. సరిహద్దుల్లో 240 చ॥గ॥ల విస్తీర్ణంలో 520 చ॥అ॥ల ఆర్‌సిసితో నిర్మించబడిన అన్ని ఫిక్చర్లు మరియు సౌలభ్య హక్కులతో. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 20-11-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# శతజయంతికి ఆహ్వానం అదృష్టం

**బాబా సేవలు చిరస్మరణీయం**
**ఐశ్వర్యా రాయ్**



**పుట్టపర్తి, నవంబర్19(నినాదం):** సత్యసాయి శతజయంతికి తనను ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నానని నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ పేర్కొన్నారు.. సత్యసాయి బోధనలు ప్రపంచానికి మార్గదర్శనం చేశాయన్నారు.. సత్యసాయి ట్రస్ట్ ఎన్నో విద్యా సంస్థలు పెట్టి పేదలకు ఉచిత విద్య అందిస్తోందని కొనియా డారు. తాజాగా సత్యసాయి శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో ఐశ్వర్యరాయ్ ప్రసంగించారు. ప్రజలకు సత్యసాయి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సత్యసాయి జన్మించి వందేళ్లు గడిచింది. ఆయన భౌతికంగా మనతో లేకపోయినా.. లక్షలాది మంది గుండెల్లో ఎప్పుడూ కొలువై ఉంటారు. బాబా నేర్పిన పాఠాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. సత్యసాయి బాబా ఆచరించిన విధానాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయన్నారు. ఆయన ఎప్పుడూ ఒక మాట చెప్పేవారు. 'నిజమైన నాయకత్వం అంటే భగవంతుడికి, ప్రజలకు సేవ చేయడం' అని వివరించేవారని గుర్తు చేసుకున్నారు. సత్యసాయి ఛారిటీ చేస్తున్న సేవలను కొనియాడుతూ.. ఈ ఛారిటీ ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందుతోందని తెలిపారు. సత్యసాయి ట్రస్ట్ ద్వారా నెలకొన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు.

# బాబా బోధనలు మార్గదర్శనం చేశాయి

**శతజయంతి ఉత్సవాల్లో క్రికెటర్ టెండూల్కర్**



**పుట్టపర్తి, నవంబర్19(నినాదం):** సత్యసాయి బాబా బోధనలు నాలో ఎంతో ప్రేరణను ఇచ్చాయని.. ఐదేళ్ల వయస్సులో ఉన్నప్పుడు తన వెంట్రుకలు సత్యసాయిలా ఉన్నాయనే వారని మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తెలిపారు.. తమ మదిలో ఎన్నో ప్రశ్నలకు బాబా దగ్గర సమాధానాలు దొరికాయన్నారు.. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో సచిన్ మాట్లాడారు. బాబా బోధనలు తనను మార్గదర్శనం చేశాయని.. బాబా ఆశీస్సులతో జీవితంలో ఎన్నో సాధించానని చెప్పుకొచ్చారు. ప్రజలను ఎప్పుడు జడ్జ్ చేయొద్దని వారిని అర్థం చేసుకోవాలని బాబా నాతో చెప్పారు. దీని వల్ల చాలా సమస్యలు తొలగిపోతాయన్నారని గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ నాటి రోజులను సచిన్ గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ ఆడుతున్నప్పుడు తాను ఎంతో భావోద్వేగంగా ఉండేవాడినన్నారు. ఈ మ్యాచ్ అడేటప్పుడు బెంగళూరులో ఉన్నామని.. ఆ సమయంలో సత్యసాయిబాబా తన ఫోన్ చేసినట్లు సచిన్ గుర్తు చేసుకున్నారు. తను ఓ పుస్తకం సైతం పంపినట్లు చెప్పారు. ఆ పుస్తకం తనకు సానుకూల దృక్పథాన్ని, స్ఫూర్తిని ఇచ్చిందని.. ఆ ఏడాదిలో ట్రోఫీ కూడా గెలుచుకున్నామన్నారు. అది నాకు గోల్డెన్ మూమెంట్ అని సచిన్ చెప్పాడు..

# కాలం గర్భంలోకి మావోయిస్ట్ పార్టీ!

సంపాదకీయం

మావోయిస్టుల చరిత్ర ముగిసినట్లుగానే భావించాలి. ఉవ్వెత్తున ఎగిసిన పీపుల్స్‌వార్ ఇప్పుడు గతచరిత్రగా మిగిలిపోయింది. ప్రజలతో సంబంధాలు, ప్రజల సమస్యలపై పోరాటం ఉన్నంత వరకు వారు బలంగా ఉన్నారు. ప్రజల అండదండ ఉన్నంత వరకు ఉద్యమం బలంగా సాగింది. కానీ కేవలం అడవికే పరిమితమై, ప్రజలకు దూరమైన నేపథ్యంలో వారికి అండదండలు కరువయ్యాయి. కొండపల్లి సీతారామయ్య మొదలు, గణపతి వరకు పీపుల్స్‌వార్ ఉండగా బలమైన విప్లవపార్టీగా వెలుగొందింది. అలాగే గ్రామస్థాయిలో ప్రజల మనన్ననలు పొందింది. ప్రజల సమస్యలపై నిలదీసేలా ఉద్యమాన్ని నిర్మించింది. రాజకీయ నాయకులు గ్రామాలకు వెళ్లాలంటేనే భయపడేలా చేసింది. భూకమందులు పారిపోయి పట్టణాలకు చేరారు. రైతులకు అండగా నిలిచారు. మొత్తంగా సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం, వారికి మేం అండగా ఉన్నామని చెప్పడం ద్వారా బలమైన విప్లవపార్టీగా నిలిచింది. కానీ ప్రజలతో దూరం అయినందున క్రమంగా పార్టీ బలహీనపడుతూ వచ్చింది. అంతెందుకు మావోయిస్ట్ పార్టీగా మారిన తరవాతనే దాని పతనం ప్రారంభమయ్యింది. గ్రామాల్లో మొదలు పట్టణాల్లో కూడా మావోలు దందాలు మొదలు పెట్టారు. కేవలం దందాలు చేసి బెదరించుకునే బ్యాచ్‌గా మారింది. పట్టణాల్లో మావో అగ్రనేతల విలాసాలు బయట పడ్డాయి. పోలీసులకు దొరికిపోయారు. కొందరు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇలా ఆ పార్టీలో కల్చర్ మారింది. ప్రజల పక్షాన పోరాడాలన్న లక్ష్యం పోయింది. దీనికితోడు ప్రపంచం మారుతోంది. అడవుల్లో ఉండి పోరాడేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఎవరికి వారు తమ కెరీర్ కోసం చదువులను కొనసాగించారు. ఒకప్పుడు డాక్టర్లు, ఇంజనీర్లు వంటి వారు పీపుల్స్‌వార్‌కు ఆకర్శితులయ్యారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. సిద్ధాంతాలకు ఆకర్శితమై పోరాడే వారు లేరు. ప్రజలు ఏదో పనిచేసుకుని బతికేందుకే సిద్దంగా ఉన్నారు. విదేశీ విద్య అందుబాటులోకి రావడంతో యువత విదేశాల బాట పట్టింది. ఇలా రిక్రూట్‌మెంట్లు ఆగిపోయాయి. ఉన్నవారు అడవులకు పరిమితం అయ్యారు. అలాగే పోలీస్ నిర్బంధం వల్ల పార్టీ విస్తరణ అన్నది లేకుండా పోయింది. మొత్తంగా ఒకప్పుడు పీపుల్స్‌వార్‌గా ఉన్న పార్టీ క్రమేణా ప్రాభవం కోల్పోయి మావోయిస్ట్ పార్టీగా మరింత పతనం అయ్యింది. అగ్రనేతల దూరదృష్టి లోపం, విభేదాలు, లొంగుబాట్లు ఇలా అంతా కలసి నిర్వీర్యం అయ్యింది. దీనికితోడు పోలీస్ నిర్బంధం పెరిగింది. గతంలో కూడా నిర్బంధం ఉన్నా ప్రజలు తమ కడుపులో పెట్టుకుని దాచుకున్నారు. ఇకపోతే నమ్ముకున్న గిరిజనులను ఇన్‌ఫార్మర్ల పేరుతో మట్టుపెట్టారు. కితాతక హత్యలకు పాల్పడ్డారు. గొడ్డలితో నరికి వేయడం,కాళ్లూ చేతులు నరకడం వంటి కిరాతక చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు ఎంతగా హింసకు పాల్పడ్డారో అంతకు మించి అన్నట్లుగా నక్సల్స్ హింససాగింది. వారి పతనావస్థకు ఇవన్నీ కారణాలుగానే చూడాలి. తాజాగా హిడ్మా ఎన్‌కౌంటర్‌తో అగ్రనేతలంతా మట్టికరిచినట్లే. కొందరు లొంగిపోయారు. మరికొందరు నేలకొరిగారు. ఇటీవల మల్లోజుల తదితర అగ్రనేతలు లొంగిపోవడం కూడా ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకునేందుకే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఇన్నేళ్ల సుదీర్ఘ పోరాటంలో మావోయిస్టులు సాధించిందేమీ లేదు. వేలాదిమందిని వారు పొట్టన పెట్టుకున్నారు. అలాగే వేలాది మంది మావోలు కూడా మృత్యువాత పడ్డారు. చివరకు ఉద్యమపార్టీ సాధించింది సున్నా అనే చెప్పాలి. మారేడిమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు ఐదుగురు చనిపోయిన క్రమంలో ప్రతి ఒక్కరూ అవలోకన చేసుకోవాలి. అడవుల బాట పట్టిన మావోల కారణంగా ఎందరో జీవితాలు నాశనం అయ్యాయి. ఎందరో తమ వృత్తిని, చదువును వదిలి పోరాటంలో దూకడంతో కుటుంబాలను రోడ్డున పడేశారు. వందలాదిమంది తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చారు. తాజాగా మారేడిమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్ కౌంటర్‌లో తప్పించుకున్న ఆరుగురు కూడా హతమయ్యారని అధికారులు వెల్లడిరచారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ ఎన్‌కౌంటర్‌లో మరణించాడని వస్తున్న సమాచారాన్ని పోలీసులు ఖండిరచారు. అయితే పోలీసులు పట్టుబట్టి అడవులను జల్లెడ పడుతున్నారు. దీంతో వారు తప్పించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అందుకే పోలీస్ తూటాలకు నేలకొరగక తప్పడం లేదు. పీపుల్స్‌వార్ ఒక సిద్ధాంతం కోసం ఆవిర్భవించింది. ఒక నిబద్దతో పనిచేసింది. ప్రజల సమస్యలపై పోరాటం, రాజకీయ అవినీతిపై నిక్కచ్చిగా పోరాడిరది. ప్రజలకు అండగా నిలిచింది. పెత్తందార్ల భరతం పట్టింది. అక్రమాలను నిలదీసింది. భూస్వామ్య విధానాలపై పోరాడిరది. కానీ అవేవీ ఇప్పుడు నిలవలేదు. పీపుల్స్‌వార్ ఉన్నంత కాలం గ్రామస్థాయిలో కొంత భయం ఉండేది. ఎక్కడ వారికి తెలిస్తే తమను చంపేస్తారేమో అన్న భయం ఉండేది. అయితే ఇన్నేళ్ల పోరాటంలో ఏం సాధించా రన్నది ప్రశ్న. ఈ ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. పాటలు, రెచ్చగొట్టే ప్రసంగాలతో అప్పట్లో మావోల్లో చేరడానికి చాలామంది వచ్చేవారు. పశువుల కాపరులు కూడా దళాల్లో చేరారు. ఇప్పుడా పరిస్థితి లేదు. రాజ్యం ఎప్పుడూ బలవంతమనైదని గుర్తించాలి. ప్రజల అండకూడా లేకపోవడంతో మావోల అణచివేత ప్రభుత్వాలకు సులువుగా మారింది. కాలానుగుణంగా టెక్నాలజీ మారింది. యువత కెరీర్ కోసం దేశం విడిచి పోతున్నారు. చదువుకోకుండా మావోల్లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఈ పరిణామాలన్నీ మావోలు బలహీనపడడానికి కారణం అయ్యాయి. వెరసి మావోయిస్టులను ఏరిపారేయడం ప్రభుత్వాలకు సులువుగా మారింది. ఇకపోతే ఆధునిక కాలంలో మారిన పరిస్థితుల్లో మావోల పాత్ర కూడా లేకుండా పోయింది. అందుకే క్రమేపీ వారి ప్రాబల్యం తగ్గడంతో పాటు, అంతర్ధానానికి కారణమయ్యింది. అందుకే వారి పోరాటాలకు ఆదరణ లేకుండా పోయింది. నిజానికి వారు పోరాడుతున్నది కూడా ఏమీ లేదు. అలాంటప్పుడు వారు అడవుల్లో ఇంకా ఉండడం దండగ. ఉన్నవారు లొంగిపోతే ప్రాణాలైనా దక్కుతాయి. అడవిలో ప్రశాంతత ఉంటుంది. సిద్ధాంతలకు విలువ లేనప్పుడు అది ఏ పార్టీ అయినా పతనం కావాల్సిందే. రాజకీయ పార్టీ అయినా, పీపుల్స్ పార్టీ అయినా చరిత్రలో కనుమరుగు కావాల్సిందే. ఇప్పుడు అదే జరుగుతోంది.

# మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

### ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతం
### టెక్ శంకర్,నంబాల తదితరులు ఉన్నట్లు సమాచారం

**విశాఖపట్టణం :**

మారేడిమిల్లిలో బుధవారం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. వీరంతా హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న వారేనని పోలీసులు అనుమానిస్తున్నారు. సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు, ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ ఇన్చార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు ప్రొటెక్షన్ టీం కమాండర్, డివిజనల్ కమిటీ సభ్యురాలు జ్యోతి కూడా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు పార్టీ కమ్యూనికేషన్ టీం ఛీఫ్, సౌత్ జోనల్ కమిటీ మెంబర్ సురేష్ అలియాస్ రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జాగరగొండ ఏరియా మిలిషియా కమాండర్ లోకేష్ అలియాస్ గణెళిష్ కూడా హతమయ్యారు. వీరితో పాటు జాగరగొండ డిప్యూటీ కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడు శ్రీను అలియాస్ వాసు.. జాగరగొండ డివిజనల్ కమిటీ, ఏరియా కమిటీ సభ్యురాలు అనిత, ఇదే కమిటీలో సభ్యురాలు షమ్మి ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మొత్తం ఏడుగురు మావోయిస్టులు మరణించినట్టు అధికారులు ధృవీకరించారు. వీరి తలలపై లక్షల రివార్డు ఉందని స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో చెబుతోంది.

మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలోని ఐదు జిల్లాల్లో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలో ఐదు జిల్లాలో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. అంతేకాకుండా ఈరోజు కూడా ఏజెన్సీలో నక్సల్స్, పోలీసులకు మధ్య కాల్పులు జరిగినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో ఏజెన్సీలో కాల్పులు జరిగాయని.. ఏడుగురు నక్సలైట్స్ చనిపోయారని తెలిపారు. వీరిలో నలుగురు పురుషులు, ముగ్గరు మహిళలు ఉన్నారన్నారు. వారిని పూర్తిగా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మారేడుమిల్లిలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈఎన్‌కౌంటర్ జరిగినట్లు వెల్లడిరచారు. చనిపోయిన వారిలో జ్యోగారావు అలియాస్ టెక్ శంకర్ ఒక్కరినే గుర్తించామని తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన జ్యోగారావు పదేళ్లుగా మావోగా ఉన్నారని.. ఇతర సమాచారాన్ని త్వరలోనే వెల్లడిస్తామని ఏడీజీ తెలిపారు. డీజీ ఇంకా మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీకి రావాలని మావోయిస్టులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిఘా వర్గాలు వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. నవంబరు 17న కీలకమైన ఆపరేషన్ చేపట్టామని.. నిన్న మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మరో ఐదుగురు ఎన్ కౌంటర్‌లో చనిపోయినట్లు చెప్పారు. వాళ్ల నుంచి సేకరించిన సమాచారంతో ఎక్కడెక్కడ మావోయిస్టులు ఉన్నారని దృష్టి పెట్టామని అడిషనల్ డీజీ వెల్లడిరచారు. ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి యాభై మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎవరికీ ప్రమాదం జరగకుండా ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. ౖరాష్ట్ర చరిత్రలో ఇంతమంది కీలక వ్యక్తులను పట్టుకోవడం ఇదే ప్రథమమన్నారు. కేంద్ర, రాష్ట్ర, ఏరియా, కమిటీ సభ్యులు, ప్లాటూన్ టీంలను పట్టుకున్నట్లు తెలిపారు. వారిని నుంచి వెపన్స్ 45, 272 రౌండ్స్, రెండు మ్యాగజైన్, 750 గ్రాముల వైర్, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. తమ ఫీల్డ్ సిబ్బంది ప్రణాళిక ప్రకారం ఆపరేషన్ పూర్తి చేశారన్నారని.. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఇంటిలిజెన్స్ విభాగం ఈ విషయంలో బాగా పని చేసిందని కొనియాడారు. ముందే సమాచారం వచ్చినప్పటికీ వారిపై నిఘా పెట్టామని.. వారి ఆలోచనలు, కార్యకలాపాలను గమనించినట్లు వివరించారు. అన్నీ సెట్ చేసుకున్నాక ఒకేసారి వారందరినీ పట్టుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది ఇటీవల సరెండర్ అయ్యారని.. వాళ్ల ద్వారా సమాచారం వెళితే ఇబ్బందులు ఉంటాయని మావోలు భావించారన్నారు. అందుకే కొన్ని రోజులు షెల్టర్ తీసుకునేందుకు ఏపీలో పలు ప్రాంతాలను ఎంచుకున్నారనట్లు చెప్పుకొచ్చారు. మళ్లీ సమయం చూసి వాళ్ల ప్రాంతాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని.. మావోల మూవ్‌మెంట్, ప్లాన్లపై ఇతర సమాచారం లేదన్నారు. హిడ్మాను పట్టుకున్నాక చంపామనే ప్రచారంలో నిజం లేదని అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా స్పష్టం చేశారు. మరోవైపు పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు తరలిం

## బంగ్లా న్యాయప్రక్రియ సక్రమంగా లేదు

### హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జోయ్

ఢాకా, నినాదం:

బంగ్లా న్యాయ పక్రియను బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జోయ్ తీవ్రంగా వ్యతిరేకించారు. తన తల్లి పట్ల బంగ్లా సర్కారు సరైన రీతిలో ప్రవర్తించడం లేదన్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జోయ్ మీడియాతో మాట్లాడారు. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనాను అప్పగించాలని ఇటీవల బంగ్లాదేశ్ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో హసీనా కుమారుడు సాజీబ్ మాట్లాడుతూ బంగ్లా న్యాయ పక్రియను ఆయన వ్యతిరేకించారు. తన తల్లి పట్ల బంగ్లా సర్కారు సరైన రీతిలో ప్రవర్తించడం లేదన్నారు. సరిహద్దు వెంట ఉగ్రవాదం పెరుగుతున్నట్లు కూడా సాజీద్ భారత్‌ను హెచ్చరించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్ తన తల్లికి ఆశ్రయం కల్పించినందుకు ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే తన మాతృమూర్తిని చంపేందుకు మిలిటెంట్లు ఎలాన్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. షేక్ హసీనా అప్పగింతపై వచ్చిన అభ్యర్థనను వాజిద్ తిరస్కరించారు. తప్పుడు రీతిలో తన తల్లిపై కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. సుమారు 17 మంది జడ్జీలను తొలగించి విచారణ కొనసాగించారని, పార్లమెంట్ ఆమోదం లేకుండానే చట్టాలను సవరించారని, డిఫెన్స్ అటార్నీలను కోర్టుకు రానివ్వలేదని అన్నారు. అప్పగింత కోసం బంగ్లాదేశ్ చేసిన రిక్వెస్టును భారతీయ అధికారులు తిరస్కరిస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. మా అమ్మ ప్రాణాలను భారత్ రక్షించిందని, ఒకవేళ ఆమె బంగ్లాదేశ్‌ను వీడిచిపెట్టకుంటే, మిలిటెంట్లు ఆమెను చంపేవాళ్లు అని అన్నారు. హసీనా ప్రభుత్వం సమయంలో అరెస్టు చేసిన వేల మంది ఉగ్రవాదులను యూనుస్ ప్రభుత్వం రిలీజ్ చేసినట్లు ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం లష్కరే తోయిబా స్వేచ్ఛగా ఆపరేట్ చేస్తున్నట్లు చెప్పారు. బంగ్లా ఉగ్రవాదం పట్ల ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోందన్నారు.

## ఏటా ధాన్యం కొనుగోళ్లలో తకరారు

### రైతులకు సకాలంలో అందని భరోసా
### పండిరచిన పంటలు అమ్ముకోవడంలో తంటాలు

**హైదరాబాద్, నినాదం:**

ఏటా ధాన్యం కొనుగోళ్ల సమయంలో తకరారు తప్పడం లేదు. రైతులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇప్పుడు రైతుల పక్షాన ఆందోళన చేస్తున్న బిఆర్‌ఎస్, వైకాపాలు తమ హయాంలో లోపాల గురించి మాట్లాడడం లేదు. గతంలో రైతుల ఆందోళనలను తక్కువచేసారు. అందుకే ఎవరు అధికారంలో ఉన్నా పరిస్థితుల్లో మార్పు రావడం లేదు. ఇకపోతే రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కొండంత లక్ష్యం పెట్టుకున్న ప్రభుత్వం కొంటున్నది మాత్రం కొంతే. తేమ, తాలు, రంగుమారిందంటూ కొర్రీలు పెడుతుండటంతో అన్నదాతలు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నారు. ఈ నెలాఖరు నాటికి 40 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకున్నది. కానీ ఇప్పటి వరకు కొనుగోలు చేసింది 15 లక్షల టన్నులు మాత్రమే. వానకాలం ధాన్యం కొనుగోళ్ల ప్రణాళిక ప్రకారం అక్టోబర్‌లో 6.89 లక్షల టన్నులు, నవంబర్‌లో 32.95 లక్షల టన్నులు, డిసెంబర్‌లో 27.03 లక్షల టన్నులు, జనవరిలో 8.12 లక్షల టన్నులు కొనుగోలు చేయాలి. దీని ప్రకారం నవంబర్ నెలాఖరు వరకు 39.84 లక్షల టన్నుల కొనుగోలు చేయాలి. కానీ, 15 లక్షల టన్నులతో సరిపెట్టింది. ఇందులో దొడ్డు ధాన్యం 8 లక్షల టన్నులు కాగా సన్నధాన్యం 7 లక్షల టన్నులు ఉంది. వానకాలం సీజన్‌లో 65.96 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా 159 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని సర్కారు అంచనా వేసింది. ఇందులో 80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకోసం సుమారు రూ. 20 వేల కోట్ల నిధులు అవసరం. సర్కారు వైఖరిని చూస్తుంటే కొనుగోళ్ల లక్ష్యం నెరవేరేనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ధాన్యం కొనుగోలు ప్రారంభించి దాదాపు రెండు నెలలు కావొస్తున్నది. కానీ ఇప్పటికి మొత్తం కేంద్రాలు ప్రారంభించకపోవడం గమనార్హం. ఈ సీజన్‌లో మొత్తం 8,332 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. కానీ ఇప్పటి వరకు 7,300 కేంద్రాలను మాత్రమే ప్రారంభించింది. అంటే ఇంకా వెయ్యికి పైగా కేంద్రాలు ప్రారంభానికి నోచుకోకపోవడం గమనార్హం. ్ౖల తులు తమ ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామంటూ అధికారులు, అటు ప్రభుత్వ పెద్దలు గొప్పగా ప్రకటించారు. కానీ వారి ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. రైతులు తమ ధాన్యం విక్రయించి వారాలు గడుస్తున్నా డబ్బులు అందడంలేదు. ప్రస్తుతం రైతులకు రూ. 2 వేల కోట్లకు పైగా చెల్లింపులు పెండిరగ్‌లో ఉన్నాయి. ధాన్యం కొనుగోళ్లు, చెల్లింపుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

## నిజామాబాద్ టౌన్‌ప్లానింగ్‌లో ఎసిబి సోదాలు

### పలు ఫిర్యాదులు రావడంతో రంగంలోకి ఎసిబి

నిజామాబాద్ : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ భవనంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఉదయం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని వివిధ విభాగాలలో తమ పనుల నిమిత్తం జనాలతో హడావిడిగా ఉన్న సమయంలో ఒక్కసారిగా ఏసీబీ అధికారులు వచ్చి నేరుగా టౌన్ ప్లానింగ్ కార్యాలయంలోకి వెళ్లారు. దీంతో ఏం జరిగిందోనని అధికారులు, సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై పలు ఆరోపణలు రావడంతో ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. టౌన్ ప్లానింగ్ విభాగంలో పలువురు సిబ్బంది పై పలు ఫిర్యాదులు రావడంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించినట్లు సమాచారం. కాగా, టౌన్ ఎలానింగ్ కార్యాలయంలో ఏసీబీ బృందం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పూర్తి సమాచారం తనిఖీల అనంతరం వెల్లడిస్తామని ఏసీబీ అధికారి పేర్కొన్నారు.

# దళారులు ఎవరు? కొనుగోలు కేంద్రాల వ్యవస్థపై రైతుల గందరగోళం.!

### సహకార సంఘాల మాటున దళారీ వ్యవస్థ పరాకాష్ట...ఐకేపీకే కొనుగోలు బాధ్యతలు ఇవ్వాలని డిమాండ్

దేశానికి అన్నం పెట్టే రైతన్న నేడు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దే దారుణంగా దోపిడీకి గురవుతున్నాడు. ఆరుగాలం శ్రమించి, అప్పులు చేసి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కళ్లాలకు తీసుకొచ్చిన రైతన్నకు, ప్రస్తుతం డీసీఎంఎస్ (DCMS), పీఏసీఎస్ (PACS) వంటి రైతు సహకార సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న కొనుగోలు విధానం శాపంగా మారింది. ఈ వ్యవస్థ రైస్ మిల్లర్లతో కుమ్మక్కై, తరుగు పేరుతో కనీసం క్వింటాల్‌కు 3 నుంచి 5 కిలోల వరకు కోత విధిస్తూ, రైతులను నిస్సిగ్గుగా నిలువుదోపిడీ చేస్తున్నారని నిర్మల్ జిల్లా రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### డీసీఎంఎస్, పీఏసీఎస్‌లే పరోక్ష దళారులు

ప్రభుత్వం పేరుకే 'దళారులకు ధాన్యం అమ్మవద్దు' అంటూ విస్తృతంగా ప్రచారం చేస్తుంటే, క్షేత్ర స్థాయిలో ఈ సహకార సంఘాల సిబ్బంది, రైస్ మిల్లర్లతో కలిసి సృష్టిస్తున్న ఈ 'కలర్ వ్యవస్థ' (కొనుగోలు కేంద్రాల ద్వారా జరిగే అనధికారిక కటింగ్ వ్యవస్థ) నిజమైన దళారీ వ్యవస్థ కంటే ప్రమాదకరంగా మారింది. రైస్ మిల్లర్లు చెప్పినట్టు వినకపోతే ధాన్యాన్ని తీసుకోవడం లేదని, ప్రభుత్వ కేంద్రాలలో నాణ్యత, తేమ పేరు చెప్పి అడ్డగోలుగా కట్ చేసి, రైతులకు చెందాల్సిన డబ్బును వీరే తరుగు పేరుతో దోచుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. ఈ ధోరణి చూస్తుంటే డీసీఎంఎస్, పీఏసీఎస్ సంస్థలే కేవలం రైస్ మిల్లర్లకు లాభాలు చేకూర్చే ఏజెంట్లుగా, పరోక్ష దళారులుగా పనిచేస్తున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం, నాణ్యత, తేమ ప్రమాణాలు సరిగ్గా ఉన్న ధాన్యాన్ని పూర్తి మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. అయితే, కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల ప్రతినిధులు, సహకార సంఘాల సిబ్బంది కలిసి ఉద్దేశపూర్వకంగా ప్రమాణాల పేరు చెప్పి, రైతుల్లో భయాన్ని సృష్టిస్తున్నారు. 'మీ ధాన్యంలో తేమ ఎక్కువ ఉంది', 'పొల్లు ఉంది', 'మిల్లుకు తీసుకురావాలంటే ఇంత కటింగ్ తప్పదు' అంటూ రైతులను బెదిరిస్తున్నారు. దీంతో, పంటను తిరిగి తీసుకెళ్లేందుకు రవాణా ఖర్చులు భరించలేక, తరుగుకు ఒప్పుకోవడం రైతులకు అనివార్యంగా మారుతోంది. ఇది పూర్తిగా వ్యవస్థీకృతమైన మోసమని, రైతు పట్ల ప్రభుత్వ యంత్రాంగం మరియు సహకార సంస్థల నిర్లక్ష్యానికి ఇది పరాకాష్ట అని రైతు నాయకులు మండిపడుతున్నారు.

### ఐకేపీ వ్యవస్థే పరిష్కారం

రైతులను మరింత కలవరపరిచే అంశం ఏమిటంటే, గతంలో ఐకేపీ (IKP – ఇందిరా క్రాంతి పథకం) కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరిగినప్పుడు ఈ స్థాయిలో కట్టింగ్ లేదా దోపిడీ జరగలేదు. ఐకేపీ కేంద్రాలు స్వయం సహాయక సంఘాల (Self Help Groups) ఆధ్వర్యంలో నడుస్తాయి. ఇవి రాజకీయ ఒత్తిళ్లకు లేదా మిల్లర్ల ప్రభావానికి దూరంగా, మరింత బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనిచేస్తాయనే బలమైన విశ్వాసం రైతుల్లో ఉంది. కానీ, ప్రస్తుతం కొనుగోలు బాధ్యతలను స్వీకరించిన డీసీఎంఎస్, పీఏసీఎస్ సంస్థలు రాజకీయ ప్రభావంతో నడుస్తున్నాయని, ఈ సంస్థలు రైస్ మిల్లర్లతో రహస్యంగా కుమ్మక్కై ధాన్యం నాణ్యత తనిఖీ పేరుతో ఉద్దేశ పూర్వకంగా ఎక్కువ తరుగు విధించి, ఆ నష్టాన్ని రైతుల నెత్తిన మోపుతున్నారని రైతులు మొరపెట్టుకుంటున్నారు. ఫలితంగా క్వింటాల్‌కు కనీస మద్దతు ధరలో రూ. 80 నుంచి రూ. 100 వరకు నష్టపోతున్నామని రైతులు చెబుతున్నారు.

### ప్రభుత్వం పునరాలోచించాల్సిందే

ఈ రైతు సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తే పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతుందనే విషయం రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు స్పష్టంగా తెలిసినా, మళ్లీ అవే సంస్థలకు కొనుగోలు బాధ్యతలు అప్పగించడం వెనుక ఉన్న మతలబు ఏమిటనే దానిపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు న్యాయం జరగాలంటే, దోపిడీకి అవకాశం లేని, పారదర్శకమైన ఐకేపీ కేంద్రాలకే ధాన్యం కొనుగోలు బాధ్యతలను తిరిగి అప్పగించాలి. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే పునరాలోచన చేయాలి. లేదంటే, అంతులేని కష్టంతో పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా నిలువుదోపిడీకి గురికావాల్సి వస్తుందని, ఈ దోపిడీని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, రాస్తారోకోలు చేపడతామని రైతులు హెచ్చరిస్తున్నారు.



### దళారులు ఎవరు? గందరగోళంలో అన్నదాత

అయినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా మారింది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో కటింగ్ జరుగుతుండటంతో, "నిజానికి మాకు ప్రభుత్వం చెల్లించే డబ్బును వీరే తరుగు పేరుతో దోచుకుంటున్నారు. అందుకే ఇప్పుడు మాకు అసలు దళారులు ఎవరు? డీసీఎంఎస్, పీఏసీఎస్ కౌంటర్‌లోని సిబ్బందా లేక రైస్ మిల్లర్లా అనే కన్ఫ్యూజన్ మొదలైంది. ప్రభుత్వం మమ్మల్ని దళారుల చేతుల్లోకి తోసి వేసింది" అని రైతులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. దోపిడీ జరుగుతుందనే విషయం తెలుసుకున్న ప్రభుత్వం, వెంటనే జోక్యం చేసుకుని, రైతులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**

## రాష్ట్రంలో పెరుగుతున్న చలితీవ్రత

### ఏజెన్సీలో మరింత పడిపోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, నినాదం:

రాష్ట్రంలో చలిగాలుల తీవ్ర పెరుగుతోంది. దీనికితోడు రాత్రపూట చలి పెరిగింది. ఏజెన్సీ జిల్లాల్లో చలి పంజావిసురుతోంది. కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణశాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్‌లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు పేర్కొన్నది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాలతో పాటు మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్`యూలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడిరచింది. రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరించారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉన్నదని ప్రకటించింది. దీని ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని వెల్లడిరచింది. ఇది వాయుగుండంగా మారే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 24 నుంచి 27వరకు తెలంగాణ, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. చలికి వర్షాలు తోడైతే ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలుంటాయని.. చిన్నారులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

# దాన ధర్మాలకు ఉద్దిష్టమైనది కార్తీక అమావాస్య

**కార్తీక మాసం అమావాస్యను అఘన అమావాస్య, భౌమవతి అమావాస్య అంటారు. హిందూ పంచాంగం ప్రకారం కార్తీక బహుళ అమావాస్యతో కార్తీక మాసం పూర్తవుతుంది. హిందూ సంప్రదాయంలో ఇది అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతుంది. ఈ రోజు పూర్వీకులను స్మరించు కోవడం, దేవతలకు పూజలు చేయడం ముఖ్యమైన ఆచారం. కార్తీక అమావాస్య విశ్వాసాల ప్రకారం, ఈ రోజు నిర్వహించే పూజలు, దానధర్మాలు భక్తులకు ఆధ్యాత్మిక శ్రేయస్సును అందిస్తాయి.**

ఈ రోజున పితృదేవతలకు తర్పణం చేయడం అత్యంత ముఖ్యమైన పూజగా భావిస్తారు. పూర్వీకులకు తర్పణం అందించడం ద్వారా వారి ఆశీర్వాదం లభిస్తుందని నమ్మకం. ఈ పూజ ద్వారా పితృ ఋణం నుంచి విముక్తి పొందవచ్చని శాస్త్రాలు పేర్కొంటాయి.కార్తీక అమావాస్య రోజున శివుడు, విష్ణువు, లక్ష్మీదేవి వంటి దేవతలను పూజించడం ప్రత్యేకమైనదిగా భావిస్తారు. శివలింగానికి కార్తీక దీపం వెలిగించడం, విష్ణుమూర్తిని పూజించడం ద్వారా ఆధ్యాత్మిక క్షేమం లభిస్తుందని విశ్వాసం.ఈ రోజున పేదలకు ఆహారం, బట్టలు, ఇతర వస్తువులు దానం చేయడం పుణ్య కార్యంగా భావించ బడుతుంది. దానం వల్ల కర్మ ఫలితాలు మంచిగా ఉంటాయని హిందూ ధర్మంలో పేర్కొన్నారు.కొంతమంది భక్తులు ఉపవాసం ఉండి, ఆధ్యాత్మిక శ్రద్ధతో పూజలు నిర్వహిస్తారు. ఉపవాసం ద్వారా శరీర శుద్ధి, మనస్సు ప్రశాంతత లభిస్తాయని విశ్వాసం.

భక్తులు కార్తీక అమావాస్య ఉదయం లేవగానే గంగ, గోదావరి, కృష్ణ వంటి పవిత్ర నదుల్లో స్నానం చేయడం మంచి ఫలితాలను అందిస్తుందని నమ్ముతారు. పవిత్ర స్నానం వల్ల శారీరక, ఆధ్యాత్మిక శుద్ధి కలుగుతుందని విశ్వాసం.భక్తులు ఇంట్లోనే లేదా దేవాలయాలకు వెళ్లి శివుడు, విష్ణువు, లక్ష్మీదేవి వంటి దేవతలను పూజిస్తారు. పూజలో దీపారాధన, నైవేద్యం సమర్పించడం విశేష ఫలితాలను అందిస్తుందని నమ్మకం.పితృదేవతలకు తర్పణం చేయడం ద్వారా వారి ఆశీర్వాదం పొందవచ్చని భావించబడుతుంది. ఈ తర్పణం నదీ తీరాల వద్ద లేదా ఇంట్లోనే చేయవచ్చు.భక్తులు పేదలకు అన్నదానం, వస్త్రదానం చేయడం ద్వారా పుణ్యం సంపాదిస్తారు. దీనివల్ల కర్మఫలాలు శ్రేయస్సు కదిలిస్తాయని నమ్మకం.సాయంత్రం సమయంలో ఇంటి వద్ద లేదా దేవాలయాలలో దీపాలు వెలిగించడం ఎంతో విశేషం. దీపాలు





వెలిగించడం ద్వారా చీకటి తొలగిపోవడం, ఆధ్యాత్మిక జ్ఞానం ప్రసాదించడం అనగా భావిస్తారు.

కార్తీక అమావాస్య రోజున భక్తులు ఉపవాసం ఉంటారు. ఉపవాసంతో పాటు సాంప్రదాయ పూజలు చేస్తారు. శివుని పూజలో బిల్వ దళాలు సమర్పించడం, దీపం వెలిగించడం ముఖ్యమైన ఆచారం. ఉపవాసం శారీరక ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా, మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని నమ్మకం.పురాణాల ప్రకారం, కార్తీక మాసం శివుడికి అత్యంత ప్రీతికరమైనది. కార్తీక అమావాస్య రోజున శివుడు భక్తులకు అనుగ్రహం చేస్తాడని విశ్వాసం. అంతేగాక, కార్తీక మాసంలో దీపాలు వెలిగించడం వల్ల బ్రహ్మాండ శక్తుల అనుగ్రహం లభిస్తుందని చెబుతారు.కార్తీక అమావాస్య రోజున పూజలు, తర్పణం, దానాలు చేయడం వల్ల పాప విముక్తి లభిస్తుందని, పితృదేవతల కృపతో కుటుంబానికి శ్రేయస్సు కలుగుతుందని నమ్మకం. దీపారాధన ద్వారా ఆధ్యాత్మిక శక్తి పెరిగి, జ్ఞానం వెలుగుతుంది. ఆధ్యాత్మికమైన దీపారాధన, పితృ తర్పణం ద్వారా జీవితంలో సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# ఆకుపచ్చ ఆహారాలను... రోజూ తినండి

**ఆకుకూరలు, కూరగాయలతోపాటు పలు ఇతర ఆహారాలు కూడా ఆకుపచ్చ రంగులో ఉంటాయ న్న సంగతి అందరికీ తెలిసిందే. ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాలను పోషకాలకు గనిగా చెబుతుం టారు. ఈ ఆహారాల్లో అనేక పోషకాలు ఉంటా యి. ముఖ్యంగా అనేక రకాల విటమిన్లు, మినర ల్స్, ఫైబర్, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ ఆహారాల్లో క్లోరోఫిల్ అనే వర్ణ ద్రవ్యం కూడా ఎక్కువగానే ఉంటుంది. అందుకనే అవి ఆకుపచ్చ రంగులో ఉంటాయి. అయితే ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారా లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనా లను పొందవచ్చు. ఇవి మన శరీరానికి పోషణను, శక్తిని అందిస్తాయి. జీవక్రియలు సక్రమంగా నిర్వహించబ డేలా చూస్తాయి. మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి.**



**ఎముకల దృఢత్వానికి..**

ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాల్లో పాలకూర ఒకటి. ఇందులో ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ ఎ, ఐరన్, లుటీన్ అధికంగా ఉంటాయి. పాలకూరను తింటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుం టాయి. పాలకూరలో ఉండే విటమిన్ కె, క్యాల్షియం ఎముకలకు మేలు చేస్తాయి. ఇందులో ఉండే లుటీన్, జియాజాంతిన్ అనే పోషకాలు కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కళ్లలో శుక్లాలు ఏర్పడకుండా చూస్తా యి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. అలాగే ఆకుపచ్చని ఆహారాల్లో బ్రోకలీ కూడా ఒకటి. ఇది చూసేందుకు అచ్చం కాలిఫ్లవర్ లా ఉంటుంది. కానీ అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో విటమిన్లు సి, కెలతోపాటు ఫైబర్, సల్ఫోరాఫేన్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తాయి. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు.

**కొలెస్ట్రాల్ స్థాయిలకు..**

అవకాడోలు కూడా ఆకుపచ్చ రంగులో ఉంటాయి. వీటిల్లో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. అలాగే వీటిల్లో పొటాషియం, విటమిన్ కె, ఫోలేట్ అధికంగా ఉంటాయి. అవకాడోలను తినడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే ఆకుపచ్చ రంగులో ఉండే గ్రీన్ టీని కూడా రోజూ తీసుకోవాలి. ఇందులో పాలిఫినాల్స్, ఎల్-థియానైన్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందువల్ల గ్రీన్ టీని సేవిస్తుంటే మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**పెద్ద పేగు ఆరోగ్యానికి..**

ఇక ఆకుపచ్చ రంగులో ఉండే బీన్స్, అదే రంగులో ఉండే అలసందలను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. వీటిల్లో ఫైబర్‌తోపాటు విటమిన్లు కె, సి, మాంగనీస్ అధికంగా ఉంటాయి. కనుక వీటిని తింటే పెద్ద పేగు ఆరోగ్యంగా ఉంటుంది. వీటిల్లో ఉండే సిలికాన్ వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కివి పండ్లను కూడా తినవచ్చు. ఇవి కూడా ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఈ పండ్లలో విటమిన్లు సి, కె, ఫైబర్, సెరొటోనిన్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఏర్పడదు. నిద్ర లేమి తగ్గుతుంది. పడుకున్న వెంటనే గాఢంగా నిద్రిస్తారు. ఇలా ఆకు పచ్చ రంగులో ఉండే ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# మీకు యాక్టివేటెడ్ చార్ కోల్ అంటే ఏమిటో తెలుసా..?



**పూర్వం ప్రజలు బొగ్గులతో దంతాలను తోముకునే వారన్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా బొగ్గును పాత్రలను శుభ్రం చేసేందుకు కూడా ఉపయోగించేవారు. అయితే ఇప్పుడు బొగ్గు దాదాపుగా లభించట్లేదు. అందరూ వంట గ్యాస్‌ను వాడుతున్నారు. కనుక బొగ్గు రావడం లేదు. కానీ ప్రస్తుతం మార్కెట్‌లో మనకు యాక్టివేటెడ్ చార్ కోల్ అని లభిస్తుంది.**

**దీన్ని కొందరు వినే ఉంటారు. దీన్ని ఎక్కువగా మెడిసిన్లను, సౌందర్య సాధన ఉత్పత్తులను తయారు చేసేందుకు ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం కొన్ని కంపెనీలు తమ టూత్ పేస్ట్‌లలోనూ చార్ కోల్‌ను అందిస్తున్నాయి. అయితే వాస్తవానికి చార్ కోల్ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది మనకు మార్కెట్‌లో పొడి, ట్యాబ్లెట్ల రూపంలో లభిస్తుంది. దీన్ని బాహ్యంగా ఉపయోగించవచ్చు. లేదా అంతర్గతంగా కూడా తీసుకోవచ్చు. యాక్టివేటెడ్ చార్ కోల్‌తో మనకు అనేక లాభాలు కలుగుతాయి. దీంతో పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు.**

**జీర్ణ సమస్యలకు..**

యాక్టివేటెడ్ చార్ కోల్ అంటే కర్రలను కాల్చడం వల్ల ఏర్పడే బొగ్గు. కానీ దీన్ని మనకు నేరుగా విక్రయించరు. చార్ కోల్‌ను తయారు చేసిన తరువాత శుభ్రం చేసి మనకు ప్యాక్‌లలో అందిస్తారు. యాక్టివేటెడ్ చార్ కోల్‌ను చార్ కోల్ అని సింపుల్‌గా కూడా పిలుస్తారు. కొందరు దీన్ని కొబ్బరి టెంకలు లేదా పొట్టును కాల్చి దాంతో వచ్చే బొగ్గు ద్వారా తయారు చేస్తారు. అయితే ఏ పదార్థం ఉపయోగించినా కూడా చార్ కోల్ ఒకటే విధంగా ఏర్పడుతుంది. ఇక చార్ కోల్‌తో దంతాలను తోముకోవడం వల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియ నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. చార్ కోల్‌కు చెందిన ట్యాబ్లెట్లు మనకు ఆన్ లైన్‌లో, మెడికల్ షాపుల్లో లభిస్తాయి. వీటిని పోషకాహార నిపుణులు లేదా వైద్యుల సూచన మేరకు తీసుకోవచ్చు. సాధారణంగా వీటిని రోజుకు 500 మిల్లీగ్రాముల మోతాదులో తీసుకుంటారు. ఈ ట్యాబ్లెట్లను వాడడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది.

**వ్యర్థాలను బయటకు పంపేందుకు..**

ఫుడ్ పాయిజనింగ్ అయిన వారు యాక్టివేటెడ్ చార్ కోల్‌ను వాడితే ఎంతో ఫలితం ఉంటుంది. సాధారణంగా కొన్ని సార్లు మనకు మనం తాగే ద్రవాలు, తినే ఆహారం కారణంగా ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. అలాంటప్పుడు యాక్టివేటెడ్ చార్ కోల్ ను తీసుకుంటే ఫలితం ఉంటుంది. దీని వల్ల పొట్టలో ఉండే అసౌకర్యం కూడా తొలగిపోతుంది. యాక్టివేటెడ్ చార్ కోల్‌ను తీసుకుంటుంటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు వెళ్లిపోతాయి. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బాడీ డిటాక్స్ అవుతుంది. మద్యం విపరీతంగా సేవించడం వల్ల వచ్చే హ్యాంగోవర్ సమస్యను చార్ కోల్ తగ్గిస్తుంది. హ్యాంగోవర్ ఉన్నవారు యాక్టివేటెడ్ చార్ కోల్‌ను తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది.

**చర్మ సమస్యలకు..**

పురుగులు, కీటకాలు కుట్టిన చోట కొబ్బరినూనెలో యాక్టివేటెడ్ చార్ కోల్‌ను కలిపి రాయాలి. దీంతో మంట, దురద, నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అన్ని రకాల చర్మ సమస్యలకు కూడా చార్ కోల్‌ను ఉపయోగించవచ్చు. దీన్ని పలు రకాల ఫేస్ ప్యాక్‌లలోనూ వాడవచ్చు. దీన్ని వాడడం వల్ల చర్మంపై ఉండే మృత కణాలు తొలగిపోతాయి. చర్మం తేమగా, మృదువుగా మారుతుంది. కాంతివంతంగా కనిపిస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. యాక్టివేటెడ్ చార్ కోల్‌ను వాడడం వల్ల ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు సైతం తగ్గిపోతాయి.




## జస్ట్ రూ.100 ఇస్తే చాలు.. మీకు 50 వేలు ఇస్తారు.. ఎక్కడో తెలుసా..?

అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా భారత కరెన్సీ రోజురోజుకు పడిపోతుంది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే ఇండియన్ రూపీ విలువ తగ్గుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక సంక్షోభం కారణంగా రూపాయి విలువ తగ్గుతోంది.

ఇలాంటి తరుణంలో ఒక రూపాయి విలువ అక్కడ ఏకంగా రూ.500 పలుకుతోంది. అందేంటని ఆలోచిస్తున్నారా? అవును ఇది నిజమే.రాజకీయ అనుశ్చితి, ఆర్థిక ఆంక్షల కారణంగా ఇరాన్ కరెన్సీ ప్రపంచంలోనే ప్రస్తుతం అత్యంత తక్కువ విలువ చేస్తోంది. ఆ దేశ చరిత్రలోనే కరెన్సీ ఇంతలా తగ్గడం ఒక రికార్డ్‌గా చెబుతున్నారు. ఇరాన్ కరెన్సీని ఇరానియన్ రియాల్‌గా పిలుస్తారు. భౌగోళిక పరిస్థితులు, ద్రవ్యోల్బణం తగ్గుదల, ఆర్థిక ఆంక్షలు కారణంగా




ఇరాన్‌లో ఈ సంవత్సరం మధ్య నాటికే ఒక ఇండియన్ రూపీ విలువ రూ.490 నుంచి రూ.500 రియాల్స్‌గా ఉంది. నవంబర్ 19 నాటికి ఈ విలువ ఒక రూపీకి 476.01 ఇరానీ రియాల్‌గా ఉంది. అంటే అక్కడ రూ.100కు 50 వేలు ఇస్తారు.

ఇప్పుడు మీరు రూ.10 వేలతో ఇరాన్‌కు వెళితే అక్కడ మీరు రాజులా బ్రతకవచ్చున్నమాట. అక్కడ మీరు ఫైవ్ స్టార్ హోటల్‌లో ఉంటే రూ.7 వేలు ఖర్చవుతుంది. అదే మిడ్ రేంజ్ హోటల్లో బస చేస్తే రూ.2 వేలు లేదా రూ.4 వేలు ఉంటుంది.

ప్రపంచంలోనే ఇరాన్ ఎక్కువగా ఆయిల్‌ను ఉత్పత్తి చేస్తుంది. కానీ కొన్నేళ్లుగా అమెరికా విధించిన ఆంక్షల కారణంగా ఇరాన్ ఎకానమీ పాతాళానికి పడిపోయింది. దీని కారణంగా ఇతర దేశాలు ఇరాన్ నుంచి ఆయిల్‌ను కొనుగోలు చేయడం నిలిపివేశాయి. దీంతో 2012 నుంచి ఇరాన్ కరెన్సీ భారీగా తగ్గుతూ వస్తుంది. ఈ పరిస్థితుల్లో ధరలు పెరగడంతో అక్కడ సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ఇరాన్‌లో యూఎస్ డాలర్‌పై నిషేధం విధించారు. డాలర్ వాడటం అక్కడ నేరంగా పరిగణిస్తారు.

## బంగారం ధరలు మారబోతున్నాయి.. ! 2026లో గోల్డ్ రేట్స్‌పై నిపుణుల అంచనా..

గత కొన్ని రోజులుగా బంగారం ధర హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ఇంతలో, పెళ్లిళ్ల సీజన్ వచ్చేసింది. పేదలకు అందని ద్రాక్షగా మారిన బంగారం.. ఇప్పుడు మధ్యతరగతి వారికి కూడా నగలు కొనడం కష్టంగా మారుతోంది.

ఈ సంవత్సరం పెట్టుబడి బంగారం కొనుగోలు ,, ఆభరణాల కొనుగోళ్ల కంటే బలంగా ఉన్నాయి. ఈ మేరకు వచ్చే 2026లో భారతదేశంలో బంగారం ధరను లెక్కిస్తున్నారు మార్కెట్ వర్గాలు. రాబోయే నెలల్లో బంగారం ధరలో మరో గణనీయమైన పెరుగుదల ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.

ఈ యేడు వేసవి కాలంలో బంగారం అమ్మకాలు బాగున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఆ తర్వాత సుమారు 10 నుండి 15 వరకు అమ్మకాలు జరిగాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఆ తరువాత రోజుల తరబడి




మాంద్యం కొనసాగిందని అంటున్నారు. ఇంతలో, మార్కెట్లో డిమాండ్ మళ్లీ పెరగడం ప్రారంభమైంది.

పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో ఆభరణాల కొనుగోళ్లు మళ్లీ పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా ఆభరణాల కొనుగోళ్లు మళ్లీ పుంజుకుంటాయని అంటున్నారు.

గత వేసవిలో 40 నుండి 50 శాతం మంది వినియోగదారులు పాత బంగారు ఆభరణాలను కొత్త ఆభరణాలతో మార్పిడి చేసుకున్నట్టుగా చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రస్తుత కాలంలో ఈ వాటా 20 నుండి 25 శాతం ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం ప్రజలు సాధారణ బంగారు ఆభరణాల కంటే వజ్రాల ఆభరణాలను ఇష్టపడుతున్నారని చెబుతున్నారు.. భవిష్యత్తులో బంగారం ధర, ప్రపంచ కొనుగోళ్లు, దేశీయ డిమాండ్ మేరకు హెచ్చు తగ్గులు ఉంటాయని అంటున్నారు. రాబోయే నెలలు పెట్టుబడిదారులకు, కొనుగోలుదారులకు ముఖ్యమైనవి అంటున్నారు కొందరు మార్కెట్ విశ్లేషకులు.

## 21వ విడతకు ముందు 70 లక్షల మంది రైతుల పేర్లను తొలగించిన కేంద్రం.. ఎందుకో తెలుసా?

PM-KISAN లక్షలాది మంది రైతుల ఎన్నో రోజుల నిరీక్షణ ఈరోజుతో ముగిసింది. పీఎం కిసాన్ 21వ విడత రైతుల ఖాతాల్లో జమ చేసింది కేంద్రం. తమిళనాడులోని కోయంబత్తూరులో 9 కోట్లకు పైగా రైతులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం PM-KISAN పథకం తదుపరి విడతను విడుదల చేశారు. దేశవ్యాప్తంగా అర్హత కలిగిన రైతులకు తదుపరి విడత బదిలీ చేయనున్నట్లు వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న తెలిపారు.అయితే ముఖ్యంగా పీఎం కిసాన్ జాబితా నుండి 7 మిలియన్ల మంది రైతుల పేర్లు తొలగించింది కేంద్రం.

**PM-KISAN ప్రయోజనాలను ఎలా పొందాలి?**

PM-KISAN పథకం కింద కేంద్ర ప్రభుత్వం రైతులకు సంవత్సరానికి రూ.6,000 అందిస్తుంది. ఈ మొత్తాన్ని ప్రతి నాలుగు నెలలకు రూ.2,000 చొప్పున మూడు విడతలుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ చేస్తుంది కేంద్రం.

**70 లక్షల రైతుల పేర్లను ఎందుకుతొలగించారు?**

21వ విడతకు అర్హులైన రైతుల సంఖ్య దాదాపు 7 మిలియన్లు తగ్గింది. ఈ పథకానికి అనర్హులైన రైతులను గుర్తించడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న కఠినమైన ప్రచారం దీనికి కారణం. అనర్హులుగా ఉన్న రైతులను గుర్తించి పీఎం కిసాన్ జాబితా నుంచి తొలగించింది కేంద్రం. ఈ జాబితా నుంచి సుమారు 70 లక్షల మందిని తొలగించింది.

**ఈ పథకానికి ఎవరు అర్హులు కాదు:**

పీఎం కిసాన్ మార్గదర్శకాల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధిదారులను గుర్తిస్తాయి. ఆదాయ పరిమితి పరిధిలోకి రాని రైతులు, ఆదాయపు పన్ను



చెల్లించేవారు, ప్రభుత్వ ఉద్యోగులు, ఎన్నికైన ప్రతినిధులు, రూ.10,000 లేదా అంతకంటే ఎక్కువ నెలవారీ పెన్షన్ పొందుతున్నవారు వీరిలో ఉన్నారు. PM-KISAN పథకం ప్రయోజనాలను అర్హత కలిగిన రైతులు మాత్రమే పొందేలా చూడటం కేంద్రం లక్ష్యం.

**ప్రభుత్వ ఉద్యోగులు**

ఎన్నికైన ప్రజాప్రతినిధులు నెలకు రూ.10వేల పెన్షన్ పొందేవారురాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, ప్రస్తుత, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు, ఛైర్ పర్సన్స్‌కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులుస్థానిక సంస్థల్లో పనిచేస్తున్న అలాగే మాజీ ఉద్యోగులుడాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, ఛార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్ట్ వంటి నిపుణులుఒకే కుటుంబంలో ఇద్దరు (భార్యాభర్తలు)ఇలాంటి వ్యక్తులు పీఎం కిసాన్ పథకం ప్రయోజనం పొందేందుకు అనర్హులు.

## కేవలం రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే రూ.3 కోట్లు..


**పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు పొదుపు చేయాలని ప్రతీఒక్క తల్లిదండ్రులకు ఉంటుంది. తమ విలాసాలను కూడా పక్కన పెట్టి పిల్లల చదువులు, వారి భవిష్యత్తు అవసరాల కోసం పేరెంట్స్ నిరంతరం ఆలోచిస్తూ ఉంటారు. పిల్లలు ఫైనాన్షియల్‌గా ఇబ్బంది పడవద్దని వారి కోసం మనీ కూడబెట్టుకుంటూ ఉంటారు. పిల్లల పేరుపై ఫిక్స్ డ్ డిపాజిట్ చేయడం లేదా పిల్లల కోసం ప్రత్యేకంగా ఉన్న పోస్టల్ స్కీమ్స్, బ్యాంక్ స్కీమ్స్, కేంద్ర ప్రభుత్వం పథకాల్లో తల్లిదండ్రులు డబ్బులు ఇన్వెస్ట్‌మెంట్ చేస్తూ ఉంటారు. అలాంటివారి కోసం ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్‌లో పిల్లల కోసం ప్రత్యేక ప్లాన్ అందుబాటులోకి వచ్చింది.**

పిల్లల భవిష్యత్తు అవసరాల కోసం డబ్బులు పొదుపు చేయాలనుకునేవారికి ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ చిల్డ్రన్స్ ప్లాన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ICICI ప్రుడెన్షియల్ చిల్డ్రన్స్ మ్యూచువల్ ఫండ్‌లో లాంగ్ టైమ్ ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే పిల్లల చదువులు లేదా వారి భవిష్యత్ ప్రణాళికలకు బాగా ఉపయోగపడు తుంది. కేవలం పిల్లల కోసమే ప్రత్యేకంగా ఈ ఫండ్‌ను రూపొందించారు. ఇందులో పెట్టుబడి పెడితే మంచి రిటర్న్స్ వస్తాయి. ఐదు సంవత్సరాల లాక్-ఇన్ పిరియడ్ లేదా పిల్లలు పెద్దవారు అయ్యేవరకు ఏది ముందు అయితే అది ఈ ఫండ్‌కు వర్తిస్తుంది. ఈక్విటీ లేదా డెట్ ఆప్షన్లతో ఈ ఫండ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు.

పిల్లలు పుట్టినప్పుడు రూ.10 లక్షలు ఈ ఫండ్‌లో పెట్టుబడి పెడితే.. వారికి 24 సంవత్సరాలు వచ్చినప్పుడు రూ.3 కోట్ల వరకు బెనిఫిట్ లభిస్తుంది. ఉదాహరణకు ఆగస్ట్ 31,2001న రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే.. అది క్రమక్రమంగా పెరుగుతూ అక్టోబర్ 31, 2025 నాటికి రూ.3.3 కోట్లు అయ్యే అవకాశం ఉంటుంది. ఈ ఫండ్ 15.58% వార్షిక రాబడిని రాబడుతుంది. తల్లిదండ్రులు ఎంత త్వరగా పిల్లలు పుట్టిన వెంటనే ఈ ఫండ్‌లో చేరితే ఎక్కువ బెనిఫిట్ జరుగుతుంది. పిల్లలు ఉన్నత చదువులకు చేరుకునే సమయానికి ఈ డబ్బులు చేతికి అందుతాయి. ఇంత డబ్బు చేతికి అందాలంటే ఆర్థిక క్రమశిక్షణ, నెలవారీ పెట్టుబడి తప్పనిసరిగా ఉండాలి. అద్భుత అవకాశం.. కేవలం రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే రూ.3 కోట్లు..

పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు పొదుపు చేయాలని ప్రతీఒక్క తల్లిదండ్రులకు ఉంటుంది. తమ విలాసాలను కూడా పక్కన పెట్టి పిల్లల చదువులు, వారి భవిష్యత్తు అవసరాల కోసం పేరెంట్స్ నిరంతరం ఆలోచిస్తూ ఉంటారు.

పిల్లలు ఫైనాన్షియల్‌గా ఇబ్బంది పడవద్దని వారి కోసం మనీ కూడబెట్టుకుంటూ ఉంటారు. పిల్లల పేరుపై ఫిక్స్ డ్ డిపాజిట్ చేయడం లేదా పిల్లల కోసం ప్రత్యేకంగా ఉన్న పోస్టల్ స్కీమ్స్,



బ్యాంక్ స్కీమ్స్, కేంద్ర ప్రభుత్వం పథకాల్లో తల్లిదండ్రులు డబ్బులు ఇన్వెస్ట్‌మెంట్ చేస్తూ ఉంటారు. అలాంటివారి కోసం ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్‌లో పిల్లల కోసం ప్రత్యేక ప్లాన్ అందుబాటులోకి వచ్చింది.

పిల్లల భవిష్యత్తు అవసరాల కోసం డబ్బులు పొదుపు చేయాలనుకునేవారికి ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ చిల్డ్రన్స్ ప్లాన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ICICI ప్రుడెన్షియల్ చిల్డ్రన్స్ మ్యూచువల్ ఫండ్‌లో లాంగ్ టైమ్ ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే పిల్లల చదువులు లేదా వారి భవిష్యత్ ప్రణాళికలకు బాగా ఉపయోగపడు తుంది. కేవలం పిల్లల కోసమే ప్రత్యేకంగా ఈ ఫండ్‌ను రూపొందించారు. ఇందులో పెట్టుబడి పెడితే మంచి రిటర్న్స్ వస్తాయి. ఐదు సంవత్సరాల లాక్-ఇన్ పిరియడ్ లేదా పిల్లలు పెద్దవారు అయ్యేవరకు ఏది ముందు అయితే అది ఈ ఫండ్‌కు వర్తిస్తుంది. ఈక్విటీ లేదా డెట్ ఆప్షన్లతో ఈ ఫండ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు.

పిల్లలు పుట్టినప్పుడు రూ.10 లక్షలు ఈ ఫండ్‌లో పెట్టుబడి పెడితే.. వారికి 24 సంవత్సరాలు వచ్చినప్పుడు రూ.3 కోట్ల వరకు బెనిఫిట్ లభిస్తుంది. ఉదాహరణకు ఆగస్ట్ 31,2001న రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే.. అది క్రమక్రమంగా పెరుగుతూ అక్టోబర్ 31,2025 నాటికి రూ.3.3 కోట్లు అయ్యే అవకాశం ఉంటుంది. ఈ ఫండ్ 15.58% వార్షిక రాబడిని రాబడుతుంది. తల్లిదండ్రులు ఎంత త్వరగా పిల్లలు పుట్టిన వెంటనే ఈ ఫండ్‌లో చేరితే ఎక్కువ బెనిఫిట్ జరుగుతుంది. పిల్లలు ఉన్నత చదువులకు చేరుకునే సమయానికి ఈ డబ్బులు చేతికి అందుతాయి. ఇంత డబ్బు చేతికి అందాలంటే ఆర్థిక క్రమశిక్షణ, నెలవారీ పెట్టుబడి తప్పనిసరిగా ఉండాలి.

## కరీబి హటావో నినాదంతో..
# ప్రజలను పాలించిన నేత ఇందిరాగాంధీ
### ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గరిబీ హఠవో, రైతుల సంక్షేమం, మహిళ సాధికారత,సాంకేతిక రంగం అభివృద్ధి,బ్యాంకుల జాతీయకరణ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను పాలించిన నేత దివంగత ప్రధాని ఇందిరా గాంధీ అని ఆమె సేవలను కొనియాడారు. భారతదేశ ప్రజాసౌమ్య బలాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పిన వీరనారి ఇందిరా గాంధీ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవదల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ సంతాప సభలో కనకమామిడి యువకులు



**చేవెళ్ళ, నవంబర్ 19(నినాదం):** ఇటీవల మృతిచెందిన రాష్ట్ర గీత రచయిత,ప్రముఖ కవి అందెశ్రీ సంతాప సభ బుధవారం ఘట్ కేసర్ లోని అవుషాపూర్ లో నిర్వహించారు. చేవెళ్ళ నియోజవర్గం మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామానికి చెందిన కనకమామిడి సన్నీ,అడ్వకేట్ శ్రీధర్ అందెశ్రీ సంతాప సభలో పాల్గొని తెలంగాణ ఉద్యమకారుడు పాశం యాదగిరితో కలిసి నివాళులు ఘటించారు. ఈ సందర్భంగా పాశం యాదగిరి మాట్లాడుతూ..అందెశ్రీ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశాడు. తెలంగాణ సమాజానికి,సాహిత్యానికి అందెశ్రీ మరణం తీరని లోటన్నారు. ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ ' గీతం రాష్ట్ర ఉద్యమ సమయంలో కోట్లాది మందికి స్ఫూర్తినింపి నేడు మరణించాక కూడా బ్రతికే ఉన్నాడని ఆయన కొనియాడారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



**అల్వాల్, నవంబర్ 19 (నినాదం):** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకొని కాంటెస్ట్ కార్పొరేటర్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ వద్దగల ఇందిరా గాంధీ విగ్రహం నకు పూలమాల వేసి నివాళులు ఘనంగా నీ వల్ల అర్పించారు. ఆమె చేసిన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ సాగర్ ,శివకుమార్ ,పద్మ, లక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలాజీ వేంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు



**అల్వాల్, నవంబర్ 19 (నినాదం):** అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి హుండీలు దేవాదాయ శాఖ పరిశీలకులు కే. మోహన్ రెడ్డి పర్యవేక్షణ లో విప్పి లెక్కించగా 3 మాసములకు గాను రూ. 2,58,656/-ల ఆదాయం రావడం జరిగినది, ఇట్టి హుండీల లెక్కింపు నందు దేవస్థాన ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజాసంజయ్ గోపాల్ సైచర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకట్ రాం రెడ్డి, వెంకటేష్ గౌడ్, పి. శ్రీనివాస్ గౌడ్, కే. శ్రీనివాస్ గౌడ్, శారద, విజయ లక్ష్మి, సుమతి రెడ్డి, సిబి రవి కుమార్, నిర్మల, శ్రీవాణి, కవిత,గీతాంజలి, చంద్ర మణి, రోజ, యమున మరియు ఆలయ సిబ్బంది నరేష్, రాజు, పాల్గొన్నారు.

# మణికొండ పట్టణ అభివృద్ధికి అన్నివిధాల కృషి

### రూ.120.95 కోట్లతో నిర్మించిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**రాజేంద్రనగర్, నవంబర్ 19( నినాదం):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపల్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు మరింత కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మణికొండ లాంకో హిల్స్ ప్రాంతంలో నూతన మున్సిపల్ కార్యాలయాన్ని రూ. 18.40 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన మున్సిపల్ భవనాన్ని, రూ. 3.05 కోట్లతో వ్యయంతో నిర్మించిన అత్యాధునిక క్రికెట్ స్టేడియం గ్రౌండ్‌ను, వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం, పందెం వాగుపై రూ. 99.50 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించనున్న స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు , చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ల తో కలిసి పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మణికొండ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు . ప్రజల మౌలిక వసతుల కల్పనకు నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరిచేందుకు మరిన్ని నిధులు కావాలంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పందెం వాగు పై స్ట్రోమ్ వాటర్ డ్రైన్ వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం, డ్రైన్ నిర్మాణం పూర్తయితే మణికొండ పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు వరద ముప్పు నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని అన్నారు. యువత క్రీడల నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం నూతన క్రికెట్ స్టేడియాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. తన నియోజకవర్గ ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధిపరిచేందుకు తన వంతు కృషిగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యేను అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... మా నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని అలాగే 100 పడకల ఆసుపత్రిని వెంటనే మంజూరు చేయాలని సభాముఖంగా కోరారు. దీనికి మంత్రి స్పందిస్తూ ప్రభుత్వ కాలేజీ అలాగే నిరుపేద ప్రజలకు వంద పడకల ఆసుపత్రి గురించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ , మేనేజర్ శ్రీధర్ , డి ఈ శివ సాయి, సంజయ్ లు , మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్స్ రామకృష్ణారెడ్డి, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## మా జర్నలిస్టుల ప్రాణాలు పోతున్నాయి కాపాడండి

### మంత్రి శ్రీధర్ బాబుకు విన్నపించిన రంగారెడ్డి జర్నలిస్టులు



**రాజేంద్రనగర్ నవంబర్ 19 (నినాదం):** రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డు, అక్రిడిటేషన్ కార్డు మరియు ఇళ్ల స్థలాల మంజూరు చేయాలనీ టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా ల నేతృత్వంలో బుధవారం మణికొండ లో మంత్రి శ్రీధర్ బాబు, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లకు విన్నపించారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో వివిధ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో సంవత్సరాలుగా అంకిత భావంతో పని చేస్తున్న జర్నలిస్టులు సామాజిక సమస్యలు, ప్రభుత్వ పథకాలు, ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితులు వంటి అంశాలను ఎల్లప్పుడూ ముందుండి ప్రజలకు చేరవేస్తున్నారు. ప్రజలతో ప్రభుత్వం మధ్య వారధి పాత్రను భాద్యతగా నిర్వహిస్తున్నారు. అయితే, జిల్లా అంతట పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు హెల్త్ కార్డులు, ప్రభుత్వ గుర్తింపు కార్డులు అక్రెడిటేషన్ నూతనంగా రాకపోవటంతో మరియు ఇళ్ల స్థలాలు, హౌసింగ్ ప్లాట్లు వంటి మౌలిక ప్రయోజనాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వివరించారు. జిల్లాలో ఇప్పటికే పలువురు జర్నలిస్ట్ లు సరైన వైద్య సదుపాయాలు అందకా ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్త్ కార్డులతో పాటు, భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యత వహిస్తున్న జర్నలిస్టులు కూడా సామాజిక భద్రత, వైద్య సౌకర్యాలు మరియు స్థిరమైన నివాసం వంటి మౌలిక సదుపాయాలు పొందాల్సిన అవసరం చాలాకాలంగా ఉందని ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారి%శీ%చాలని కోరారు. హెల్త్ కార్డ్ పని చేయక పోవడం వలన రిపోర్టర్స్ ఇబ్బంది పడుతున్నారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ వి 6 రిపోర్టర్ నర్సింగ్ రావు గుండె పోటుకు గురై స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని,తక్షణం ఆదుకోవాలని కోరారు. అదేవిదంగా ఉద్యోగుల మాదిరిగా అందరికీ హెల్త్ కార్డ్ అమలు అయ్యేలా చూడాలని విన్నపించారు. ఇటీవలే షాబాద్ మండలానికి చెందిన రిపోర్టర్ రాములు గుండె పోటుతో మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. వీటిపై మంత్రి సా నుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా దాడుల నివారణ కమిటీ సభ్యులు భీమయ్య, సీనియర్ నేతలు సూర్యనారాయణ, రాజేందర్ రెడ్డి, రాజు, విష్ణు ల, రాము, శేఖర్ రెడ్డి,నరేందర్,బాలు, లక్ష్మినారాయణ,ఎం విజయ్, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ సజావుగా సాగాలి

### కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, నవంబర్ 19(నినాదం):** ఇందిరమ్మ చీరల పంపిణిపై బుధవారం సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్, తదితర అధికారులు పాల్గొన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులు,మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలన్నారు. చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మున్సిపల్ కమీషనర్ లు, సంబంధిత అధికారులు, జిల్లా , మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి నిధులు మంజూరు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ 130 సురారంకాలని ఓం జెండా వద్ద గల డ్రైనేజీ శాశ్వత ప్రాతిపదికన సమస్యకు పరిష్కారం కోసం పార్లమెంట్ సభ్యులు అభివృద్ధి నిధుల నుండి 99 లక్షల నిధులను మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేంద్ర మంజూరు చేసినట్లు బిజెపి నాయకులు తెలిపారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ చెందిన డివిజన్, జిల్లా నాయకులు మారి గణేష్, బైండ్ల రాము, అంగిడి మల్లేష్, భీమరాజు, పులి బలరాం, రాచకొండ రాజు, మంద మహేష్‌లు హైదరాబాద్ వాటర్ వర్క్స్ యండి శ్రీ అశోక్ రెడ్డి కి, యంపి నిధులు మంజూరు చేసిన పత్రమును వాటర్ వర్క్స్ ఎండి ప్రధాన కార్యాలయం ఖైరతాబాద్‌లో యండి పిఏ కు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు వెంటనే పనులు చేపట్టాలని కోరారు. అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజ్ సమస్య వల్ల కాలనీ ప్రజలు, స్కూల్ పిల్లలు, విధులకు వెళ్లే మహిళలు రోడ్డు పై పారే డ్రైనేజీ వాటర్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావలసిన నిధులు మంజూరైనందున నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ యుద్దన డ్రైనేజ్ శాశ్వత ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని వారు కోరారు.

## తులసి ఆముక్తకు బాలరత్న అవార్డు



**అల్వాల్, నవంబర్ 19 (నినాదం):** మల్కాజిగిరి ప్రాంతానికి చెందినతులసి ఆముక్త కు మల్కాజ్ గిరి ప్రాంతానికి చెందిన పలువురు కూచిపూడి నృత్య కళాకారులు బాల రత్న అవార్డు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నృత్య కళాకారులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణ కులవృత్తులను కాపాడుదాం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పైప్‌లైన్ రోడ్ వద్ద "చీప్ అండ్ బెస్ట్" పేరుతో కార్పొరేట్ హెయిర్ సెలున్లు స్థానిక నాయి బ్రాహ్మణుల సంప్రదాయ కులవృత్తిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని నాయి బ్రాహ్మణులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, వారి జీవనోపాధి రక్షణ కోసం నాయి బ్రాహ్మణ సంఘం నిర్వహించిన ధర్నాలో బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. స్థానిక వృత్తిదారుల హక్కులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక జి.ఓ జారీ చేయాలని, కార్పొరేట్ చీప్ అండ్ బెస్ట్ సంస్థపై నిషేధం విధించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సంఘ%శీ% అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు,బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,సిద్దిరాములు,చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్.వెంకట్,చైర్మన్ గడ్డం రవీందర్,హరికృష్ణ, ప్రసాద్,రవి, రేణయ్య, కే.పరమేష్, నదీమ్ రాయి, బండారి తిరుపతి దాసు,శ్రీనివాస్,బాచుపల్లి శ్రీనివాస్,బిక్షపతి, నాగరాజు, సతీష్,కాశీరామ్, బాలు,ఉమాశంకర్, తులసిరం, నాగరాజు, రవి, సూర్య చంద్రరావు, కుమార్,బాలాజీ, ఎస్.ఆర్.వెంకటేష్, ఏ.సాయి కుమార్,పి.సాయి కుమార్,యాకోబ్, మహేష్, పి.సాయి, ద్వారక పరమేష్, సి.ఎచ్.నందు, అరవింద్, సతీష్, ఎశ్వంత్,పాపయ్య,శ్రవణ్ బోస్,శ్రీకాంత్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ సమీక్షా సమావేశం



**అల్వాల్, నవంబర్ 19( నినాదం):** తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇంచార్జీలతో సమీక్షా సమావేశం జరగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్, మాజీ మంత్రులు శ్రీ హరీష్ రావు, శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి , జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలు, కార్పొరేటర్లు, స్థానిక ఇంచార్జీలు మరియు పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈసమావేశంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణం, కార్యాకర్తల చైతన్యం, ప్రజలతో అనుసంధానం, రాబోయే రాజకీయ కార్యక్రమాలు వంటి అంశాలపై సమీక్ష చేపట్టారు. ప్రతి బూత్ స్థాయి కార్యకర్తకు బలం చేకూర్చే విధంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కార్యకర్తలకు ధైర్యం, దిశానిర్దేశం చేసి పార్టీ ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

## నూతన వధూవరులకు కేటీఆర్ ఆశీర్వాదం



**అల్వాల్, నవంబర్ 19(నినాదం):** అల్వాల్‌లోని ఫాదర్ బాలయ్య నగర్‌లో నివాసముంటున్న సిరిసిల్ల జెడ్పీటిసి శ్రీ చీటీ లక్ష్మణరావు కుమారుడు అఖిల్ రావు - మౌనిక వివాహం ఇటీవల జరగగా, నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు ప్రముఖులు వారి నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ , మాజీ మంత్రివర్యులు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ , మల్కాజ్‌గిరి స్థానిక నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, మోసిన్, బి ఆర్ యస్ ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు విశిష్ట అతిథుల హాజరుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్నేహితుల మధ్య గొడవ

### మనస్థాపంతో యువకుని ఆత్మహత్య



**జవహర్‌నగర్, నవంబర్ 19 (నినాదం):** స్నేహితుల మధ్య గొడవతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ బాలాజీ నగర్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన బాలరాజు అతని స్నేహితుడు కట్టా సందీప్ చెడు వ్యసనాలకు అలవాటు పడి కొద్ది కాలంగా దొంగతనాలు చేస్తూ జైలుకు వెళ్లి వచ్చారు. జైలు నుంచి వచ్చిన తర్వాత సందీప్ తన తప్పు తెలుసుకుని దొంగతనాలు మానేసి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఈ క్రమంలో బాలరాజు సందీప్ తనతో స్నేహం చేయట్లేదని సందీప్ పై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో కొన్ని రోజుల తర్వాత సందీప్ ను, బాలరాజు, హరీష్ కుమార్ లు స్నేహం పేరుతో బయటికి తీసుకెళ్లి చెడు అలవాట్లకు బానిసను చేశారు. ఈ క్రమంలో ఈనెల 17వ తేదీన సందీప్ తమతో స్నేహం చేయట్లేదని కోపం తో దేహశుద్ధి చేశారు. ఈ సంఘటనతో మనస్థాపం చెందిన సందీప్ 17వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో గొంతు కోసమని ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని హాస్పిటల్ కు తరలించగా మార్గమధ్యలో చనిపోయాడు. తన కొడుకు చావుకు బాలరాజు, హరీష్ కుమారే కారణమని సందీప్ తల్లి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలరాజు, హరీష్ కుమార్లను మంగళవారం అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది.

## అటవీ శాఖ భూభాగం కబ్జా వివాదంపై..
# ఎన్సీటీ సౌత్ జోన్ చెన్నై కీలక ఆదేశాలు

### గాజులరామారం సర్వేనెంబర్ 19లో మరోసారి సరిహద్దులు నిర్ధారించాలి
### చెన్నై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్ జోన్




**కుత్బుల్లాపూర్, నవంబర్ 19 (నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం అటవీశాఖ భూభాగం కబ్జా వివాదంపై "ఎన్సిటి సౌత్ జోన్" చెన్నై కీలక ఆదేశాలు జారీచేసింది. గాజులరామారం సర్వే నెం.19లో మొత్తమ్ అటవీ శాఖ భూభాగం లో మరోసారి సరిహద్దులు నిర్ధారించాలని చెన్నై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్ జోన్, "తెలంగాణ సర్వే విభాగం రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ అండ్ అటవీశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసింది. 1957-58 పహాణి, గ్రామ నక్షా ప్రకారం సర్వే నెం.19లో మొత్తం 471.14 ఎకరాల అటవీ భూమి ఉండగా..! సర్వే టీమ్ ఇటీవల ఇచ్చిన నివేదికలో ఎకరాలు 430 ఎకరాల భూమి మాత్రమే చూపించడంపై ఎన్ సి టి అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో "ఒరిజినల్ అప్లికేషన్ నెంబర్ 17ఆఫ్ 2022 కేసులో సుమోటో కింద ఆర్డిని పార్టీని చేసిన ఎన్ సి టి పలు అంశాలను సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లోప భూయిష్టమైన సర్వేగా, అక్రమ, ఆక్రమణలపై "నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్తోన్" కీలక ఆదేశాలు జారీ చేసింది. అటవీశాఖ నివేదిక ప్రకారం "1957-58 పహాణి, గ్రామ నక్షా" ప్రకారం గాజులరామారం సర్వే నెం.19లో మొత్తం 471-14 ఎకరాలు అటవీభూమి ఉన్నట్లు ఫారెస్ట్ నివేదికలో ఉంది. అయితే సర్వే టీమ్ (ఆర్డిడి) ఇటీవల సమర్పించిన నివేదికలో 430-00 ఎకరాలు మాత్రమే చూపించడం, ఫారెస్ట్ భూమి తగ్గడంపై ఎన్సిటి అసంతృప్తి వ్యక్తం చేసింది. 146 మీటర్ల వెడల్పు, 900 మీటర్ల పొడవు ఉన్న ముఖ్య ప్రదేశాన్ని సర్వే టీమ్ ఉద్దేశపూర్వకంగానే వదిలేసినట్టు ఫారెస్ట్ శాఖ నివేదికలో ప్రస్తావించినట్టు ఎన్ సి టి గుర్తు చేసింది. "ట్రై జంక్షన్ నుండి బై జంక్షన్" వరకు 678 మీటర్లు మాత్రమే (ఆర్డిడి) చూపిస్తున్నారని నిజానికి 900 మీటర్లు ఉండాల్సిందిగా పేర్కొంటూ, సంబంధిత తప్పుడు నివేదికను అటవీశాఖ ఆమోదించలేదు.. ఈ నేపథ్యంలోనే ఎన్ సి టి జారీచేసిన కీలక ఆదేశాలతో ఇప్పుడు సమీకరణాలు మారబోతున్నట్టు స్పష్టమవుతుంది. దీంతో "అటు అటవీశాఖ-ఇటు ఆర్ఎడి" సర్వే విభాగం విడివిడిగా సర్వేలు నిర్వహించాలని ఎన్నిటి ఆదేశించడంతో ఇద్దరూ కూడా సర్వే నివేదికలు, వేరువేరుగా కౌంటర్ ఫైల్ చేయాలని ఎన్ సి టి ఆర్డర్"లో స్పష్టంగా పేర్కొంది. ఫారెస్ట్ భూమిని ఎవరు, ఎక్కడ, ఎంత భూమిని కబ్జాచేశారో వివరాలతో పాటు, కబ్జాదారుల వివరాలు, ఎంత కబ్జా చేశారనే వివరాలను స్పష్టమైన ఆధారాలతో నివేదిక సమర్పించాలని "నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్" కీలక ఆదేశాలు జారీ చేసింది. 2025 డిసెంబర్ 11 వరకు సంబంధిత నివేదిక సమర్పించాలని ఎన్‌సిటి ఆదేశించింది.

# రామావత్ లక్ష్మికి కన్నీటి వీడ్కోలు



**మహేశ్వరం, నవంబర్ 19 (నినాదం):** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ కి చెందిన మైసిగండి మైసమ్మ పూజారి రామావత్ భీచ్య నాయక్ భార్య రామావత్ లక్ష్మి (85) అంత్యక్రియలు మైసిగండి తండా ఆవరణలో నిర్వహించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ను మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈ క్రమంలో ఆయన బంధువులు స్నేహితులు కళాకారుల అశ్రు నాయానాల మధ్య పార్థివ దేహాన్ని తండా ఆవరణ శ్మాశానవాటికకు తరలించారు. తన భౌతిక కాయాన్ని పెద్ద సంఖ్యలో వచ్చి కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి శ్రీనివాస్ గౌడ్, భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ సభవాట్ దూదు చౌహాన్, జడ్పీటిసి దశరథ్ నాయక్, మైసిగండి మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అధ్యక్షులు నేనావత్ భీక్యా నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జవహర్ లాల్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు సభావాట్ రాందాస్ నాయక్, మాన్ సింగ్ నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, జనసేన సీనియర్ నాయకులు జాటావత్ సార్యనాయక్, భౌతిక కాయాన్ని దర్శించుకుని నివాళులర్పించారు. ఆయన కుమారులు రామావత్ పంత్యా నాయక్, రామావత్ లక్ష్మణ్ నాయక్, రామావత్ అమ్మ నాయక్, రామావత్ దశరథ్ నాయక్, రామావత్ శివలాల్ నాయక్, జటావత్ కిషన్ నాయక్, జటావత్ గోపాల్ నాయక్, జటావత్ శ్రీను నాయక్, సీనియర్ నాయకులు రామావత్ లక్ష్మి వినలేని సేవలు చిరస్మరణీయమని అనుబంధాన్ని గుర్తు గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు వచ్చి అంత్యక్రియల కొనసాగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయం సిబ్బందులు పెద్దలు అభిమానులు కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కవిత అరెస్టును తీవ్రంగా ఖండించిన జాగృతి

**తెలంగాణ జాగృతి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**



**కరీంనగర్, నవంబర్ 19(నినాదం):**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి రాగానే వాటిని మర్చిపోయింది ముఖ్యంగా సింగరేణి మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించి కార్మికులకు న్యాయం చేయాలని, అలియాస్ కార్మికులకి అవకాశం ఇవ్వాలని, సొంతంటి పథకం కచ్చితంగా అమలు చేయాలని, ఐటీ నిహాయింపు ఇవ్వాలని ఈరోజు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క సింగరేణి కార్మికుల పక్షాన పోరా టానికి సిద్ధపడి ఈరోజు సింగరేణి భవన్ ముట్టడించింది.కానీ ప్రభుత్వం పోలీసులను ఆడం పెట్టు కోని ప్రజాస్వామ్య పద్దతిలో ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయడం కోసం కవితక్క సింగరేణి కార్మికులను కలుపుకుని సింగరేణి భవన్ ను ముట్టడి చేస్తే అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేసింది ఈ ప్రభుత్వం.జిల్లాలలో నిన్న రాత్రి నుండే సింగరేణి ఏరియాలలో వందల సంఖ్యలో జాగృతి, ఎచ్ ఏం ఎస్ కార్మిక సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ తరలించా దన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ప్రభుత్వం సింగరేణి కార్మికుల ఇబ్బందులను వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేయకుండా జాగృతి, ఎచ్ఏంఎస్ నాయకులను అరెస్టు చేయడం అంటేనే వారి పిరికి తనానికి నిదర్శనం. ప్రభుత్వం జాగృతి నాయకులను అరెస్టు చేసిన చేసినంత మాత్రాన ఈ పోరాటం ఆగుతుంది అనుకుంటే ప్రభుత్వ యొక్క మూర?త్వామే అవుతుంది.కవిత అరెస్ట్ లకు భయపడే నాయకురాలు కాదు. కార్మికులకు న్యాయం జరిగే వరకు కవిత ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిందని హరిప్రసాద్ అన్నారు.

# పార్కులను వదిలేద్దామా.. కాపాడుకుందామా

**మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్**



**కరీంనగర్, నవంబర్ 19(నినాదం):**మీడియా సమావేశం నిర్వహించిన మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, . ఈ మీడియా సమావేశంలో రవీందర్ సింగ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కరీంనగర్ నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దారు. నగరంలోని ప్రజలకు అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టి సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా తెలంగాణలో అగ్రస్థాయిలో నిలబెట్టుకున్నాం.కానీ ఇప్పుడు రాష్ట్రంలో ప్రజల పాలన పేరుతో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.నగరంలోని ప్రజలకు ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన వాతావరణం దృష్టిలో పెట్టుకొని మహాత్మా జ్యోతిబాపులే పార్కును ఏర్పాటు చేసి స్మార్ట్ సిటీ బోర్డు కు అప్పగించామని పేర్కొన్నారు.- కానీ ఇప్పుడు జిల్లా కలెక్టర్ గారు మహాత్మా జ్యోతిబాపులే పార్కులోని 4 గుంటల స్థలాన్ని విద్యుత్ శాఖకు కేటాయించారనీ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ నగర ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించకుండా నిభందనలు ఉల్లంఘించారని ఆరోపించారు.నగర పురపాలక సంస్థ ప్రజా పరిపాలన కోసమని , నగరంలోని స్థలాలను కేవలం అభివృద్ధికి , స్మార్ట్ సిటీ పనులను మాత్రమే ఉపయోగించుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ గారు జీవో ను నిబంధలను ఉల్లంఘించారని , వెంటనే పురారలోచన చేయాలని ప్రవేశపెట్టిన జిఓ రద్దు చేయాలని సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు.వెంటనే అధికారులు ఉత్తర్వులు జారీ చేయాలని, చట్టంలో ఎక్కడా కూడా పార్కులోని స్థలములను ఇష్టానుసారంగా ఉపయోగించు కోవాలని లేదని కేవలం నగర స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులకు మాత్రమే వినియోగించుకోవాలని అన్నారు. మహాత్మా జ్యోతిబాపులే పార్కులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా ఊరుకునేది లేదని హెచ్చరించారు.పార్క్ లోని స్థలాలను కేటాయించడం వల్ల అనుకోకుండా సంఘటన జరిగితే జిల్లాలోని అధికారులు బాధ్యత అంటూ ప్రశ్నించారు.జిల్లాలోని పార్క్ స్థలాలను కమ్యూనిటీ హాల్ , యూత్ అసోసియేషన్ క్లబ్బులు గా మార్చేస్తు న్నారని , ఎవరి అనుమతులతోని స్మార్ట్ సిటీ స్థలాలను ఇష్టరసారంగా ఉపయోగిస్తున్నారని మండిపడ్డారు.ఈ విలేకరుల సమావేశం లో కేంసారపు తిరుపతి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నిర్లక్ష్యానికి కారణం ఎవరు..?

**గోవర్ధనగిరి గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారం రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లు.**

**అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోరు.**

**గ్రామంలోనెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపేదెవరు..?**

**అధికారుల తీరుపై మండిపడుతున్న గ్రామస్తులు**





**హుస్నాబాద్ నవంబర్ 19 నినాదం :**హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడ పడేయడంతో చెత్త పేరుకుపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది కనీసం పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపకపోవడంతో ఈ నిర్లక్ష్యం ఏర్పడుతుందని గ్రామస్తులు వారి తీరుపై మండిపడుతున్నారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని వారి నిర్లక్ష్యంతోటే వీధులలో ఎక్కడ చెత్త అక్కడినే ఉంటుందని చెత్త బండి రాకపోవడంతో చెత్తను తీసుకుపోయే దిక్కే లేరని వాపోతున్నారు ఇలాంటి పరిస్థితి ఏర్పడి దాదాపుగా నెల రోజులు గడు స్తున్నా అధికారులకు సిబ్బందికి ఏమాత్రం పట్టింపు లేకుండా పోయిందని ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు రోడ్లపై ప్రయాణం చేయాలంటే రోడ్ల కిరివైపులా భారీగా చెట్లు పెరిగి కొమ్మలు కిందికి వాలుతున్నాయని దీంతో వాహనదారులకు ప్రమాదాలు జరుగుతు న్నాయని రోడ్లకు ఇరువైపులా చెట్లను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు పూర్తిగా నిర్లక్ష్యం నీడలో గోవర్ధనగిరి గ్రామం ఉందని దీనిపై నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై సిబ్బందిపై జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కలిసి పని చేస్తే.. కార్యకర్తల అరెస్టు ఎందుకు..?

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై టిఆర్ఎస్ ఫైర్**





**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 18 నినాదం :**రాష్ట్రంలో పది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల పై విచారణ జరుగుతుంది ఈ నేపథ్యంలో బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై విచారణ సమయంలో ఎమ్మెల్యే పార్టీ మారలేదని కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే మాటలకు జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గం లోని బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన. నేపథ్యంలో టిఆర్ఎస్ కార్యకర్త కండువతో స్వాగతం పలికితే రవీందర్ అనే టఆర్ఎస్ కార్యకర్తను ఎందుకు అరెస్టు చేయించారని. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రశ్నిస్తున్నారు . టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా వ్యవహరించినప్పుడు సందర్భం ఉన్నచోట టిఆర్ఎస్ కండువా కప్పుకోకుండా టిఆర్ఎస్ కార్యక ర్తలను పార్టీని మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని టిఆర్ఎస్ నాయకులు ఫైర్ అవుతున్నారు. న్యాయప రమైన చిక్కులను అధిగమించేందుకు ప్రభుత్వంతో కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారలేదంటూ డ్రామాలాడుతున్నారని టిఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులతో కార్యకర్తలతో కలిసి కండువా వేసుకొని పని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**మల్యాల, నవంబర్ 19( నినాదం):** ఉక్కు మనిషి భారత తొలి మహిళ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మల్యాల బ్లాక్ చౌరస్తాలోని విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగరపు తిరుపతి ,ఎండి ఇమామ్, రామగిరి మురళి, తాళ్ల హరినాథ్, దూడం రామాంజనేయులు, వీరభత్తిని పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ సమ్మతం కావాలి

**42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత చేసే వరకు పోరాటం చేయాలి**

**రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు**

**మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బీసీల సమావేశం..**



**జమ్మికుంట, నవంబర్ 19 (నినాదం) :**
బీసీల హక్కులు బీసీలకే దక్కాలి, రిజర్వేషన్లు ప్రజాస్వా మిక హక్కుగా, కోర్టులు అడ్డురాని విధంగా రాజ్యాంగ సమ్మతంగా అమలు కావాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు స్పష్టం చేశారు. హుజురాబాద్ మండలంలోని ఇంద్రానగర్ దినేష్ కన్వెన్షన్లో మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య ఆధ్వ ర్యంలో 'బీసీలు హక్కులు బీసీలకే దక్కాలి' అనే నినాదంతో చిరంజీవులు నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీసీల ప్రగతికి, సాధికారతకు రిజర్వేషన్లు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు స్థానిక సంస్థలు, చట్టసభలలో కూడా తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు...రిజర్వేషన్లు కల్పించేందుకు కోర్టులు అడ్డురాని విధంగా రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాల్సిన ఆవశ్య కత ఉందని ఆయన నొక్కి చెప్పారు. కేవలం విద్యా, ఉద్యోగ రంగాల్లోనే కాకుండా రాజకీయ రంగాల్లో కూడా ఈ వర్గీకరణను అమలు చేయా లని ఆయన పేర్కొన్నారు. అన్ని స్థానాల్లో అన్ని వర్గాల మహిళలకు వారి జనాభా దామాషా ప్రకారం తగిన ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నాటికి అన్ని రాజకీయ పార్టీలు ఏకమై పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించాలని చిరంజీవులు కోరారు.రిజర్వేషన్లు అనేది భిక్ష కాదని, ఇది బీసీల ప్రజాస్వామిక హక్కు అని ఆయన గట్టిగా చెప్పారు. తమ హక్కులను సాధిం చుకోవడానికి బీసీలంతా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉద్యమం ద్వారానే రాజ్యాంగ పరమైన రక్షణతో కూడిన రిజర్వేషన్లు సాధ్యమవు తాయని అన్నారు. ఈ సదస్సులో రిటైర్డ్ ప్రొఫెసర్ మురళి మనోహర్, హెచ్ఆర్ఎఫ్ నాయ కులు రంగు రాజేశం, జీవన్ కుమార్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రా జు, కార్మిక నాయకులు గుంటి సామ్రా జ్యం కేడీసీ సీ బ్యాంకు వైస్ చైర్మన్ రమేష్ ముదిరాజ్ బీసీ సం ఘం నాయకులు పొన్నగంటి మల్లయ్య ఏబూసి శ్రీనివాస్ దేశిని కోటి ఇంగిలే రామారావు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ బీసీ సంఘాల నాయ కులు, ఉద్యమకారులు, ప్రజా సం ఘాల నాయ కులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. రిజర్వేషన్లపై చట్టబద్ధత సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని వక్తలు స్పష్టం చేశారు.

# ఘనంగా సత్య సాయి శత జయంతి ఉత్సవాలు

**ప్రేమే లక్ష్యం.. సేవే మార్గం ఇదే సత్యసాయి నినాదం**

**సత్య సాయి సేవ సంస్థ కన్వీనర్ గన్ను సతీష్ కుమార్..**

**మహిళలకు నిత్యవసర సరుకుల పంపిణీ**





**జమ్మికుంట, నవంబర్ 19 (నినాదం) :**భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలలో భాగంగా నవంబర్ 19 శ్రీ సత్య సాయి సేవ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జమ్మికుంట లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సేవా సంస్థ కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, శత జయంతి ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట సత్యసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంద ని ప్రతిరోజు ఉదయం ఐదు రోజులపాటు పట్టణం లోని బస్టాండ్ పరిసర ప్రాంతంలో అల్పాహారం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 102 మంది మహిళలకు నిత్యవసర సరుకులను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. శ్రీ సత్య సాయి బాబా మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అందులో భాగంగానే బుధవా రం సాయంత్రం 6 గంటలకు ఆలయంలో శక్తి పూజ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులకు స్వామివారి డాలర్ తో పాటు సారెను వారికి అందిస్తామని ఆయన తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండా లని ప్రేమే మార్గం సేవే లక్ష్యం ఇదే సాయిబాబా నినాదం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి మహిళా యువజన సమన్వయకర్త సాయి మాధురి సమితి కోఆర్డినేటర్స్ గన్నుప్రియ విజ్ఞ మనస్విని స్వాతి చంద గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**వెల్గటూర్,నవంబర్19 (నినాదం న్యూస్):**పేదరిక నిర్మూలనే ధ్యేయంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ నిరంతరం పరితపించారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు తాటి పర్తి శైలేందర్ రెడ్డి అన్నారు.ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అంబేడ్కర్ కూడలి వద్ద బుధవారం మండల కాంగ్రెస్ శ్రేణులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మిఠాయిలు, పండ్లు పంచి పెట్టారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలెంధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న కాలంలో రాజ భరణాలు రద్దు చేసిందని,బ్యాంకులను జాతీయం చేసి పేదల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గంగపుత్రులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**వెల్గటూర్,నవంబర్19(నినాదం న్యూస్):**మత్స్యకారులు గతంలో అనేక సమస్యలతో సతమతం అయ్యేవారని, వారికి అండగా నిలిచి ఆర్థికంగా ఎదిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం జిల్లా మత్స్యశాఖ అధికారులతో కలిసి స్థంభం పల్లి చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెరువు లోకి చేప పిల్లలను వదిలారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా మత్స్యకారులకు 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, మత్స్యకా రులకు సొసైటీలు ఏర్పాటు చేసి హక్కులు కల్పిస్తున్నామని.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మత్స్యకారులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మత్స్యకారులు,పాల్గొన్నారు.

## గుండెపోటు ఇంజెక్షన్ ప్రభుత్వం ఫ్రీ గా ఇవ్వాలి

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 19(నినాదం)** :వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు మరణాలు దేశవ్యాప్తంగా రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నా యి. ఈనేపథ్యంలో అప్ ప్రభుత్వం తాజాగా అన్ని జిల్లాల ఆసుపత్రులు, పి హెచ్సి లో గుండెపోటు చికిత్సలో కీలకమైన ఇంజెక్షన్ ని ఫ్రీగా అందిస్తోంది. 40వేల విలువైన స్ట్రెప్టోకినేస్ ఇంజెక్షను తొలి గంటలోపే ఇస్తే గుండెనాళాల్లో ఏర్పడిన రక్తం గడ్డలను కరిగించి రోగి ప్రాణాలను కాపాడవచ్చు. ఇటీవల ఏపీ లోనూ దీనిని అందిస్తుండగా.. తెలంగాణ రాష్ట్రంలో కూడా స్ట్రెప్టోకినేస్ ఇంజెక్షన్ ని రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీగా సరఫరా చేసి గుండెపోటుతో ఇబ్బంది పడుతున్న రోగులకు ప్రాణదానం అందించి వారి కుటుంబాలకు భరోసాగా నిలవాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి సూచించారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**హరిత విప్లవం రూపకర్త ఇందిరాగాంధీ..**

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్**



**జమ్మికుంట, నవంబర్ 19 (నినాదం):**భారత మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరా గాంధీ జయంతి వేడుకలను జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకరి రమేష్ మాటా డుతూ, డిసిసి అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చేసిన స్వాతంత్ర పోరాటం మొదలు భారత ప్రధాని వరకు ఎనలేని సేవలు అందించి న గొప్ప నాయకురాలని ఇందిరా గాంధీ ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ప్రగతికి బాటలు వేశారని అన్నారు. ప్రధానంగా వీరి హాయంలో రాజభరణాల రద్దు గరీబి హటావో 20 సూత్రాల కార్యక్రమం హరిత విప్లవం బంగ్లాదేశ్ విభేచన 1971 పాకిస్తాన్తో యుద్ధం లో గెలుపు మొదలగు కార్యక్రమాల వల్ల ప్రజాదరణ పొందారని అన్నారు. ఇందిరాగాంధీ 1917 నుండి 1984 వరకు దేశ మొట్టమొదటి ఏకైక మహిళ ప్రధానమంత్రిగా పనిచేశారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుకా శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి సాయిని రవి పంజాల అజయ్ పాతకాల అనిల్ రాచపల్లి సాగర్ తో పాటు పల్వర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఐదు రూపాయల భోజన వసతి మళ్ళీ పున ప్రారంభించాలి

**బీసీ సంక్షేమ సంఘం**

**రాష్ట ప్రధాన కార్యదర్శి ఆది మల్లేశం పటేల్**



**కరీంనగర్, నవంబర్ 19(నినాదం):**బుధవారం రోజున బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆది మల్లేశం పటేల్, బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య ను బీసీ స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ తీసుకుంటున్న 2025 -26 సంవత్సరపు ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు దాదాపు 120 మంది గ్రూప్ (1,2,3,4) రెబ్,ఎస్ఎస్సి,బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకునే విద్యార్థులు వారి యొక్క సమ స్యలు విన్నవించడానికి కలవడం జరిగింది. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆయన కరీంనగర్, జగిత్యాల్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుండి ఉదయం 9గం నుంచి సాయంత్రం ఐదున్నర వరకు స్టడీ సర్కిల్లో హాజరవుతున్నారు.కానీ వారికి భోజన వసతి లేకపోవడం వల్ల ఇబ్బందికి గురవుతున్నారు గత ప్రభుత్వా విద్యా ర్థులకు ఐదు రూపాయల భోజనం వసతి కల్పించారు ఎలక్షన్స్ కారణం చేత భోజన వసతి కల్పించడం లేదు. ఐదు రూపాయల భోజన వసతిని మళ్ళీ పునర్ ప్రారంభించాల్సిందిగా కోరారు కావున ఈ సమస్యల్ని కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ దగ్గరికి బీసీ సంక్షేమ సంఘం బీసీ జేఏసీ తరుపున ఆది మల్లేశం పటేల్, నాగుల కనకయ్య, విద్యార్థుల తరుపున వారి యొక్క సమస్యల్ని కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కి లేఖ ద్వారా విన్నవించడం జరిగింది.విద్యార్థుల యొక్క సమస్యని గమనించి తగిన చర్యలు తీసుకొని వారికి బీసీ స్టడీ సర్కిల్ నందు ఐదు రూపాయల భోజనం వెంటనే ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు అనుమాస నితిన్ కుమార్, ఉమామహేశ్వర్, జేఏసీ నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై న్యూ మిలీనియం విద్యార్థుల అవగాహన

**క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం**

**న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి**



**జమ్మికుంట, నవంబర్ 19 (నినాదం)** : జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీ నియం స్కూల్స్ విద్యార్థులు క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ తీశారు. బుధవా రం న్యూ మిలీనియం స్కూల్ విద్యారు లు తమ పాఠశాల నుండి గాంధీ చౌరస్తా వరకు భారీగా ర్యాలీ తీసి క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహ న కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుప తిరెడ్డి మాట్లాడుతూ, క్యాన్సర్ వ్యాధి రోజుకు పెరిగిపోతున్న ఈ తరు ణంలో దీనిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే విధంగా న్యూ మిలీనియం పాఠశాల విద్యార్థులు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. క్యాన్సర్ వ్యాధికి నివారణ ఒక్కటే మార్గమని ముఖ్యంగా ప్రస్తుతం మనం తినే ప్రతి ఆహారంలో క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన ఎన్నో రకాల వస్తువులను మనం తెలియ కుండానే ఉపయోగించడం జరుగు తుందని వాటికి దూరంగా ఉండటం వల్ల క్యాన్సర్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చునని తెలిపారు. అంతేకా కుండా సామాజిక బాధ్యత మనందరి పై ఉందని ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని హిందువుల ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఆయన తెలిపారు. ప్రస్తుత సమాజంలో నాణ్యమైన ఆహారం దొరకడం లేదని చివరకు మనం పీల్చే గాలి తాగే నీరు కూడా కల్తీ జరుగుతుందని పసిపిల్లల కు అందించే పాలల్లో కూడా కల్తీ జరుగుతుందని వీటన్నిటికీ దూరంగా ఉంటూ నాణ్యమైన పదార్థాలను తీసు కొని క్యాన్సర్ వ్యాధి రాకుండా జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు.

**విద్యతోపాటు సామాజిక బాధ్యత అవసరం..**
**ప్రిన్సిపల్ విశ్వనాథరెడ్డి..**

న్యూ మిలీనియం పాఠశాల విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక బాధ్యత పై అవగాహన కల్పించడం మా లక్ష్యం అని అందులో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. చదువు సంస్కారంతోపాటు విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెంపొందించాలని సమాజంలో వారిని కూడా భాగస్వామ్యం చేస్తే భవిష్యత్తులో ఇలాంటి వ్యాధుల కు దూరంగా ఉండే విధంగా ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చీరల పంపిణీని సమాఖ్య సభ్యులు పర్యవేక్షించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, నవంబర్ 19(నినాదం) :** ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులందరికీ చీరలు అందేలా మహిళా సంఘాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాట్లాడుతూ, మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న చీరలు ప్రతి ఒక్కరికి చేరేలా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. ఓపెన్ స్కూల్, వయోజనుల విద్య నమోదులో జిల్లా లక్ష్యాన్ని పూర్తి చేసిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎక్కువ సంఖ్యలో ఓపెన్ 10వ తరగతి, ఇంటర్లో నమోదు చేసుకున్నారని తెలిపారు. వీరంతా తరగతులకు కూడా హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి మూడవ శనివారం ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి తల్లిదండ్రులు కచ్చితంగా హాజరయ్యేలా సమాఖ్య సభ్యులు చూడాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మంజూరైన వివిధ యూనిట్లతో వ్యాపారాలు ప్రారంభించిన మహిళా సంఘాలు కృషి పట్టుదలతో అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లాభాలు గడించాలని తెలిపారు. బ్యాంకు లింకేజీ రుణాల మంజూరు, రికవరీలో జిల్లా నెంబర్ వన్ స్థానంలో నిలవడం గొప్ప విషయమని, అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్న సంఘాలు మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు, జిల్లా, మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ (ప్రతినిధి నవంబర్ 19(నినాదం):** చదువుతోనే అన్ని సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 58 వ "జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో" భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ స్వర్గీయ భారత ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినిలనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఇందిరాగాంధీ ప్రధాని అయ్యారని, పేద ప్రజల సంక్షేమానికి "గరీబీ హఠావో" నినాదాన్ని తీసుకువచ్చారని, ఆమెకు అనేక భాషలలో ప్రావీణ్యరాలని, తండ్రి జవహర్లాల్ నెహ్రూ ప్రధాని అయినప్పటికీ ఆమె స్వయంగా కష్టపడి ప్రధానమంత్రి అయ్యారని, ఇందిరాగాంధీ లాగా కష్టపడి చదివి సమాజంలో మంచి స్థానానికి రావాలని ఆమె విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. చదువు ద్వారానే ఇవన్నీ సాధ్యమవుతాయని, ఏదైనా సాధించాలనే తపన, కోరిక ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, చిన్నప్పుడు కష్టపడితే పెద్దయ్యాక సంతోషంగా ఉంటారని, గొప్ప ఆలోచనలు, కష్టాలు ఎదుర్కొనే మనస్తత్వం కలిగి ఉంటే తప్పనిసరిగా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు. మనసుకు ఎంతో శక్తి ఉంటుందని, మనసులో ఏమనుకుంటే అది సాధ్యమవుతుందని తెలిపారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రస్తుత భవనం సరిపోనందున గతంలో ఉన్న టౌన్ హాల్ స్థానంలో బాలికలకు,బాలురకు వేరు వేరుగా ప్రత్యేకంగా ఫ్లోర్లు నిర్మించి అక్కడ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని, ఇందుకు సంబంధించిన పూర్తి ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం. ఆఫీస్ ఖాన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందిస్తాయని, నల్గొండ జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రస్తుత భవనం సరిపోనందున కొత్త బిల్డింగ్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ బాలమ్మ, బాలుర, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీని విజయవంతం చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 19 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,సమాచార మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుల తో కలిసి ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ లను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నదని, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలి. పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలి.మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టింది. ప్రతి ఒక్కరికి చీరల పంపిణీ సమాచారాన్ని అందజేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నుండి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది. వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,ఇతర జిల్లా అధికారులు, జిల్లా సమాఖ్య బాధ్యులు తదితరులు హాజరయ్యారు.

# వృద్ధులు నేటి సమాజానికి మార్గదర్శకులు





## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వృద్ధులు సమాజానికి మార్గదర్శకులని, అనుభవ సంపదకు ప్రతీకలని, వారి పాత్ర చాలా కీలకమని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు వయోవృద్ధుల, దివ్యాన్ గుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వృద్ధుల శ్రేయస్సు, ఆరోగ్యం, భద్రత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హులకు చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రాలు వయోవృద్ధులు, రిటైర్డ్ ఉద్యోగుల కొరకు భవనాలు మంజూరు చేస్తామని తెలిపారు. నేటి సమాజంలో సంతానం తల్లిదండ్రుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నదని అలాంటి చర్యలను రూపుమాపేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మహిళా శిశు, వయో వృద్ధుల సంక్షేమ అధికారి మల్లేశ్వరి, రిటైర్డ్ ఉద్యోగుల సంగం అధ్యక్షులు రామచంద్ర మూర్తి, రామచందర్, ఎన్జీవో శ్యాం తదితరులు. పాల్గొన్నారు.

**వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశ ఐక్యత...**
ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో కేంద్ర యువజన సర్వీసులు క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్ 150 ఐక్యత పాదయాత్రను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. పటేల్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. భారత దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిన్టెండెంట్ బానోతు దేవిలాల్, అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, యువజన క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, నిర్వహణ సభ్యులు కన్నం యుగదీశ్వర్, తాటికొండ రవి కిరణ్ , గాలిఫ్, వాలంటీర్లు, మహిళా సంఘ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**పారదర్శకతతో ఇందిరమ్మ ఇండ్లు...**
అర్హులైన నిరుపేదలను పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇండ్లు ఎంపిక చేయడం జరిగిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో భాస్కరగడ్డ వద్ద నిర్మించిన 416 రెండుపడకల ఇళ్లకు 409 లబ్ధిదారుల ఎంపికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి డ్రా నిర్వహించి కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ఇళ్లు అందించాలనే దృఢ సంకల్పంతో అర్హులైన లబ్ధిదారుకు పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.
ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒత్తిడులకు లొంగకుండా ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడకల ఇళ్లను అందించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఈ నియోజకవర్గంలో ఇళ్ళ నిర్మాణాలు మొదలెట్టి మధ్యలో వదిలేసిన 1800 ఇళ్లకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దగ్గర ప్రత్యేక అనుమతి తో సుమారు 170 కోట్ల రూపాయలు నిధులతో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి స్థాయి లో నిర్మించి అందచేస్తామని తెలిపారు. ఇంకా నిధులు అవసరమైతే డియంఎఫ్టి నిధుల ద్వారా పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పశువుల రవాణాను అడ్డుకున్న పోలీసులు



**మునుగోడు, నవంబర్ 19 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం. లింగోజీగూడెం, హైవే లో 9 హోటల్ వద్ద ఉదయం 3:30 గంటలకు వాహనాలు తనకి చేస్తుండగా, కంటైనర్ నెంబర్ ఏ పీ39 టిబి9372 గల వాహనాన్ని తనిఖీ చేయగా అందులో మొత్తం 82 పశువులు ఉన్నాయి. అట్టి పశువులను వైజాగ్ సంతలో కొనుగోలు చేసి, బహదూర్పూర్ హైదరాబాద్ తరలిస్తుండగా, చౌటుప్పల్ పోలీసులు పట్టుకోవడం జరిగింది, ఆ తర్వాత వారిని విచారించగా ఓనర్ పేరు అర్బర్, నివాసం ఎల్బీనగర్ అని తెలిసినది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లొల్లి



**నూతనకల్, నవంబర్ 19 (నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులను విస్మరించారని గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడినే స్పందిస్తూ ఎమ్మెల్యే అర్హులకు ఇండ్లు ఇవ్వక పోవడంపై బుధవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంకేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ధర్నాకు దిగారు. ఇరువురు మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అనర్హులకు ఇస్తే ఊరుకునేది లేదని మా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అది కనిపించడం లేదని తమ పార్టీకి కావలసిన వారికి కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించుకుంటున్నారని మండిపడ్డారు.తదనంతరం ఎంపీడీవో సునితకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంట చంద్రారెడ్డి, తోనుకూరి సైదులు గౌడ్, పరుశురాములు, నరసయ్య,పవన్ రెడ్డి,రాజశేఖర్, ప్రసాద్,వెంకన్న,కార్తిక,శ్రీలత,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయిలో రాణించిన బాలికలకు అభినందనలు



**నల్లబెల్లి,నవంబర్ 19 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో కేలో ఇండియా అస్మిత అథ్లెటిక్స్ లీగ్ జిల్లా స్థాయి పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినులు హారిక, మహాలక్ష్మి, అక్షితలను నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగళవారం అభినందించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత మాట్లాడుతూ, బాలికలు చదువులోనే కాకుండా క్రీడారంగంలో కూడా ముందంజలో ఉండాలని, పాఠశాల తరఫున పూర్తిస్థాయి సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు డా. శంకరయ్య, పద్మజ, సంతోష్ కుమార్, అన్నాదేవి, గిన్నారపు బుచ్చన్న, శోభారాణి, హేము, వసీం సుల్తానా, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రతకు పాటుపడిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ...

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పేదల అభ్యున్నతి, దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశసేవకై తన జీవితాన్నే అంకితం చేసిన ఉక్కు మహిళ దేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ అని కొనియాడారు. మహనీయురాలి జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. నిరుపేదల ముంగిటకు బ్యాంకు సేవలను తీసుకువచ్చేందుకు బ్యాంకులను జాతీయం చేశారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఇందిరాగాంధీ పథకాలు ఆదర్శమన్నారు. గత ప్రభుత్వ పాలనలో గృహ నిర్మాణ కార్యక్రమం కనుమరుగు అయిందని, కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత రవాణా సౌకర్యం, ఉచిత గృహ విద్యుత్ అందించి అండగా నిలిచిందన్నారు. ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా కుండె వెంకటేష్



**మునుగోడు, నవంబర్ 19 (నినాదం):** కురుమ యువ చైతన్య సమితి నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక మంగళవారం ఉప్పల్ పోచమ్మ దేవాలయం లో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో, రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లా ల నాయకులు తరలివచ్చారు. అనంతరం అన్ని జిల్లాల నాయకులు కలిసి నూతన రాష్ట్ర కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. నల్గొండ జిల్లా. మునుగోడు నియోజకవర్గం, గట్టుప్పల్ మండలం. తెరటిపల్లి గ్రామానికి చెందిన,కుండె వెంకటేష్ కురుమ ని రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా గొరిగె నర్సింహా కురుమ ను, గౌరవ సలహాదారులుగా కౌడే పోచయ్య కురుమ ను, గౌరవ న్యాయ సలహా దారులుగా నోముల ప్రసన్న కుమార్ కురుమ ను ఎన్నుకోవడం జరిగింది. తదుపరి నూతన రాష్ట్ర కమిటీ ని నియమించడం జరిగింది. ప్రతి 2 ఏళ్లకు ఒక్కసారి ఏ విధంగా ఎన్నిక జరుగుతుందో ఈ సారి కూడా అదేవిధంగా పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. అదే సమక్షంలో రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం చెయ్యడం జరిగింది.అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొల్లు రమేష్ కురుమ, కొత్తూరి చంద్రమౌళి కురుమ, మీస సత్యనారాయణ కురుమ, ఎల్లమ్మల కృష్ణ రాజు కురుమ, ప్రధాన కార్యదర్శి గా గౌడ రాజ్ కుమార్ కురుమ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కానుగంటి వెంకటేష్ కురుమ, కోశాధికారి గా రావుల ఐలయ్య కురుమ, మందుల సైదులు కురుమ, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీకాంత్ కురుమ, కోడూరి అశోక్ కురుమ, ప్రచార కార్యదర్శి . కేవైసీఎస్-వర్కింగ్ ప్రెసిడెంట్ నల్గొండ జిల్లా బండారు శంకర్ కురుమ, మరియు రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం కేవైసీఎస్ భవిష్యత్తులో కులం కోసం పని చేస్తుంది అని తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తప్పకుండ కేవైసీఎస్ నిలబడుతుందని రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేశం మాట్లాడుతూ, ముందుగా నన్ను నమ్మి, రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే కురుమల సంక్షేమం కోసం తనవంతుగా నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. కురుమ సంఘం నిరంతరం పేద ప్రజల అభ్యున్నత కోసం పనిచేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుదామని తెలిపారు.

# మూలమలుపుల వద్ద చెట్ల తొలగింపు



**చింతపల్లి, నవంబర్ 19 (నినాదం):** రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మండల పరిధిలోని హైదరాబాద్ బి నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారి కిరివైపుల మూలమలుపుల వద్ద గుబురుగా పెరిగిన ముళ్ల పొదలు, ముళ్ళ చెట్లను తొలగించారు. మండలంలోని బొత్య తండా, దేనియా సమీపంలో రహదారికి ఇరవైపులా గుబురుగా పెరిగిన ముళ్ళ పొదలు, చెట్లు కారణంగా తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. మూలమలుపుల వద్ద చెట్లు గుబురుగా పెరగడంతో వాహనాలకు ఒక దానికొకటి కనబడకపోవడంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది. దాంతో మండల కాంగ్రెస్ నాయకులు బగ్గు నాయక్ ఆధ్వర్యంలో రోడ్డుకిరువైపులా గుబురుగా పెరిగిన ముళ్ల పొదలను జెసిబి యంత్రాన్ని ఉపయోగించి తొలగించారు. దాంతో రహదారిపై ఎలాంటి ఇబ్బందులు లేకపోవడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారంతో రోడ్డు కిరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను, కంపచెట్లను తొలగించినట్లు బగ్గు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమా నాయక్ , కొర్ర రాజు, కొర్ర హేము పాల్గొన్నారు.

# మొబైల్ అందజేత



**మహాదేవపూర్ నవంబర్ 19,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని సూరారం, పెద్దంపేట గ్రామానికి చెందిన వ్యక్తుల మొబైల్ ఫోన్లు పోగా వారి ఫోన్లను గుర్తించి మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ బాధితులకు అందజేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం గ్రామా నికి చెందిన మామిడాల పోచాలు, పెద్దంపేట గ్రామానికి చెందిన బీసుల శ్రీనివాస్, తమ మొబైల్ ఫోన్లు పోయాయని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకోగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ఫోన్లను గుర్తించి వారికి అందజేసినట్లు తెలిపారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### విజిలెన్స్ ఇంచార్జ్ అధికారి బుడిగం అంజయ్య



**కోదాడ/అనంతగిరి,(నినాదం):** మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యం విక్రయించాలని విజిలెన్స్ ఇంచార్జ్ అధికారి బుడిగం అంజయ్య అన్నారు. ఖానాపురంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం విజిలెన్స్ బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. రైతులు ప్రభుత్వం సూచించిన ప్రమాణాలు కచ్చితంగా పాటించి వరి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిరా,సొసైటీ నెంబర్ జొన్నలగడ్డ కోటేశ్వరరావు , సీఈవో నాగేశ్వరరావు సంబంధిత అధికారులు ఉన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి



**మునుగోడు నవంబర్ 19 (నినాదం):** మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరవనిత, సంక్షోభాలను సవాళ్ళుగా స్వీకరించి గెలిచిన ఉక్కు మహిళా దివంగత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, గ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాదగోని రాజేష్ గౌడ్, తాటికొండ సైదులు, నకిరికంటి యాదయ్య, పందుల నరసింహ, పందుల భాస్కర్, పాల్వాయి జితేందర్ రెడ్డి,కుంభం చెన్నారెడ్డి, జంగిలి నాగరాజు, దండు లింగస్వామి, జాల మణి, బోయపర్తి ప్రసాద్, దుబ్బ రవి, బొందు రవి, సింగం గిరి తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలోనే అజరామర నాయకురాలు ఇందిరా గాంధీ



**చింతపల్లి, నవంబర్ 19 (నినాదం):** భారతదేశ చరిత్రలోనే భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ అజరామర నాయకురాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కీర్తించారు. దేవరకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. పేదల సంక్షేమం, వ్యవసాయ విప్లవం, హరిత విప్లవం, బ్యాంకుల జాతీయీకరణ వంటి అనేక చారిత్రక నిర్ణయాలతో దేశ అభివృద్ధికి ఆమె మార్గదర్శకులయ్యారని ఆయన గుర్తు చేశారు.పేద ప్రజల పట్ల ఆమెకున్న అంకితభావం, ధైర్యసాహసాలు నేటికీ ప్రతి నాయకుడికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారత, జాతీయ భద్రత వంటి అంశాల్లో ఇందిరాగాంధీ చూపిన దూరదృష్టి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మల్హర్, నవంబర్ 19 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో బుధవారం చాట్లపెల్లి పురుషోత్తం ఇటీవలే మరణించగా అతని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.అతని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, అతని వెంట మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ రామరావు,సిగ్నల్ విండో డైరెక్టర్ సుంకు రాము, యూత్ మండల అధ్యక్షుడు జాగరి హరీష్, గ్రామశాఖ అధ్యక్షులు అవేర్నేని పురుషోత్తం, సీనియర్,నాయకులు,వారణాశి హరిప్రసాద్,లింగన్నపేట మొగిలి, చాట్లపల్లి రాజయ్య, బొమ్మకంటి మధు, రామన్న, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు**

**రాజ్ ఠాకూర్, మనాలి ఠాకూర్**





**గోదావరిఖని నవంబరు 19 ( నినాదం):** సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత నాది.. హిందూ ధర్మాన్ని, హిందువుల మనోభావాలను గౌరవిస్తా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వెల్లడి రామగుండం బి పవర్ హౌజ్ జంక్షన్ వద్ద రామగుండం గుట్టపై రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ సంకల్ప దీక్షతో ధనుర్బాన రామాంజనేయ స్వామి 108 అడుగుల విగ్రహ ప్రతిష్టాపన కోసం నిర్మాణం అవుతున్న స్థలంలో బుధవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ధనుర్బాన రామాంజనేయ స్వామి ట్రస్ట్ సభ్యులు ఏ.బి.సి. రెడ్డి, కందూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గుట్టపై అన్ని ఏర్పాట్లు చేయగా, దాదాపు 108 జంటలతో రామగుండంలోని వేదపండితులు అందరూ తరలివచ్చి అత్యంత వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. దాదాపు రెండు గంటలపాటు అశేష భక్తవాహిని నడుమ స్వామి ఆలయం ఆవరణంలో వ్రతాన్ని నిర్వహించారు. వ్రతం అనంతరం వ్రతం ఆచరించిన వారితో పాటు అక్కడకు వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు. అలాగే కొండపై అందరికీ కార్తీక మాస భోజనాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం ప్రాంతాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తున్నానని తెలిపారు. ఆ దేవుని ఆశీస్సులతో ఈ కొండపై 108 అడుగుల ధనుర్బాన రామాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించబోతున్నామని తెలిపారు. అలాగే ఇక్కడే శివుని ఆలయం, అమ్మవారి ఆలయం, మానస దేవి ఆలయం నిర్మాణం చేస్తామని వెల్లడించారు. రాముని గుండాలపై ఆగిపోయిన వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరిని నడి ఒడ్డున ఉన్న పోచమ్మ మైదానంలోనీ పోచమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని, శ్రీ కోదండ రామాలయంలో గోపురాలను నిర్మాణం చేయబోతున్నామని త్వరలోనే పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఇవే కాకుండా ఇప్పటికే అనేక గ్రామాల్లో వివిధ ఆలయాలను నిర్మాణం చేపట్టామని, సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత తనదనీ, హిందూ ధర్మాన్ని, మనోభావాలను కూడా కాపాడుతామని, అలాగే ముస్లింల, క్రిస్టియన్ ల మనోభావాలను కూడా కాపాడుతామని తెలిపారు. ఇక్కడ గోదావరి ఒడ్డున వేద పాఠశాల కావాలని కోరారనీ, తన సొంత ఖర్చులతో వేద పాటశాలను కూడా నిర్మిస్తాననీ వెల్లడించారు. స్వామి వారి వ్రతంలో పాల్గొన్నవారికి , వ్రతాన్ని తిలకించిన వారికి ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని, అందరూ బాగుండాలనీ, తనపై తప్పుడు ప్రచారం చేసే వారు కూడా బాగుండాలనీ ఎమ్మెల్యే కోరుకున్నారు.

## సదయ్య గౌడ్‌కు దక్కిన ఎన్టీఆర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు



**సుల్తానాబాద్, నవంబర్ 19(నినాదం):** తను చేసిన సేవలకు గాను వేగోళపు సదయ్య గౌ డ్ కు ఎన్టీఆర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు దక్కిం ది. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సదయ్య గౌ డ్ ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వ ర్యంలో గత 21సంవత్సరాల నుండి చేస్తున్న సేవ లకు గుర్తించి, అఖిల భారత తెలుగు సాంస్కృతిక సామాఖ్య వారు బుధవారం వేలిదండ్ల హనుమం తారాయ గ్రంధాలయం గాంధీనగర్, విజయవాడ లో అఖిల భారత తెలుగు సాంస్కృతిక సామా ఖ్య 25 వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఘణగళ్ళ విజయ్ కుమార్ ఆ ధ్వర్యంలో నిర్వ హించిన ఆత్మీయ పురస్కారాల ప్రదానోత్సవం కార్య క్రమానికి ముఖ్య అతిధు లు గా విజయవాడ ప్రథమ మెట్రోపాలిటన్ ప్రత్యేక న్యాయమూర్తి దేవు నరసింహారావు,రీజినల్ జా యింట్ డైరెక్టర్, ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ కాకి నాడ సిహెచ్వి ఎస్ ఎన్ కుమార్,వేదాంతం రామ లింగ శాస్త్రి గారు,హైకోర్టు న్యాయవాది శ్యామల దేవి,డాక్టర్ షర్మిల సంపత్ చేతుల మీదుగా ఏగోల పు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ కి ఎన్టీఆర్ జీవిత సాఫల్య పురస్కారం - 2025 ప్రశంస పత్రం ఇచ్చి గోల్డ్ మెడల్ తో ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా ట్రస్టు అధ్యక్షుడు ఆయన మాట్లాడు తూ, పురస్కారానికి ఎంపిక చేసిన అఖిల భారత తెలుగు సాం స్కృతిక సామాఖ్య సంస్థ వారికి కృ తజ్ఞతలు తెలియజేశారు.

## కూల్చిన చోటే ఆలయాన్ని పునర్నిర్మించిన ఆటో యూనియన్ నాయకులు



**గోదావరిఖని నవంబరు 19( నినాదం):** రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం ఇటీవల అధికారులు అర్ధరాత్రి వేళ 46 మైసమ్మ, పోచమ్మ, గూళ్లను కూల్చివేయడంతో హిందూ సమాజంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ చర్యను హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇప్పటికే పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించి నప్పటికీ, ఇప్పటి వరకు దీనికి కారణమైన అధికారులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కూల్చిన దేవాలయాలను తిరిగి నిర్మించలేదని బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆవేదన వ్యక్తంచేశారు. జీఎం కాలనీ ఆటో స్టాండ్ వద్ద కూల్చివేసిన మైసమ్మ గుడిని జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, ఆటో యూనియన్ నాయకుల ఆధ్వ ర్యంలో స్థానికుల సహకారంతో తిరిగి నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో పూజలు నిర్వహించి పునప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. హిందూ దేవాలయాల కూల్చి వేత భక్తుల భావాలను అవమానించిన చర్య. ఇది హిందూ సమాజం మీద చేసిన ప్రత్యక్ష దాడి. భక్తుల నమ్మకాన్ని ఎవరూ ధ్వంసం చేయలేరని స్పష్టం చేశారు. కూల్చివేత జరిగిన అదే ప్రదేశంలో తిరి గి ఆలయం నిర్మించిన ఆటో యూనియన్ నాయకులను, భక్తు లను ఆమె అభినం దించారు. వారి సేవాభావం ప్రశంసనీయం. ప్రజలతో కలిసి దేవాలయాల పునర్నిర్మాణం కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందుం టుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆటో స్టాండ్ అధ్యక్షులు గుండెబోయిన గట్టయ్య, చందాం భాస్కర్, రమేష్, బీజేపీ నాయకులు మచ్చ విశ్వాస్, బం డారి శ్యామ్, ఓంక ర్ భరత్, గంగరాజు, కొమురవెల్లి విశ్వనాథ్, కాలనీ వాసులు పుట్ట నాగరాజు, శ్రీను, కొండా రవి, సాంకే లింగయ్య, ఉదరి తిరుపతి, రాజశేఖర్ పాల్గొన్నారు.

## సిర్పూర్ నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మెన్‌గా తాళ్ళపెల్లి రామారావు



**కాగజ్ నగర్ నినాదం నవంబర్ 19 :** సిర్పూర్ నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మెన్ గా తాళ్ళపెల్లి రామారావు ను నియామకం చేయడం జరిగిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆత్మ కమిటీ సభ్యులతో తో కూడిన పత్రాన్ని రామారావు కు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో సిర్పూర్ నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మెన్ గా నియమించిన ఎమ్మెల్సీ దండే విఠల్ కి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యే విధంగా పనిచేస్తానని తెలిపారు
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),**

**జిల్లా ఇన్‌చార్జి గవిద్యాధికారి దీపక్ తివారి**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 19(నినాదం) :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం దాంటంగూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లను సందర్శించి విద్యా బోధన తీరు, వసతుల కల్పన, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలన్నారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వసతి గృహ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనారు. అనంతరం మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేపట్టాలని, అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి అయ్యేలా పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, పనుల పురోగతి నివేదికను ఎప్పటికప్పుడు సమర్పించాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో పనిచేసి సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారి, ఇంజనీరింగ్ అధికారులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిపెల్లిలో ధ్యాన కేంద్రం భవనం కోసం వినతి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 19(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపెల్లి గ్రామంలో శ్రీ మాతాజీ నిర్మలా దేవి సహజయోగ ధ్యాన కేంద్రం భవనం మం జూ రు కోసం బుధవారం అదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విట్టల్ కు తాటిపల్లి గ్రామ పంచాయతీ పరిధి లోని సయోజకులు (శ్రీ మాతాజీ ట్రస్ట్ సభ్యులు) వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే రూ.10 లక్షల నిధి మంజూరు చేసి, భూమి పూజ కార్యక్రమానికి స్వయంగా హాజరవుతానని హామీ ఇచ్చారని కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ధ్యాన కేంద్రం భవనం కోసం 4 గుంటల భూమిని విరాళంగా ఇచ్చిన చాప్లే తిరుపతిని ఎమ్మెల్సీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సిద్దాల దేవన్న, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడాం గణపతి, నైతం శీతల్, శ్రీ సిద్ధి హనుమాన్ దేవస్థానం తాటిపల్లి దేవాలయ చైర్మన్ ఎల్ములే దత్తు పటేల్, గావుడే హన్మంతు,భోయర్ ప్రవీణ్, తాటిపల్లి శ్రీ మాతాజీ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వినియోగదారులు బాధ్యతాయుతంగా నడుచుకోవాలి

**సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపీఎస్**



**నిర్మల్ ప్రతినిధి,(బాసర్) నవంబర్ 19.(నినాదం):** సోషల్ మీడియా వేదికలపై ఎవరైనా అనుచిత లేదా గౌరవం దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసినా, అలాంటి ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ స్పష్టం చేశారు...సోషల్ మీడియాను వినియోగించే ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా వినియోగించాలి. వ్యక్తులు, ప్రభుత్వ సంస్థలు, మహిళలు, చిన్నారులు, వర్గాలు, ధార్మిక భావాలు, ప్రభుత్వ అధికారులు మొదలైన వారిపై అనుచిత వ్యాఖ్యలు, తప్పుడు వార్తలు లేదా అపోహలు పుట్టించే పోస్టులు పెడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. ఎవరైనా తప్పుడు వార్తలు చేసినా,లేదా ఒకరి ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా... వారు శిక్షార్హులే అని హెచ్చరించారు. సామాజిక శాంతి భద్రతలు కాపాడటానికి ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఏదైనా అనుమానాస్పద పోస్టులు గమనించినప్పుడు వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలియజేశారు.

## డెవలప్మెంట్ చార్జీల పేరుతో విద్యుత్ శాఖ భాధుడు

**రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి**

**కొత్తవారికి గృహలక్ష్మి కనెక్షన్ ఇవ్వాలి**

**విద్యుత్ కార్యాలయం ఎదుట బి.జె.పి శ్రేణుల ధర్నా**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 19 (నినాదం) :** ఏ.సి.డి చార్జీల పేరిట విద్యుత్ వినియోగదారులను విద్యుత్ శాఖ దోచుకుంటున్నదని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆరోపించారు. విద్యుత్ శాఖ తీరుకు నిరసనగా బుధవారం జిల్లా కేంద్రంలోని సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, పరిశ్రమలు,వాణిజ్య అవసరాలకు వాడే విద్యుత్ మీటర్లకు మాత్రమే ఏసిడి చార్జీలు ఉండేవని, ప్రస్తుతం 300 యూనిట్ల కంటే అధికంగా వినియోగించే గృహాలకు సైతం చార్జీలు వేయడంపై మండిపడ్డారు. అదనపు చార్జీలు వసూలు చేయాల్సినప్పుడు 30రోజుల ముందే నోటీసు ఇవ్వాలని డిస్కంల ఆదేశాలు ఉన్నా పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. కొత్త రేషన్ కార్డులు పొంది అర్హత కలిగిన లబ్ధిదారులు గృహజ్యోతి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఉచిత విద్యుత్ కనెక్షన్లను కేంద్రప్రభుత్వం మంజూరు చేస్తున్నప్పటికీ విద్యుత్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఉచిత విద్యుత్ మీటరు గురించి తెలియక దళారులను నమ్మి ప్రజలు మోసపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అవసరానికి అనుగుణంగా కొత్త సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని,విద్యుత్ స్థంబాలు,వీధి దీపాలు బిగించాలన్నారు. విద్యుత్ కోతలు లేకుండా లోవోల్టేజీ సమస్య తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ ప్రజలకు,రైతులకు అందించాలని సదానందం కోరారు. ధర్నాలో బి.జె.పి సీనియర్ నాయకులు జంగ చక్రధరరెడ్డి,అక్కెపల్లి క్రాంతికుమార్, భూషణవేణి శ్రీనివాస్ గౌడ్,మోర మనోహర్,శివంగారి సతీష్,ముస్త్యాల సంతోష్, కాసనగోట్టు విజయ్, పెండ్యాల కుమార్,బండ కరుణాకర్, కుక్క వంశీ,జెట్టి రాజు,బొంకూరి సాగర్, నూనేటి వెంకటేష్,మేరుగు రవీందర్, తిరుపతి,రేవల్లి సందీప్,సంపత్ చారి, నక్క శ్రీనివాస్,కలవేన స్వామి, కూడికల నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 18 (నినాదం):** పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రి గా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు,పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు మాజీ ప్రజాప్రతినిధులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలు ఉచిత విద్యను అందించాలి

**పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సింగరి వెంకటేష్**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 19.(నినాదం):** జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పత్రికా, ఎలక్ట్రానిక్ మీడి యా పిల్లలకు ఉచిత విద్య అందించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సింగర వెంకటేష్ తెలియజేశారు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థలలో పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా పిల్లలకు పూర్తిగా ఉచిత విద్య అందించాలని జిల్లా విద్యా శాఖ నుంచి జీవో ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు అమలు పరచడం లేదు దీనిపైన డివో దృష్టి సాధించి వారి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారి పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎన్ని ప్రభుత్వాలు మారినా పత్రిక విలేకరుల పిల్లలకు ఉచిత విద్య అందించలేకపోవడం చాలా బాధాకరమని సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే పత్రిక విలేకరుల పిల్లలకు పూర్తి ఉచిత విద్యను అందించాలని సమాజ అభివృద్ధిలో పత్రిక విలేకరుల పాత్ర పనితీరు ప్రధానమైనదని నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉండి సమస్య పరిష్కారాన్ని కృచేస్తున్న అర్హులైన జర్నలిస్టు పిల్లలకు 100% రాయితీతో పూర్తిగా ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు.

## ట్యాక్సీ అసోసియేషన్ అధ్యక్షుడిగా మొండెద్దుల మల్లేష్



**గోదావరిఖని నవంబరు20 (నినాదం):** గోదావరిఖని చౌరస్తా ట్యాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో మొండెద్దుల మల్లేష్ 72 ఓట్ల ఆధిక్యంతో అధ్యక్షుడిగా గెలుపొందారు. మొత్తం 120 మంది సభ్యులు ఓటు వేసి, అసాల స్వామికి 48 ఓట్లు లభించాయి. గెలుపు అనంతరం మల్లేష్ మాట్లాడుతూ సభ్యుల ఆశీస్సులతో 2013, 2021 తరువాత మూడోసారి విజయాన్ని సాధించానని తెలిపారు. త్వరలో నూతన కమిటీని ప్రకటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తరువాత మల్లేష్, అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్‌ను కలిసి సన్మానించగా, ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ముస్క లక్ష్మణ్, బోగోజుల బాపన్న, శ్రీనివాస్, పంజాల తిరుపతి, బేతి రవి, ఇరుగుల వినోద్, మామిడి రాజయ్య, దుర్గం మొగిలి, ఈద రాజమౌళి, బండ రాజయ్య, వేముల సాయి, బొంగోని తిరుపతి, జనగామ సాయి, అక్కెపల్లి శ్రీనివాస్, రామగిరి క్రాంతి, మధు, నంది రాకేష్, రావుల సతీష్, రౌతు చంద్రమౌళి, మాతంగి మల్లేష్, బసాని సంతోష్, పొనగంటి శ్రీనివాస్, తోట మహేందర్, బొడ్డు సుమన్, రామగిరి శ్రీనివాస్, రాసపల్లి శంకర్, గౌరీ మహేందర్, కర్రావుల రామరాజు, తోటపల్లి సతీష్, మామిడి సాయి, గాడవెన కుమార్, పులి నేతాజీ, పట్టా అనిల్ కుమార్, బండ సతీశ్, ఎం.డి ఇంతియాజ్, ఎం.డి.మతీన్, ఎం.డి యాసిర్, ఎస్. కె.జహంగీర్, ఎం.డి యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి దీపక్ తివారి**



**కాగజ్ నగర్ నినాదం నవంబర్ 19:** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కొమురం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం దాంటంగూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లను సందర్శించి విద్యా బోధన తీరు, వసతుల కల్పన, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వసతి గృహ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మండల విద్యాధికారి,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి మహిళకు చీర అందించాలి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 19(నినాదం) :** అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వం నుంచి వచ్చే చీరలను అందిస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, గ్రామీణ అభివృద్ధి అధికారులు, జిల్లా, మండల సమాఖ్య సభ్యులు, ఐ కె పి ఏ పి ఎం లు, డి పి ఎం లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఇప్పటివరకు 35 వేల 758 ఏకరూప చీరలు వచ్చాయని, ఇంకా రావలసి ఉందన్నారు. ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు ఇందిరమ్మ జయంతి సందర్భంగా మహిళల ఉన్నతి -తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో చీరల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. సిర్పూర్ నియోజకవర్గానికి నోడల్ అధికారిగా కాగజ్ నగర్ సబ్ కలెక్టర్, ఆసిఫాబాద్ నియోజకవర్గానికి నోడల్ అధికారిగా ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి వ్యవహరిస్తారని, ప్రతి మండలానికి ప్రత్యేక అధికారుల ద్వారా గ్రామ సమాఖ్య సభ్యుల భాగస్వామ్యంతో చీరల పంపిణీ చేపడతామన్నారు. జిల్లా మహిళా సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహిళలకు ఏకరూప చీరలు పంపిణీ చేయడం మహిళల గౌరవాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, స్పెషల్ కలెక్టర్ జాస్తిన్ జోల్, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# దుర్గ ఆసుపత్రిలో మొదలైన ఆర్థోపెడిక్ సేవలు

**ఆధునిక పరికరాలతో అత్యుత్తమ వైద్య సేవలు మా లక్ష్యం**

**దుర్గ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎండి పడాల కిరణ్ కుమార్ గౌడ్**

**జమ్మికుంట, నవంబర్ 19 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని దుర్గ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ సేవలు అందుబాటులోకి వచ్చాయని అత్యంత ఆధునిక పరికరాలతో మెరుగైన వైద్య సేవలు అందించడమే మా ఆస్పత్రి లక్ష్యమని ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ పడాల కిరణ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోబోటిక్ సర్జన్ గా పేరుపొందిన డాక్టర్ తరుణ్ సింగ్ ఎంబిబిఎస్ ఎంఎస్ ఆర్థో స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో ఇకపై 24 గంటలు వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉ న్నామని కిరణ్ పేర్కొన్నారు. ఆపరేషన్ లేకుండా మోకాలు నొప్పులకు ఇంజక్షన్ ద్వారా వైద్య సేవలు అందించడం మా ప్రత్యేకత అని వారు పేర్కొన్నారు. దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కరీంనగర్ హనుమకొండ లాంటి ఆసుపత్రిలో అందించే వైద్య సేవలు అతి తక్కువ ఖర్చుతో జమ్మికుంటలో అందిస్తున్న ఏకైక ఆసుపత్రి అని వారు ఈ సందర్భంగా తెలిపారు. క్లిష్టతరమైన ఆపరేషన్లు సైతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడం మా ప్రత్యేకత అని ఆర్థో కు సంబంధించిన సమస్యలకు దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఖచ్చితమైన వైద్యం అందిస్తామని ఈ సదవకాశాన్ని జమ్మికుంట పట్టణ మండల



ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. 24 గంటలు అందుబాటులో ఉండి వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రమాదం ఏ సమయంలో జరిగిన మా వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. కిమ్స్ హాస్పిటల్ లో 10 సంవత్సరాల అనుభవం కలిగిన డాక్టర్ తరుణ్ సింగ్ ఆధ్వర్యంలో జాయింట్ రీప్లేస్మెంట్ స్పైన్ స్పోర్ట్స్ ఇంజురీస్ పెయిన్ కు మెరుగైన వైద్య సేవలు అందించనున్నారని కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన వైద్యం అందించడమే దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# ఇందిరా గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి నివాళి

## ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం

**హైదరాబాద్, నవంబర్ 19 (నినాదం):** మాజీ ప్రధానమంత్రి, దేశ చరిత్రలో అపూర్వ ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెక్లెస్ రోడ్‌లోని ఆమె విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, మేయర్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇందిరమ్మ చీరల



పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలో రాజకీయ అనిశ్చితి నెలకొన్న అత్యంత క్లిష్ట సమయంలో దేశాన్ని ముందుండి నడిపించిన ధీర నాయకురాలు ఇందిరా గాంధీ అని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించారని చెప్పారు. బ్యాంకుల జాతీయీకరణ, అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టం తీసుకువచ్చి పేదల కోసం భూముల పంపిణీ చేయడం, పేదలకు గృహాల నిర్మాణం ఇవి అన్నీ ఇందిరమ్మ పాలనలోనే సాధ్యమైందని సీఎం విశ్లేషించారు. పాకిస్థాన్‌తో యుద్ధ సమయంలో దేశాన్ని కాపాడిన ధీశాలి ఇందిరమ్మ అని కొనియాడారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరలను అందజేసి పంపిణీ చేశారు. ప్రభుత్వం కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, మేయర్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు పాల్గొన్నారు.

### వనపర్తి మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు


# మాస్టర్ ప్లాన్ అవసరం

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 19 (నినాదం):** వనపర్తి మున్సిపాలిటీని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ అవసరమని, దాని రూపకల్పన కోసం సంబంధిత శాఖల అధికారులు, స్టేట్ హోల్డర్లు అవసరమైన వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో డీటీసీపీ అదనపు సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి సంబంధిత శాఖల అధికారులకు, పట్టణంలోని లైసెన్సుడు టౌన్ ప్లానర్లకు వనపర్తి మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ అవసరమని అన్నారు. అమృత్ 2.0 పథకం కింద వనపర్తి మున్సిపాలిటీలో జీఐఎస్( భౌగోళిక




సమాచార వ్యవస్థ ) ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్ధవంతంగా చేపట్టాలని ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన సమాచారం వివిధ శాఖలు 15 రోజుల్లో అందించాలన్నారు. పట్టణ ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకుని, రాబోయే 20 ఏళ్ళ వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్ అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, ఇతర సదుపాయాలు ప్రణాళికాబద్ధంగా అందించాలన్నారు.డిటిసిపి అదనపు సంచాలకులు మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కింద 50 వేల నుంచి 90 వేల జనాభా కలిగి ఉన్న వనపర్తి మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ అమలు కోసం గత ఏడాది నవంబర్లో డ్రోన్ ఫ్లై తో పాటు, సోషియో ఎకనామిక్ సర్వే చేపట్టడం జరిగిందని చెప్పారు.మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వారి అవసరాలకు బట్టిమాస్టర్ ప్లాన్ అమలు చేయడం ముఖ్యమని తెలిపారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పన కోసం సంబంధిత శాఖల అధికారులు 15 రోజుల్లోగా వనపర్తి మున్సిపల్ కమిషనర్ కు నిర్దేశించిన ఫార్మాట్ లో సమాచారాన్ని అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య తో పాటు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, లైసెన్సు టౌన్ ప్లానర్లు పాల్గొన్నారు.




# నినాదం వార్తకు స్పందన

## కార్యాలయాల్లో స.హ.చట్టం బోర్డుల ఏర్పాటు

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 19 (నినాదం):** ఈ కార్యాలయా ల్లో సమాచార అధికారులు లేరా.. ఇక్కడ స.హ.చట్టం వర్తించ దా.. అనే శీర్షికన నినాదం దినపత్రికలో బుధవారం వార్త ప్రచు రితం అయ్యింది. వనపర్తి జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాల్లో సహ చట్టం బోర్డులు ఏర్పాటు చేయలేద ని, ఈ విషయంపై నినాదం దినపత్రికలో వార్త రావడంతో పంచాయతీరాజ్ అధికారులు స్పందించారు. వెంటనే పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం పెద్దమందడి, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం వనపర్తి, క్వాలిటీ కంట్రోల్ కార్యాలయం వనపర్తి.. మూడు కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేశారు. నినాదం దినపత్రికలో వార్త ప్రచు రితం కావడం, అధికారులు స్పందించి బోర్డులను ఏర్పాటు చేయడంతో పలువురు నినాదం పత్రికకు అభినందనలు తెలిపారు.


నినాదం

ఈ కార్యాలయాల్లో సమాచార అధికారులు లేరా...?

• ఇక్కడ స.హ. చట్టం వర్తించదా..!

# డిసెంబర్ 31 నుంచి నటనకు ఇక స్వస్తి



## సినీ ప్రస్థానానికి గుడ్‌బై చెప్పిన నటి తులసి

ప్రముఖ నటి తులసి తన దశాబ్దాల సినీ ప్రస్థానానికి ముగింపు పలికారు. డిసెంబరు 31 నుంచి అధికారికంగా రిటైర్‌మెంట్ తీసుకుంటున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. తన రిటైర్‌మెంట్ జీవితాన్ని షిరిడీ సాయిబాబాకు అంకితం చేస్తున్నట్లు ఆమె తెలిపి అభిమానులను భావోద్వేగానికి గురిచేశారు. 1967లో బాలనటిగా రంగప్రవేశం చేసిన తులసి ఇప్పటి వరకు సుమారు 300కు పైగా తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, భోజ్‌పురి చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఇటీవలి వరకు ఆమె అనేక సినిమాల్లో క్యారెక్టర్ పాత్రలు వేసి మెప్పిస్తూ వచ్చారు. డిసెంబరు 31న షిరిడీ దర్శనానికి వెళ్తున్నానని, ఆ రోజు నుంచే తన రిటైర్‌మెంట్ ఉంటుందని ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. రిటైర్‌మెంట్ జీవితాన్ని సాయిబాబాకు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 1967లో తులసి సినీ రంగ ప్రవేశం చేశారు. 1974లో బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన తమిళ చిత్రం 'ఆరంగేట్రం'లో బాలనటిగా ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, భోజ్‌పురి భాషల్లో సుమారు 300 చిత్రాల్లో నటించారు. కన్నడ దర్శకుడు శివమణిని వివాహం చేసుకున్న తర్వాత కొంతకాలం నటనకు విరామం ఇచ్చారు. అనంతరం క్యారెక్టర్ ఆర్టిస్టుగా రీ ఎంట్రీ ఇచ్చారు.విశ్వనాధ్ సినిమాల్లో ఎక్కువగా నటించిన తులసికి బాలనటిగా శంకరాభరణం ఎనలేని కీర్తిని తీసుకు వచ్చింది. ఆ తర్వాత చిరంజీవి హీరోగా వచ్చిన శుభలేఖ సినిమాలో సుధాకర్‌కు జోడీగా మెప్పించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# ప్రేమంటే మూవీ వేడుకల్లో సుమ గానం

ప్రియదర్శి, ఆనంది జంటగా నటించిన చిత్రం 'ప్రేమంటే' . నవనీత్ శ్రీరామ్ తెరకెక్కించారు. రానా దగ్గుబాటి సమర్పణలో పుస్కూర్ రామ్ మోహన్‌రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. సుమ కనకాల కీలక పాత్ర పోషించారు. ఈసినిమా నవంబర్ 21న ప్రేక్షకుల




ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో లవ్ ట్రాటర్ పేరుతో వేడుక నిర్వహించారు. ఇందులో సుమ ఈ సినిమా నిర్మాతకు ఒక పాటను అంకితం చేశారు. 'అగ్గిపుల్లలాంటి ఆడపిల్ల నీవు..' అంటూ పాట పాడి సందడి చేశారు.

# వారణాసి నుంచి రణకుంభ పాట విడుదల

దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం వారణాసి. ఈ సినిమాకు కేఎల్ నారాయణ నిర్మాతగా వ్యవహరిస్తుండగా ఎంఎం కీరవాణి సంగీత అందించబోతున్నాడు. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఇటీవలే ఈ మూవీ గ్లోబ్ ట్రాటర్ పేరుతో ఈవెంట్‌ను జరుపుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇందులో పాడిన పృథ్వీరాజ్‌కి సంబంధించిన 'రణ కుంభ' పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 'ప్రళయం ప్రళయం' అంటూ సాగే ఈ పాట గూస్‌బంప్స్ తెప్పించేలా ఉ ంది.'వారణాసి' సినిమాకు సంబంధించి ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో గ్లోబ్ ట్రాటర్ అనే పేరుతో ఈవెంట్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుక మొదట ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో మాత్రమే స్ట్రీమింగ్ అయ్యింది. అయితే తాజాగా ఈ వేడుకకు సంబంధించిన మొత్తం వీడియోను చిత్రబృందం యూట్యూబ్ వేదికగా వదిలింది. గంట 37 నిమిషాల నిడివి కలిగిన ఈ వీడియో ప్రస్తుతం డిజిటల్ వేదికగా వైరల్‌గా మారింది. కాగా ఈ వేడుకకు సంబంధించిన వీడియోకు వీక్షకుల సంఖ్య కూడా పెరుగుతోంది.



# 24 ఏళ్లు పూర్తి చేసుకున్న అమృతం సీరియల్





తెలుగు టీవీ చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిన కామెడీ సిట్‌కామ్ 'అమృతం' ప్రసారమై 24 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో అభిమానులు, సినీ ప్రముఖులు ఈ సీరియల్ జ్ఞాపకాలను పంచుకుంటూ పోస్టులతో సందడి చేస్తున్నారు. 2001 నవంబర్ 18న జెమిని టీవీలో ప్రారంభమైన ఈ సిట్‌కామ్ 2007 నవంబర్ 18 వరకు విజయవంతంగా ప్రసారమైంది. ఆరు సంవత్సరాలలో దాదాపు 313 ఎపిసోడ్‌లతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. 'అమృతం' కేవలం కామెడీ సీరియల్ మాత్రమే కాదు మధ్య తరగతి జీవితంలోని సమస్యలు, ఆశలు, నిరాశలను హాస్యం రూపంలో అద్దం పట్టించింది. ప్రముఖ నిర్మాత, రచయిత గుణ్ణం గంగరాజు ఈ హాస్య ధారావాహికను సృష్టించి, నిర్మించగా.. అమృతం పాత్రలో శివాజీ రాజా, నరేష్, హర్షవర్ధన్ కాలానికి అనుగుణంగా నటించారు. అంజి పాత్రలో గుండు హనుమంతురావు నటించగా.. సర్వం పాత్రలో వాసు ఇంటూరి, అప్పాజీ పాత్రలో శివన్నారాయణ నరిపెద్ది నటించి మెప్పించారు.

# నిన్న అదితి.. నేడు శ్రియా

## నకిలీ వాట్సప్ క్రియేట్ చేసిన దుండగులు

NINADAM CINEMA



నటి అదితిరావు హైదరి పేరుతో ఇటీవల నకిలీ వాట్సప్ క్రియేట్ చేసి ఒక వ్యక్తి ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో నటి శ్రియ శరణ్ ఈ నకిలీ వాట్సప్ బారినపడ్డారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అభిమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వాట్సప్ ఎవరిదో నాకు తెలియదు. దయచేసి ఇలాంటివారితో చాట్ చేసి మీ విలువైన సమయాన్ని వృథా చేసుకోకండి. ఇలా జరగడం నాకు బాధగా ఉంది. ఇది నేను కాదు.. ఈ నంబర్ నాది కాదు. దురదృష్టం ఏంటంటే.. ఈ వ్యక్తి నా సన్నిహితులను నేను కలిసి వర్క్ చేయనున్న వారికి మెసేజ్‌లు చేస్తున్నాడు. అందరూ అప్రమత్తంగా ఉండండి అంటూ శ్రియ తెలిపారు. తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని, అలాంటి ఫేక్ అకౌంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితిరావు హైదరి ఇటీవల విజ్ఞప్తి చేశారు. 'నా పేరుతో పాటు ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని.. ఫొటోషూట్స్ పేరిట పలువురు ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేస్తున్నట్టు తెలిసింది. ఫొటోషూట్ లాంటి వాటికోసం ఎవరినైనా కాంటాక్ట్ అవ్వాలన్నా.. నేను వ్యక్తిగత ఫోన్ నంబరు వాడను. నా టీమ్ ద్వారానే వారిని సంప్రదిస్తుంటా. ఒకవేళ మీకు ఇలాంటి మెసేజ్‌లు వస్తే.. మా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తెలియజేయండి' అని పేర్కొన్నారు.

# ఆంధ్రా కింగ్ తాలూకా ట్రైలర్ విడుదల



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా దర్శకుడు పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే ఈ చిత్రంలో రామ్.. ఒక సూపర్ స్టార్‌కి వీరాభిమానిగా కనిపించనున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర గారు పోషించిన 'ఆంధ్రా కింగ్' పాత్రకు రామ్ ఎంతటి డైహార్డ్ ఫ్యాన్ అనే అంశాన్ని ట్రైలర్ హైలైట్ చేసింది. రామ్ పోతినేని ఎనర్జీ, మాస్ డైలాగ్స్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్యపాత్రల్లో కనిపిస్తున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787